SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

సమయం

విలేకరులు కావలెను

ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

సంపుటి: 19 | సంచిక: 37 | ఎడిటర్ : విక్రం కుమార్ | శుక్రవారం 14 నవంబర్ 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |

# డిసెంబర్ 6 టార్గెట్



## 32 కార్లతో ఢిల్లీలో పేలుళ్లకు ఉగ్రవాదుల పథకం




2

- బాబ్రీ మసీదు కూల్చివేతకు ప్రతీకార కుట్ర
- అల్- అల్-ఫలాహ్ యూనివర్సిటీలోనే పథక రచన
- ఢిల్లీ పేలుడు కేసులో దిగ్భ్రాంతి కొల్పే వాస్తవాలు
- దర్యాప్తులో వెల్లడవుతున్న కుట్ర కోణాలు

దేశ రాజధాని ఢిల్లీ నగరంలోని ఎర్రకోట వద్ద జరిగిన కారు పేలుడు ఘటన దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ పేలుడు కేవలం ఒక చిన్న సంఘటన కాదని, దీని వెనుక దేశ వ్యాప్తంగా భారీ ఉగ్ర దాడులకు ప్రణాళిక వేసినట్లు భద్రతా ఏజెన్సీలు గుర్తించాయి. ఈ కుట్రలో వైట్‌కాలర్ ఉగ్రవాదులు పాల్గొన్నట్లు దర్యాప్తు సంస్థలు పేర్కొన్నాయి. భారీ ఉగ్రదాడి చేసేందుకు.. పేలుడు పదార్థాలు నింపిన 32 కార్లను సిద్ధం చేసేందుకు అనుమానిత ఉగ్రవాదులు ప్లాన్ చేసినట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు వెల్లడించాయి.




## పెట్టుబడులకు గమ్యస్థానంగా

# హైదరాబాద్

- అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీ నిర్మాణం
- ఆఫ్‌షోర్ క్యాంపస్‌లు ఏర్పాటుకు హైదరాబాద్ అనుకూలం
- హైదరాబాద్‌లో రోడ్లకు ప్రముఖ కంపెనీల పేర్లు
- ఢిల్లీ అమెరికన్- ఇండియా సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి

### వేగవంతమైన వృద్ధి రేటుతో ఉన్న రాష్ట్రం తెలంగాణ

**న్యూఢిల్లీ, నవంబర్ 13:** హైదరాబాద్ ప్రపంచవ్యాప్త పెట్టుబడిదారులకు ఉత్తమ గమ్యస్థానమని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అంతర్జాతీయస్థాయి మౌలిక వసతులు, పరిశ్రమలకు అనువైన వాతావరణం, భద్రతకు ఎటువంటి ఢోకా లేకుండా భౌగోళికంగా కేంద్ర స్థానంలో హైదరాబాద్ ఉందన్నారు. భారతదేశంలో పెట్టుబడులకు హైదరాబాద్ ముఖ ద్వారమని సీఎం తెలిపారు. జీసీసీలకు గ్యమస్థానంగా ఉన్న హైదరాబాద్‌లో పెట్టుబడులకు ముందుకు రావాలని సీఎం పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. దేశంలోనే పెద్ద సంఖ్యలో యువత, వేగవంతమైన వృద్ధి

మిగతా 2 లో



2

## ఆర్టీసీ ఆదాయ మార్గంలో పయనించేలా చేయండి

## అకాల వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం



2

సోయాబీన్, మొక్కజొన్న, పత్తి కొనుగోళ్లలో సడలింపులు ఇవ్వాలి కేంద్రానికి మరోమారు లేఖ రాసిన మంత్రి తుమ్మల

# నేడు జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితాలు

### ఎగ్జిట్ పోల్ ఫలితాలు ఫలిస్తాయా



2

- ఎన్నికల ఓట్ల లెక్కింపుకు రంగం సిద్ధం
- ఉదయం 8గంటలకు పోస్టల్ బ్యాలెట్‌తో ప్రారంభం
- మధ్యాహ్నం కల్లా పూర్తి ఫలితం



## మీ కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం అద్భుతం

### చంద్రబాబుపై జగన్ సెటైర్లు

- 'క్రెడిట్ చోరీ స్కీం' అద్భుతంగా నడుస్తోందంటూ ఎద్దేవా
- వైసీపీ హయాంలో కట్టిన ఇళ్ల క్రెడిట్ కొట్టేస్తున్నారని విమర్శ
- ఇతరుల కష్టాన్ని చెప్పుకునేవాడు నాటకాల రాయుడు
- పచ్చి అబద్ధాలతో ప్రచారం చేసుకోవడం హేయమన్న జగన్

## 2047కి ప్రపంచంలోనే

# అగ్రస్థానంలో భారతదేశం

### విశాఖను మోస్ట్ లివబుల్ సిటీగా తీర్చిదిద్దుతున్నాం

- గ్రీన్ ఎనర్జీయే ప్రపంచానికి కీలకమని చంద్రబాబు స్పష్టం
- ఏపీని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా తీర్చిదిద్దుతామని ప్రకటన
- నౌకా నిర్మాణ రంగంలో పెట్టుబడులు పెట్టాలని పిలుపు
- ప్రకృతి విపత్తులకు భూతాపమే కారణమని ఆందోళన
- విశాఖ ఎకనామిక్ రీజియన్ సదస్సులో చంద్రబాబు

**విశాఖపట్నం :** విశాఖను మోస్ట్ లివబుల్ సిటీగా తీర్చిదిద్దుతున్నామని.. ప్రధాని మోదీ కూడా ఏపీ అభివృద్ధికి సహకరిస్తున్నారని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. 2038 నాటికి భారత్ రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుందన్నారు. భారతదేశం 2047కి ప్రపంచంలోనే అగ్రస్థానంలోకి రావటాన్ని ఎవరూ ఆపలేరని కూడా చంద్రబాబు తెలిపారు. అభివృద్ధి కోసమే ఓ విజన్ తయారు చేసుకుని

మిగతా 5 లో



## సీఐఐ సదస్సుకు విశాఖ ముస్తాబు

- 14,15 తేదీల్లో రెండ్రోజులు పాటు సదస్సు
- తైవాన్ కంపెనీలతో రెండు కీలక ఒప్పందాలు
- ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు వెల్లడి

.. వివరాలు 5లో

## అటవీశాఖ భూముల

# ఆక్రమణ

- పెద్దిరెడ్డిపై పవన్ ఆరోపణలతో హాట్ టాపిక్
- సర్వత్రా ఇదే అంశంపై చర్చ



**అమరావతి :** అటవీశాఖ మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై డిప్యూటి సిఎ పవన్ కళ్యాణ్ చేసిన అటవీ భూ ఆక్రమణ ఇప్పుడు సంచలనంగా మారింది. సర్వత్రా ఇప్పుడు ఇదే అంశంపై చర్చిస్తున్నారు. ముఖ్యంగా తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో ఈ వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. అలాగే దీనిపై పెద్ది రెడ్డి తనయుడు, ఎంపి మిథున్ రెడ్డి ఘాటుగా స్పందించారు. దీనిని రుజువు చేయాలన్నారు. శేషాచల అటవీ ప్రాంతంలో భూకబ్జాలపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేసిన బహిరంగ ఆరోపణలు రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీశాయి. జనసేన పార్టీ 'బిగ్ ఎక్స్‌పోజ్'గా ప్రచారం చేసిన ఈ విషయం ఇప్పుడు కొత్త మలుపు తిరిగింది. పవన్ కళ్యాణ్ ఇటీవల తిరుపతి పర్యటన

మిగతా 2 లో



## టెట్ నోటిఫికేషన్ విడుదల

02



## టెట్ పాస్ కావాల్సిందే

ప్రభుత్వ టీచర్లకు స్పష్టం చేసిన ప్రభుత్వం

02

## కౌంటర్ దాఖలు చేయడంలో నిర్లక్ష్యం

ప్రభుత్వం తీరుపై మండిపడ్డ హైకోర్టు

02





# నేడు జూబ్లీహిల్స్ ఫలితాలు

**హైదరాబాద్, నవంబర్ 13:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని ఆర్వో కర్ణన్ తెలిపారు. యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలోని డీఆర్సీ సెంటర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. శుక్రవారం ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్‌తో ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. 407 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఓట్లు లెక్కిస్తాం. మొత్తం 58 మంది అభ్యర్థులు ఉన్నందున ప్రత్యేక అనుమతి తీసుకుని లెక్కింపునకు 42 టేబుళ్లు ఏర్పాటు చేశారు. 10 రౌండ్లలో కౌంటింగ్ పూర్తిచేస్తామని తెలిపారు.. కౌంటింగ్‌కు మొత్తం 186 మంది సిబ్బందిని కేటాయించాం. ఫలితాలను ఎప్పటికప్పుడు ఈసీ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తామన్నారు. మీడియాకు ప్రత్యేకంగా ఎల్ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేసి ఫలితాలను వెల్లడిస్తాంఅని చెప్పారు. ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద 250 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామని నగర జాయింట్ సీపీ తఫ్సీర్ ఇక్బాల్ తెలిపారు. 15 ప్లాటూన్ల సిబ్బందిని రప్పిస్తున్నామన్నారు. 144 సెక్షన్ అమల్లో ఉంటుందని.. అనుమతి ఉన్నవారు మాత్రమే లెక్కింపు కేంద్రం వద్దకు రావాలని సూచించారు. శాంతిభద్రతలకు భంగం వాటిల్లితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇకపోతే ఓట్ల లెక్కింపు సందర్భంగా సాయంత్రం 6 వరకు మద్యం దుకాణాలు బంద్ కానున్నాయి.

# తెలంగాణ టెట్ నోటిఫికేషన్ విడుదల

హైదరాబాద్, నవంబర్ 13: తెలంగాణలో టెట్ నోటిఫికేషన్ విడుదలయింది. నవంబర్ 15వ తేదీ నుంచి అభ్యర్థుల నుంచి ఈ దరఖాస్తులు స్వీకరిస్తారు. ఈ దరఖాస్తులు స్వీకరణకు తుది గడువు నవంబర్ 29వ తేదీతో ముగియనుంది. జనవరి 3 నుంచి 31వ తేదీ వరకు టెట్ పరీక్షలు నిర్వహిస్తారు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ  గురువారం నోటిఫికేషన్ విడుదల చేసింది. కాగా.. 2025 ఏడాదికి సంబంధించి తొలి విడత టెట్ నోటిఫికేషన్ గత జూన్‌లో విడుదల చేశారు. ఇప్పటికే పరీక్షలు పూర్తి చేయగా.. జులై 22న ఫలితాలు సైతం వెల్లడించారు. తాజాగా రెండో విడత టెట్ నోటిఫికేషన్ గురువారం విడుదల చేశారు. ఇక ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు సైతం టెట్‌లో అర్హత సాధించాలంటూ ఇప్పటికే సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఈ నేపథ్యంలో తమ ఉద్యోగాల్లో కొనసాగాలంటే.. టీచర్లంతా ఈ టెట్ పాస్ కావాల్సి ఉంది. ఈ పరీక్షకు శుక్రవారం ( నోటిఫికేషన్ విడుదల చేస్తారు. శనివారం నుంచి నవంబర్ 29 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఏటా రెండుసార్లు టెట్ నిర్వహించాల్సి ఉండగా.. ఈ ఏడాది జూన్‌లో తొలి విడత పరీక్షలు నిర్వహించి.. జులై 22న ఫలితాలు వెల్లడించిన విషయం తెలిసిందే. రెండో విడత టెట్‌కు శనివారం నుంచి దరఖాస్తుల ప్రక్రియ మొదలుకానుంది.

# బాలలకు సిఎం రేవంత్ శుభాకాంక్షలు

**హైదరాబాద్, నవంబర్ 13:** బాలల దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి నవంబర్ 14 సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆ మహనీయుడిని స్మరించుకున్నారు. నెహ్రూ జయంతిని పురస్కరించుకుని నిర్వహించే జాతీయ బాలల దినోత్సవం ఘనంగా జరుపుకోవాలని  బాల బాలికలందరికీ ముఖ్యమంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. బాలలను జాతి సంపదగా భావించి వారి మెరుగైన భవితవ్యానికి కృషి చేయాలన్న నెహ్రూ ఆకాంక్షల మేరకు రాష్ట్ర ప్రభుత్వం  కృషి చేస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులన్న నెహ్రూ స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం పాఠశాల విద్యా రంగంలో మెరుగైన మార్పులకు శ్రీకారం చుట్టిందన్నారు. చదువుతోనే బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి సాధ్యమని  విద్యా రంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు.

# ప్రభుత్వ టీచర్లు టెట్ పాస్ కావాల్సిందే

**హైదరాబాద్, నవంబర్ 13:**టీచర్లకు ప్రభుత్వం షాక్ ఇచ్చింది. తెలంగాణలో ఇకపై సర్వీస్ టీచర్లు సైతం టెట్ క్వాలిఫై కావాల్సిందేనని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అందుకు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వం శుక్రవారం జారీ చేయనుంది. దీంతో ఇకపై టీచర్లు సర్వీస్‌లో ఉండాలన్నా.. ప్రమోషన్లు పొందాలన్నా టెట్ క్వాల్గి÷ తప్పనిసరి అని ఈ సందర్భంగా ప్రభుత్వం స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు టెట్ నిబంధనలను తెలంగాణ విద్యా శాఖ సవరణ చేసింది. 2009 తర్వాత నియమితులైన 30 వేల మంది టీచర్లకు ఈ నిబంధన వర్తించనుంది. రానున్న రెండేళ్లలో సర్వీసులో ఉన్న టీచర్లంతా ఈ టెట్ పాస్ కావాల్సిందేనన్నది సుస్పష్టం. మరోవైపు.. టెట్ నోటిఫికేషన్‌ను గురువారం తెలంగాణ విద్యా శాఖ విడుదల చేసింది. నవంబర్ 15వ తేదీ నుంచి ఈ దరఖాస్తులను అభ్యర్థుల నుండి స్వీకరిస్తారు. నవంబర్ 29వ తేదీతో ఈ దరఖాస్తులు స్వీకరణ ముగియనుంది. జనవరి 3 నుంచి 31వ తేదీ వరకు టెట్ పరీక్షలు నిర్వహిస్తారు. కాగా.. ఈ ఏడాదికి సంబంధించి తొలి విడత టెట్ నోటిఫికేషన్ గత జూన్‌లో ప్రభుత్వం విడుదల చేసింది. ఇప్పటికే ఈ పరీక్షల ఫలితాలు.. జులై 22న వెల్లడయ్యాయి. తాజాగా గురువారం రెండో విడత టెట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులంతా ఈ టెట్‌లో అర్హత సాధించాలంటూ ఇప్పటికే సుప్రీంకోర్టు సంచలన తీర్పును వెలువరించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో తమ ఉద్యోగాల్లో కొనసాగాలంటే.. ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న టీచర్లంతా ఈ పరీక్ష పాస్ కావాల్సి ఉంది.

# కౌంటర్ దాఖలు చేయడంలో నిర్లక్ష్యం

**ప్రభుత్వం తీరుపై మండిపడ్డ హైకోర్టు**




**హైదరాబాద్, నవంబర్ 13:** తెలంగాణ ప్రభుత్వంపై హైకోర్టు సీరియస్ అయింది. చాలా కేసుల్లో నిర్దేశిత గడువులోపు.. కౌంటర్ దాఖలు చేయడం లేదని ప్రభుత్వంపై మండిపడింది. వికారాబాద్ జిల్లాలో నేవీ రాడార్ స్టేషన్ కేసు విచారణ సందర్భంలో తెలంగాణ హైకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. తదుపరి విచారణ డిసెంబర్ 12కు వాయిదా వేసిన హైకోర్టు.. డిసెంబర్ 12లోపు కౌంటర్ దాఖలు చేయకుంటే.. ప్రభుత్వానికి జరిమానా విధిస్తామని హైకోర్టు హెచ్చరించింది.

# పెట్టుబడులకు గమ్యస్థానంగా హైదరాబాద్

మొదటి పేజీ తరువాయి

రేటుతో ఉన్న రాష్ట్రం తెలంగాణ అని ముఖ్యమంత్రి అన్నారు. ఢిల్లిలో గురువారం జరిగిన అమెరికా సంయుక్త రాష్ట్రాలు-భారతదేశం వ్యూహాత్మక భాగస్వామ్య సదస్సులో ముఖ్యమంత్రి ప్రసంగించారు. తెలంగాణలో గత 35 ఏళు ్లగా కాంగ్రెస్‌తో పాటు అనేక పార్టీలు ప్రభుత్వాలకు సారథ్యం వహించినా పెట్టుబడులకు, పెట్టుబడిదారులకు అందరూ మద్దతుగా నిలిచారని ముఖ్యమంత్రి వివరించారు. మహిళా సాధికారిత, నాణ్యమైన విద్య, యువతకు నైపుణ్య శిక్షణ, పట్టణాభివృద్ధితో పాటు మెరుగైన వసతులు, అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన ప్రథమ ప్రాధాన్యత అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గత 23 నెలల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి వివరించారు. అద్భుతమైన మౌలిక వసతులతో 30 వేల ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో భారత్ ఫ్యూచర్ సిటీ భారత దేశంలోనే నూతన నగరంగా మారుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మూసీ నదీ పునరుజ్జీవనం పూర్తయితే లండన్, టోక్యో, దుబాయి, సియోల్ రివర్‌ఫ్రంట్‌ల మాదిరే హైదరాబాద్ నైట్ ఎకానమీ కొత్త దశలోకి ప్రవేశిస్తుందని సీఎం అన్నారు. డ్రై పోర్ట్, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్లు, ట్రిపుల్ ఆర్ మధ్య మాన్యుఫ్యాక్చరింగ్ జోన్ వంటి కీలక ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల పురోగతిని వివరించిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చైనా 1 మోడల్‌కు గ్లోబల్ సమాధానం తెలంగాణ అవుతుందని అన్నారు. హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్ వంటి ఐవీ లీగ్ విశ్వవిద్యాలయాలు హైదరాబాద్‌లో ఆఫ్‌షోర్ క్యాంపస్‌లు ఏర్పాటు చేస్తే తక్కువ ఖర్చు, సులభమైన వీసా విధానాలతో దక్షిణాది దేశాల విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రపంచ స్థాయి విద్యా సంస్థలను ఆహ్వానించారు. భారతదేశంలో రోడ్లకు ఎక్కువగా నేతల పేర్లు ఉంటాయని హైదరాబాదులో ఆ ట్రెండ్ ను మార్చాలని తాము అనుకుంటున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ముఖ్యమైన రోడ్లకు గూగుల్, మెటా, టీసీఎస్, ఇన్ఫోసిస్ వంటి కంపెనీ పేర్లను పెడతామని సీఎం అన్నారు.



హైదరాబాద్‌లో రోడ్లకు నేతల పేర్లు పెట్టే ట్రెండ్ మార్చి.. ప్రముఖ కంపెనీల పేర్లు పెట్టాలని భావిస్తున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్ వంటి విశ్వవిద్యాలయాలు తెలంగాణలో క్యాంపస్‌లు ఏర్పాటు చేయాలని సీఎం ఆహ్వానించారు. అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన మొదటి ప్రాధాన్యత అని వివరించారు. భారత్ ఫ్యూచర్ సిటీ దేశంలోనే నూతన నగరంగా మారనుందన్నారు. మూసీ నదీ పునరుజ్జీవనం పూర్తయితే హైదరాబాద్ నైట్ ఎకానమీ కొత్త దశలోకి ప్రవేశిస్తుందని పేర్కొన్నారు. మహిళా సాధికారిత, నాణ్యమైన విద్య, యువతకు నైపుణ్య శిక్షణ, పట్టణాభివృద్ధితో పాటు మెరుగైన వసతులు, అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన ప్రథమ ప్రాధాన్యత అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గత 23 నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సీఎం వివరించారు. అద్భుతమైన మౌలిక వసతులతో 30 వేల ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో భారత్ ఫ్యూచర్ సిటీ దేశంలోనే నూతన నగరంగా మారుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సదస్సు ప్రారంభంలో తెలంగాణరైజింగ్ 2047 విజన్ ను ప్రదర్శించారు. తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం ఢిల్లీలో వార్షిక సమావేశంలో విశేష ఆదరణ పొందింది. గ్లోబల్ ఇన్వెస్టర్లకు పెట్టుబడుల అవకాశాలు వివరించిన సీఎం ప్రసంగం, అంతర్జాతీయ వ్యాపార వర్గాలను ఆకట్టుకుంది. రేవంత్ రెడ్డి విజన్ బోల్డ్, క్లియర్, అచీవబుల్ అని సిస్కో మాజీ సీఈఓ, టెక్ దిగ్గజం జాన్ ఛాంబర్స్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ విజన్ పారదర్శకంగా, సాహసోపేతంగా, సాధించగలిగేలా ఉంది. ఆయన చెప్పిన ప్రాజెక్టులు, వాటి సామాజిక ప్రభావం ఎంతో ప్రేరణాత్మకంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానం మేరకు మా సభ్యులలో అత్యధికులం డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే గ్లోబల్ సమ్మిట్‌కు హాజరవుతాం అనిడా. ముఖేష్ ఆఘి అన్నారు. తెలంగాణ విజన్‌ను దగ్గరగా తెలుసుకోవాలని మేమంతా ఆసక్తిగా ఉన్నాం. . డిసెంబరు 8,9 తేదీల్లో హైదరాబాద్‌లో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కానున్నట్లు అమెరికా-భారత్ వ్యూహాత్మక ఫోరం అధ్యక్షుడు ముఖేష్ ఆఘి తెలిపారు.

# ఆర్టీసీ ఆదాయ మార్గంలో పయనించేలా చేయండి

**కొత్త కాలనీలకు బస్ సౌకర్యాలు కల్పించాలి**

**అధికారులకు మంత్రి పొన్నం ఆదేశం**

**హైదరాబాద్, నవంబర్ 13:** ఆర్టీసీ రెవెన్యూ పెంచేందుకు మార్గాలు అన్వేషించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. ఆర్టీసీ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్త కాలనీలకు బస్సు రూట్‌లు పెంచేలా అధ్యయనం చేయాలన్నారు. కారుణ్య నియామకాల కింద ఎంపికైన కండక్టర్ల ప్రొవిజన్ పీరియడ్ రెండేళ్లకు తగ్గించాలని చెప్పారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీ డిపోలు లాభాల్లోకి వచ్చేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఆరంఘర్‌లో బస్సు టెర్మినల్ కోసం పోలీసు శాఖ భూములపై చర్చించాలన్నారు. హైదరాబాద్‌లో కొత్త డిపోలకు స్థల పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. బస్సు ప్రమాదాలను తగ్గించడానికి డ్రైవర్ మానిటరింగ్ సిస్టం అమలు చేస్తామని వివరించారు. త్వరలో ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లతో జూమ్ మీటింగ్ నిర్వహిస్తామని తెలిపారు. మహాలక్ష్మి పథకం వచ్చిన తర్వాత సంక్షోభంలో ఉన్న ఆర్టీసీ క్రమక్రమంగా లాభాల బాటలోకి వస్తున్నప్పటికీ ప్రభుత్వం నుంచి నెల వారిగా వస్తున్న మహాలక్ష్మి టికెట్ ఆదాయమే కాకుండా అదనపు ఆదాయంపై దృష్టి సాధించాలని సచివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ సిబ్బందికి సూచించారు. తాజాగా ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు.



ఆర్టీసీ లో ఇప్పటి వరకు మహిళలాలు 237 కోట్ల జీరో టికెట్ ఉపయోగించుకున్నారని తెలిపారు. 7980 కోట్ల రూపాయలు ఆర్టీసీ కి ప్రభుత్వం చెల్లించిందని వెల్లడించారు. టికెట్ ఆదాయంతో పాటు టికెట్ యేతర ఆదాయంపై దృష్టి సారించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ అధికారులకు దిశా నిర్దేశర చేశారు. ఆర్టీసీ బస్సులు ,బస్ స్టేషన్ లలో / టీమ్ మిషన్ ల ద్వారా వచ్చే టికెట్ పై అడ్వటంల్గ÷జ్మెంట్స్ ద్వారా ఆదాయాన్ని మరింత పెంచాలని సూచించారు. ప్రస్తుతం నష్టాల్లో కొనసాగుతున్న తాండూరు, వికారాబాద్, బీహెచ్ఈఎల్, మియాపూర్, కుషాయిగూడ, దిల్‌సుఖ్‌నగర్, హకీంపేట్, రాణిగంజ్, మిథానితో పలు డిపోలు నష్టాల బారిన పడటానికి కారణాలు, స్థానిక పరిస్థితులు ఆయా డిపోలు లాభాల బాట పట్టడానికి తీసుకోవాల్సిన చర్యలపై అధ్యయనం చేయడానికి ప్రత్యేక కమిటీ వేయాలని ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి నీ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. నగరంలో రోజురోజుకు పెరుగుతున్న ప్రయాణికులకు అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచుకునేలా యాక్షన్ ఎ÷-లాన్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నగరంలో ఇప్పటికే 500 వరకు ఎలక్ట్రిక్ బస్సులు నడు-స్తున్నాయి. పీఎం ఈ -డ్రైవ్ కింద హైదరాబాద్ కి కేటాయించిన 2 వేల బస్సులు విడతల వారిగా రానుండడంతో అందుకు సంబంధించిన ఛార్జింగ్ స్టేషన్లు మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు.

# అకాల వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం

**సోయాబీన్, మొక్కజొన్న, పత్తి కొనుగోళ్లలో సడలింపులు ఇవ్వాలి**

**కేంద్రానికి మరోమారు లేఖ రాసిని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**హైదరాబాద్, నవంబర్ 13:** సోయాబీన్, మొక్కజొన్న, పత్తి కొనుగోళ్లలో సమస్యలపై కేంద్రానికి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరా వు మరోసారి లేఖ రాశారు. 'మొంథా' తుఫాను, అకాల వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం జరిగిందని, రైతులకు ప్రత్యేక సడలింపులు ఇవ్వాలని కేంద్రానికి ఆయన విజ్ఞప్తి చేశారు. అలానే సోయాబీన్ ఎఫ్ఏక్యూ ప్రమాణాల్లో సడలింపు ఇవ్వాలని మంత్రి తుమ్మ ల కోరారు. వర్షాల ప్రభావంతో గింజల్లో రంగు మారడం, ముడతలు వచ్చాయి. సంస్థలకు పంటల నాణ్యత సడలింపు ఆదేశాలు ఇవ్వాలని కేంద్రాన్ని మంత్రి తుమ్మల కోరారు.రాష్ట్రంలో 3.66 లక్షల ఎకరాల్లో సోయాబీన్ సాగు చేశారని, ఎకరాకు 7.62 క్వింటాళ్ల సగటు దిగుబడి వచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు 48,757 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేయడంతో 14,519 మంది రైతులకు లాభం చేకూరిందని మంత్రి తెలిపారు. కనీస మద్దతు ధర కింద మొత్తం 16.85 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలుకు ఔంఈఇఆ, ఔఅఆఈ సంస్థలకు అనుమతి ఇవ్వాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. పత్తి కొనుగోళ్లలో ఎకరాకు 7 క్వింటాళ్ల పరిమితి అనేది రైతులకు నష్టం చేకూరుస్తుందని, ఆ పరిమితిని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పత్తి తేమ శాతం సడలించి, ఎకరాకు 11.74 క్వింటాళ్ల దిగుబడి ఆధారంగా కొనుగోలు కొనసాగించాలని కేంద్రానికి సూచించారు. పత్తి మొక్కజొన్న, సోయాబీన్ రైతులకు రక్షణ కల్పించేందుకు కేంద్రం తక్షణ చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు విజ్ఞప్తి చేశారు.

# సుప్రీం ఆదేశాలను పాటించని స్పీకర్

**ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో పూర్తికాని విచారణ**

**మరోమారు సుప్రీంలో కేసు వేసిన బిఆర్ఎస్**

**సోమవారం విచారణ చేపడతామన్న సుప్రీం**

న్యూఢిల్లీ,నవంబర్ 13: తెలంగాణ రాజకీయాల్లో మరోమారు ఉత్కంఠత మొదలయ్యింది. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ విచారణలో స్పీకర్ కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారని బిఆర్ఎస్ సుప్రీంలో కేసు దాఖలు చేసింది. అయితే అంతకు ముందే ఎమ్మెల్యేల ఫిరాయింపు విచారణపై స్పీకర్ సుప్రీంను గడువు కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ క్రమంలో పార్టీ మారిన ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసుతో పాటు అన్నింటిపై  సోమవారం విచారణ జరుపుతామని  సుప్రీంకోర్టు తెలిపింది. ఈ కేసు రాష్ట్ర రాజకీయ భవిష్యత్తును, శాసనసభ పటిష్టతను ప్రభావితం చేయనుంది అనడంలో సందేహం లేదు. గతంలో ఒక పార్టీ నుంచి గెలిచి, మరో పార్టీలో చేరిన ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టు ఎలాంటి తీర్పు ఇస్తుందనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ కేసులో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రస్తావన కూడా ఉండడం, ఈ విచారణకు మరింత ప్రాధాన్యతను తీసుకొచ్చింది. సోమవారం విచారణకు రానున్న ఈ కేసులో.. ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే దానిపై రాజకీయ వర్గాల్లో భారీ ఉత్కంఠ నెలకొంది. ఈ తీర్పు.. భవిష్యత్తులో రాజకీయ నాయకులు పార్టీలు మారే విధానాన్ని, ఫిరాయింపులకు పాల్పడే ధోరణిని పూర్తిగా మార్చేసే అవకాశం ఉంది. కేసు ప్రాధాన్యత నేపథ్యంలో సుప్రీంకోర్టు ఇవ్వబోయే తుది తీర్పు.. ఫిరాయింపులను ప్రోత్సహించే పార్టీలకు, ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలకు ఒక కఠినమైన హెచ్చరికగా మారుతుందో లేదో వేచి చూడాలి.

# జూబ్లీహిల్స్‌లో ధర్మమే గెలుస్తుంది

## రూ.3.48వేల కోట్ల అప్పులతో ఆర్థిక అత్యాచారం

- రియల్ ఎస్టేట్‌ను సర్వనాశనం చేశారు
- సీఎం రేవంత్‌పై ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ విమర్శలు



**హైదరాబాద్, నవంబర్ 13:** ఎన్ని అక్రమాలు చేసినా జూబ్లీహిల్స్‌లో ధర్మమే గెలుస్తుందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కీలక వ్యాఖ్యలు చేశారు. బైపోల్స్‌లో ఎంఐఎం కూడా అక్రమాలకు పాల్పడి కాంగ్రెస్‌కు సహకరించిందని ఆరోపించారు. పోలీసులు బోగస్ ఓటింగ్‌కు సహకరించటం ప్రత్యక్షంగా చూశామన్నారు. కాగ్ రిపోర్ట్ సీఎం రేవంత్ రెడ్డి బట్టలు విప్పేసిందన్నారు. అప్పులు భారీగా తెచ్చిన రేవంత్.. ఆర్థిక అత్యాచారానికి పాల్పడ్డారంటూ వ్యాఖ్యలు చేశారు. అనుభవం లేని ముఖ్యమంత్రి ఉంటే.. ఇంతకంటే ఏం జరుగుతుందన్నారు. రేవంత్ రెడ్డి.. రియల్ ఎస్టేట్‌ను సర్వనాశనం చేశారని మండిపడ్డారు. హైడ్రా పేరుతో ఆర్ఆర్ టాక్స్‌తో దోపిడీ జరుగుతుందని ఆరోపణలు గుప్పించారు. రెండేళ్ళల్లో రూ.3.48వేల కోట్ల అప్పులు తెచ్చారన్నారు. పార్టీ ఫిరాయింపుల విచారణ సందర్భంగా సందర్శకులు, మీడియాపై నిషేధం సరికాదని అన్నారు. ఇది అసెంబ్లీ స్పీకర్, ముఖ్యమంత్రి రేవంత్ సొంత వ్యవహారం కాదని చెప్పుకొచ్చారు. దొంగలు దొంగలు ఊర్లు పంచుకున్నట్లు ఉంది వ్యవహారం అంటూ కామెంట్స్ చేశారు. మాజీ ఎమ్మెల్యేలు , మాజీ ఎంపీలు మాజీ ఎమ్మెల్సీలకు ప్రవేశాన్ని నిషేధించడం ఏంటని ప్రశ్నించారు. కేసు వాదిస్తున్న అడ్వకేట్లను సెల్ ఫోన్‌లు తీసుకురావద్దని హుకుం జారీ చేయటం సరికాదన్నారు. స్పీకర్ కార్యాలయం విడుదల చేసిన బులెటిన్ రాజ్యాంగ విరుద్ధమన్నారు. సుప్రీంకోర్టులో ఫుల్ బెంచ్ వాదనలు జరిగినప్పుడు కూడా సెల్ ఫోన్లు అనుమతిస్తారని తెలిపారు. తక్షణమే బులెటిన్ ఎత్తి వేయాలని స్పీకర్‌కు లేఖ రాసినట్లు చెప్పారు. ఫిరాయింపు విచారణను లైవ్ స్ట్రీమింగ్ ద్వారా ప్రజలు ప్రత్యక్ష్యంగా వీక్షించే అవకాశమివ్వాలని డిమాండ్ చేశారు. ఫిరాయింపు ఎమ్మెల్యేల వాదనల గురించి ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరముందని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ వ్యాఖ్యలు చేశారు.

# రాష్ట్రంలో పెరుగుతున్న చలి తీవ్రత

- సిర్పూర్‌లో అత్యంత కనిష్టంగా 7.1 డిగ్రీలు
- అప్రమత్తంగా ఉండాలని వైద్యుల హెచ్చరిక



హైదరాబాద్/ఆదిలాబాద్, నవంబర్ 13: రాష్ట్రంలో చలి తీవ్రత రోజురోజుకు పెరిగిపోతున్నది. రాత్రి వేళల్లో ఉ ష్ణోగ్రతలు పడిపోతుండటంతో చలిలో ప్రజలు వణికిపోతున్నారు. ఏజెన్సీ గ్రామాల్లో సింగిల్ డిజిట్‌కు ఉ ష్ణోగ్రతలు పడిపోయాయి. గురువారం ఉదయం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్‌లో రాష్ట్రంలోనే అత్యంత కనిష్ఠంగా 7.1 డిగ్రీలుగా నమోదయింది. ఇక తిర్యాణిలో 8.2 డిగ్రీలు నమోదయింది. దీంతో ప్రజలు ఇండ్ల నుంచి బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. ఉదయం 8 గంటలు దాటినప్పటికీ చలి తీవ్రత తగ్గకపోవడంతో స్కూళ్లు, కార్యాలయాలు, రోజువారీ పనుల నిమిత్తం బయటకు వెళ్లేవారు ఇబ్బంది పడుతున్నారు. ఇక హైదరాబాద్‌లో అతితక్కువగా హెచ్‌సీయూలో 11.8 డిగ్రీలు రికార్డయింది. రాజేంద్రనగర్‌లో 12.9, మారేడుపల్లిలో 13.6 డిగ్రీల రికార్డయింది. ఉదయం 6 గంటల సమయంలో నగర శివార్లలోని ఇబ్రహీంపట్నంలో 11.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కాగా, మరో నాలుగు ఐదు రోజుల్లో చలి తీవ్రత మరింత పరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలో ఎన్నడూ లేనట్టుగా చలి తీవ్రత బాగా పెరిగింది. ఒక్కసారిగా కనిష్ట ఉష్ణోగ్రతలు పడిపోయాయి. మరికొన్ని రోజులూ ఇదే పరిస్థితి ఉ ంటుందని, చలి మరింత పెరుగుతుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. తెలంగాణ రాష్ట్రం తీవ్ర చలి ప్రభావిత జోన్‌లో ఉందని ఈసారి కూడా అదే పరిస్థితి ఉంటుందని వాతావరణ నిపుణులు తెలిపారు. కనిష్ట ఉ ష్ణోగ్రతలు 8.5 డిగ్రీల వరకు పడిపోయే అవకాశం ఉ ందని హెచ్చరించారు. ఇక చలి వాతావరణంలో జాగ్రత్తగా ఉండాలని, లేకుంటే ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మూడు, నాలుగు రోజులుగా శ్వాసకోశ సమస్యలు, జలుబు, దగ్గు, జ్వరాలతో ఆస్పత్రులకు వస్తున్న రోగుల సంఖ్య పెరుగుతోందని చెబుతున్నారు.రాష్ట్రంలో మరో మూడు నాలుగు రోజుల పాటు చలి తీవ్రత మరింతగా పెరుగుతుందని వాతావరణ కేంద్రం ప్రకటించింది. రాత్రిపూట కనిష్ట ఉష్ణోగ్రతలు 8.5 డిగ్రీల నుంచి 12.5 డిగ్రీల మధ్య నమోదవుతాయని పేర్కొంది. చలి తీవ్రతకు సంబంధించి మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈ జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల లోపునకు పడిపోవచ్చని హెచ్చరించింది. మిగతా అన్ని జిల్లాల్లో 10-12.5 డిగ్రీల మధ్య కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయంటూ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. కాగా, చలి తీవ్రతతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఏజెన్సీ గ్రామాలు వణికిపోతున్నాయి. ఉదయం 9 గంటల వరకు కూడా పొగ మంచు కమ్ముకుంటోంది. ÷ాష్ట్రంలో చలి తీవ్రత పెరిగే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యారోగ్యశాఖ హెచ్చరించింది. రెస్పిరేటరీ ఇన్‌ఫెక్షన్లు, సీజనల్ ఫ్లూ పెరిగే అవకాశం ఉ ండటంతో అలర్ట్‌గా ఉండాలని సూచించారు. జ్వరం, దగ్గు, గొంతు తడి ఆరిపోవడం, నొప్పులు ఉంటే నిర్లక్ష్యం చేయవద్దని తెలిపారు. గర్భిణులు, ఐదేండ్లలోపు చిన్నారులు, వృద్ధుల్లో సీజనల్ ఫ్లూ లక్షణాలు ఉంటే వెంటనే సమీపంలోని దవాఖానలను సందర్శించాలని కోరారు. అధిక జ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఉంటే తక్షణమే దగ్గరలోని ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందాలని సూచించారు.

# హైదరాబాద్‌లో హై అలర్ట్



## సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ముమ్మర తనిఖీలు

## పర్యాటక ప్రాంతాలు, షాపింగ్ మాల్స్‌లోనూ సోదాలు

**హైదరాబాద్, నవంబర్ 13:** భాగ్యనగరంలో హైఅలర్ట్ కొనసాగుతోంది. దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన బాంబు పేలుళ్ల నేపథ్యంలో మెట్రో నగరాల్లో హై అలర్ట్ కొనసాగుతోంది. బస్టాండ్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు , శంషాబాద్ ఎయిర్ పోర్టులలో విస్తృత తనిఖీలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో రైల్వే పోలీసులు తనిఖీలు చేపట్టారు. రైల్వే స్టేషన్‌లో బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో అధికారులు తనిఖీలు నిర్వహించారు. మతపరమైన ప్రాంతాలు, పర్యాటక ప్రాంతాలు, షాపింగ్ మాల్స్‌లోనూ సోదాలు జరుగుతున్నాయి. అనుమానాస్పద వస్తువులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సిటీ పోలీసులు ఆదేశాలు జారీ చేశారు. హోటల్స్‌పై పోలీసులు నిఘా పెంచారు. ఇక.. దేశంలో ఎక్కడ, ఏ ప్రాంతంలో పేలుళ్లు జరిగినా వాటి మూలాలు హైదరాబాద్‌లో ఉండటం తీవ్ర కలకలం రేపుతున్న విషయం. ఎన్ఐఏ, వివిధ రాష్ట్రాలకు చెందిన పోలీసులు రాష్ట్రంలో తనిఖీలు చేయగా.. అనుమానిత వ్యక్తులు పట్టుబడటం ఆందోళన కలిగిస్తోంది. ఇటీవల రాజేంద్రనగర్‌లో ఉగ్రవాద ఆరోపణలతో డాక్టర్ అహ్మద్ మొహియుద్దీన్ సయ్యద్‌ను గుజరాత్ ఏటీఎస్ పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. గత అర్ధరాత్రి సయ్యద్ ఇంట్లో సోదాలు జరిపిన గుజరాత్ పోలీసులు.. పలు వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.÷ాగా... రెండు రోజుల క్రితం ఢిల్లీలో భారీ పేలుడు ఘటన దేశాన్ని ఉ లిక్కిపడేలా చేసింది. ఎర్రకోట మెట్రోస్టేషన్ సిగ్నల్ వద్ద నిలిచిన ఓ కారులో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోగా.. అనేక మంది తీవ్రంగా గాయపడ్డారు. ఢిల్లీ బ్లాస్ట్‌తో దేశవ్యాప్తంగా మెట్రో నగరాల్లో హైఅలర్ట్ కొనసాగుతోంది.

# నేడు బీహార్ ఎన్నికల ఫలితాలు

## ఎగ్జిట్ పోల్ ఫలితాలు ఫలిస్తాయా

## మరోమారు నితీశ్ సీఎం అయ్యేనా

**పాట్నా, నవంబర్ 13:** దేశవ్యాప్తంగా ఉత్కంఠ రేపుతున్న బిహార్ ఎన్నికల ఫలితాలు శుక్రవారం విడుదల కానున్నాయి. సీఎం నితీశ్ కుమార్ తన అధికారాన్ని నిలబెట్టుకుంటారా? లేదా? అనేది నేటితో తేలిపోతుంది. ఎగ్జిట్ పోల్ సర్వేల ప్రకారం మళ్లీ ఎన్‌డిఎ గెలుస్తుందని ప్రకటించారు. అయితే దీనిని తేజస్వియాదవ్ కొట్టి పారేశారు. సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా చేసి రికార్డు నెలకొల్పిన నితీశ్ కుమార్ ఈసారి గెలిస్తే సరికొత్త చరిత్ర సృష్టించిన వారవుతారు. ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం కానుంది. ఓట్ల లెక్కింపు కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్టు ఎన్నికల సంఘం ఇటీవల తెలిపింది. కౌంటింగ్ సెంటర్లలో రెండంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేశామని వెల్లడించింది. మొదటి భద్రతా వలయంలో కేంద్ర పారామిలిటరీ దళాలు, ఆ తరువాత రాష్ట్ర పోలీసు బలగాలతో పహారాను ఏర్పాటు చేసినట్టు తెలిపింది. 24/7 సీసీటీవీ నిఘా కూడా ఉంటుందని వెల్లడించింది. ఇక ఓట్లు భద్రపరిచిన ప్రతి స్ట్రాంగ్ రూమ్ క్యాంపస్ వద్ద జిల్లా సీనియర్ అధికారుల పర్యవేక్షణలో ఓ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. జిల్లా ఎలక్షన్ ఆఫీసర్లు, రిటర్నింగ్ ఆఫీసర్లు స్ట్రాం÷-రగ్ రూమ్‌లను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని ఈసీ ఆదేశించింది. ఈసారి ఎన్నికల్లో ఓటింగ్ భారీ స్థాయిలో నమోదైన విషయం తెలిసిందే. 243 అసెంబ్లీ నియోజకవర్గాలకు నవంబర్ 6, 11 తేదీల్లో రెండు దశల్లో ఓటింగ్ నిర్వహించగా రికార్డు స్థాయిలో 67.13 శాతం మేర పోలింగ్ జరిగింది. దీంతో, ప్రజాతీర్పుపై ఉత్కంఠ పతాకస్థాయికి చేరుకుంది. ఈ ఎన్నికల్లో ఎన్డీయే క్లీన్ స్వీప్ చేస్తుందని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్ కూటమి నేత తేజస్వీ యాదవ్ మాత్రం ఈ అంచనాలను కొట్టిపారేశారు.



# మంత్రి కొండా సురేఖ క్షమాపణలు

## పరువునష్టం కేసు ఉపసహరించుకున్న నాగార్జున

**హైదరాబాద్,నవంబర్13:** తెలంగాణ మంత్రి కొండా సురేఖపై వేసిన పరువు నష్టం దావా కేసును ప్రముఖ సినీ హీరో నాగార్జున వెనక్కి తీసుకున్నారు. తమ కుటుంబంపై సురేఖ అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ వేసిన పరువు నష్టం దావా కేసును ఉపసంహరించుకున్నట్లు నాగార్జున వెల్లడించారు. గతంలో నాగచైతన్య- సమంత విడాకులపై మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. 2 అక్టోబరు 2024న హైదరాబాద్ మీడియాతో మాట్లాడిన మంత్రి సురేఖ.. నాగచైతన్య-సమంత విడాకులకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆరే కారణమంటూ సంచలన కామెంట్స్ చేశారు. తెలంగాణ రాజకీయాల్లో ఈ కామెంట్స్ తీవ్ర దుమారం రేపాయి. మంత్రి వ్యాఖ్యలపై సీరియస్ అయిన నటుడు నాగార్జున పరువు నష్టం దావా కేసు వేశారు. క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పిటిషన్ వేశారు. కేసుపై నాంపల్లి స్పెషల్ కోర్టు గురువారం విచారణ చేపట్టింది. అయితే, కొండా సురేఖ బహిరంగ క్షమాపణ చెప్పడంతో కేసును విత్ డ్రా చేసుకున్నారు నాగార్జున. కాగా, ఇప్పటికే సోషల్ మీడియా వేదికగా అక్కినేని కుటుంబానికి రెండుసార్లు క్షమాపణ చెప్పారు మంత్రి కొండా సురేఖ.ఈ క్రమంలో మంత్రి కొండా సురేఖపై వేసిన క్రిమినల్ దావాను ప్రముఖ నటుడు నాగార్జున ఉపసంహరించుకున్నారు. నాగార్జున కుటుంబంపై తాను గతంలో చేసిన వ్యాఖ్యలపై చింతిస్తున్నానని మంత్రి కొండా సురేఖ ఎక్స్‌లో పోస్టు చేశారు. నాగార్జున, ఆయన కుటుంబాన్ని బాధ పెట్టాలనే ఉద్దేశంతో నేను ఆ వ్యాఖ్యలు చేయలేదు. వారిని ఇబ్బందిపెట్టాలని కాని, వారి పరువు-ప్రతిష్టలకు భంగం కలిగించాలన్నది కాని నా ఉద్దేశం కాదు. నాగార్జున కుటుంబంపై నేను చేసిన వ్యాఖ్యల్లో ఏదైనా పొరపాటు ఉంటే అందుకు చింతిస్తున్నా. నా వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నానని పేర్కొన్నారు. ఈ క్రమంలో మంత్రిపై దాఖలు చేసిన పరువునష్టం కేసును ఉప సంహరించుకుంటున్నట్టు నాగార్జున తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ఫీజులు కడతా

## విద్యార్థుల టెన్త్ పరీక్ష ఫీజు చెల్లిస్తానన్న కిషన్ రెడ్డి



**హైదరాబాద్, నవంబర్ 13:** కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తన ఉదారతను చాటుకున్నారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ ఎస్-ఎస్‌సీ బోర్డు పరీక్ష ఫీజును తానే కడతానని ప్రకటించారు. ఈ మొత్తాన్ని ఎంపీగా తనకు వచ్చే వేతనం నుంచి భరించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ అందించిన అంత్యోదయ స్ఫూర్తితోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన 'ఎక్స్' వేదికగా ప్రకటించారు. పదో తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులకు ఈ సందర్భంగా ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ అంశంపై హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందనకు రాసిన లేఖను ఆయన 'ఎక్స్'లో షేర్ చేశారు. ఏ ఖాతాలో ఈ మొత్తాన్ని డిపాజిట్ చేయాలనే విషయాన్ని తనకు తెలియజేయాలని కలెక్టర్‌ను కోరారు. అలాగే, పాఠశాలల వారీగా పదో తరగతి విద్యార్థుల వివరాలు, ఎంత మొత్తాన్ని జమ చేయాలనే వివరాలను కూడా తెలియజేయాలన్నారు. ఇదిలావుంటే కరీంనగర్‌లో ఇంతకుముందే ఇదే విధానాన్ని మరో కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రకటించారు.

# పూణె-బెంగుళూరు రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

## ఎదురుగా వస్తున్న వాహనాలను ఢీకొన్న కంటెయినర్


## దాదాపు 9మంది మృతి చెందినట్లు సమాచారం

**ముంబై,నవంబర్13 :** మహారాష్ట్రలో పుణె-బెంగళూరు జాతీయ రహదారిలోని నవలే వంతెనపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా వస్తున్న కంటైనర్ ట్రక్.. ఎదురుగా వస్తున్న వాహనాలను వేగంగా ఢీ కొట్టింది. ఆ వెంటనే ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో తొమ్మిది మంది మరణించారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. అదే రహదారిపై వెళ్లున్న వాహనదారులు వెంటనే స్పందించి.. పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులతోపాటు అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకు వచ్చారు. అనంతరం క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అత్యధిక వేగంతో వస్తున్న కంటైనర్ ట్రక్.. నియంత్రణ కోల్పోయిందని పోలీసులు తెలిపారు. అందువల్లే ఈ ప్రమాదం జరిగిందని చెప్పారు. ఈ ప్రమాదంలో జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. పోలీసులు.. రంగంలోకి దిగి ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తున్నారు. ఉన్నతాధికారులు ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.

# చెట్టును ఢీకొట్టిన కారు: ఇద్దరుమృతి



**హన్మకొండ,నవంబర్13 :** కారు చెట్టును ఢీకొట్టిన ఘటనలో ఇద్దరు మృతి చెందగా.. మరో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ ఘటన హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం కొత్తగట్టు శివారులో బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రేపాక పల్లికి చెందిన పార్శ సంపత్, హనుమకొండ జిల్లా పరకాల మండలానికి చెందిన బొంపల్లి కిషన్, వెంకటేశ్ , ఆత్మకూరుకు చెందిన చింతపట్ల మురళీకృష్ణలు కలిసి కారులో పరకాల నుంచి హనుమకొండ వైపు వెళు ్తన్నారు. అర్ధరాత్రి సమయంలో కొత్తగట్టు శివారులో కారు అతివేగంగా వెళ్తూ రహదారి పక్కనున్న చెట్టును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో పార్శ సంపత్, బొంపల్లి కిషన్ అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్ర గాయాలపాలైన మురళీకృష్ణ, వెంకటేష్‌లను వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి, మృతదేహాలను మార్చురీకి తరలించారు.




సంపాదకీయం

# ఓటు బ్యాంక్ రాజకీయాలతో ప్రమాదం!

భారతదేశ విచ్ఛిన్నమే ఉగ్రవాదుల లక్ష్యంగా ఉంది. దేశాన్ని మతపరంగా మరోమారు విభజించే కుట్రలు సాగుతున్నాయి. ఈ ప్రమాదం పసిగట్టి మన పాలన సాగాలి. ఒకవైపు పాక్ ఉగ్రదాడులను ఎగదోస్తుండగా, ఇప్పుడు బంగ్లాదేశ్ కూడా ఇందుకు తోడయ్యింది. అక్రమ వలసలను నిరోధించే చర్యలను అడ్డుకుంటున్న వారు దేశద్రోహ కుట్రలను గుర్తించడం లేదు. ఓటుబ్యాంక్ రాజకీయాల కోసం ఓట్ల సమీక్షను కూడా తప్పు పడుతున్నారు. ఓట్ల రాజకీయంలో దేశం ఎలా దెబ్బతింటున్నదో వీరికి అర్థం కావడం లేదు. సరిహద్దుల నుంచి అక్రమంగా వస్తున్న చొరబాటుదారులకు ఆధార్ కార్డులు వచ్చేస్తున్నాయి. ఓటర్లుగా నమోదు అవుతున్నారు. తరవాత రేషన్ కార్డులు కూడా వచ్చేస్తున్నాయి. ఇప్పుడు ఇలా లక్షల్లో మనదేశంలో తిష్టవేశారు. వీరందరిని గుర్తించి ఏరిపారేయాలి. వీరితో దేశంలో అస్థిరత ఏర్పడుతోంది. దీనిని సరిహద్దు రాష్ట్రాల పాలకులు అసలు సమస్యగా గుర్తించడం లేదు. దీనిని అడ్డుకోవాలని చూస్తే హిందుత్వవాదులుగా ముద్రవేసి విమర్శలు చేస్తున్నారు. దేశంలో రాజకీయ పార్టీలు అధికారమే లక్ష్యంగా రాజకీయ చదరంగం ఆడుతున్నాయి. ఎర్రకోట ఘటన నిఘా వైఫల్యమని, పార్లమెంటులో చర్చించాలని చెబుతున్న వారు గతంలో జరిగిన వాటికి సమాధానం చెప్పాలి. జాతి ఐక్యంగా ఉండాల్సిన సమయంలో రాజకీయ నేతల నీచ రాజకీయాలను ప్రతి ఒక్కరూ ఎండగట్టాల్సిందే. ఇకపోతే రాజధాని ఢిల్లీలోని చారిత్రాత్మక ఎర్రకోట సమీపంలో బాంబుపేలుడు ఘటనలో13 మంది ప్రాణాలు కోల్పోవడం, అనేక మంది క్షతగాత్రులు కావడం అత్యంత విషాదకరం. ఈ ఘటనపై ఇప్పుడు అనేక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. కేవలం భారతదేశాన్ని లక్ష్యంగా చేసుకుని ఉగ్రమూకలు ఇక్కడ మారణకాండకు తెగిస్తున్నాయన్నది సుస్పష్టం. వైద్యులుగా ప్రాణాలు పోయాల్సిన వారు దగుల్బాజీలుగా మారారు. అలాగే మహిళా వైద్యురాలు సహితం ఇందులో భాగస్వామ్యం అయ్యిందంటే వారు ఎంతటి దుర్మార్గులో అర్థం చేసుకోవాలి. ఇకపోతే ఆహార పదార్థాల్లో విషం కలిపి చంపాలని కూడా ప్రయత్నం చేసిన తీరు బయటపడింది. ఈ క్రమంలో దర్యాప్తు సంస్థలు కూపీ లాగుతున్నాకొద్దీ అనేక విషయాలు బయటకు వస్తున్నాయి. ఇస్లామిక్ టెర్రరిస్టులు మరాణ కాండకు తెగబడితే సహించాలన్న ధోరణిలో ఉన్నారు. ఈ దేశాన్ని ఇప్పటికే ముక్కలు చేశారు. భారత్ నుంచి విడివడ్డ పాక్, బంగ్లాదేశ్‌లో భారత వ్యతిరేక కార్యకలాపాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇలాంటి వారిని మంచిచేసుకోవడం అన్నది అసాధ్యం. మతం ముసుగులో మారణహోమం చేయాలనుకున్న వారిని మార్చలేం. అలాంటి వారిని ఏరిపారుయడమే విధానం కావాలి. ఇక ఢిల్లీ పేలుళ్ల కుట్రలను శోధించిన కొద్దీ అనేక విషయాలు బయటకు వస్తున్నాయి. ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చి, ఆత్మాహుతి బాంబర్లుగా తయారు చేసి, రక్తపాతం సృష్టించడమే వారి మతవిధానంగా, ఆచారంగా భావిస్తున్నారు. ఫరీదాబాద్ ఉగ్రపథకంలో కుట్రదారులకు విదేశీ సంబంధాలపై అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా తాజాగా కీలక విషయం వెలుగులోకి వచ్చింది. తుర్కియేలోని 'ఉకాసా' అనే హ్యాండ్లర్‌తో ఈ మాడ్యూల్ టచ్‌లో ఉన్నట్లు నిఘా వర్గాలు కనుగొన్నాయి. ఈ మేరకు మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఉకాసా అంటే అరబిక్‌లో స్పైడర్. ఫరీదాబాద్ మాడ్యుల్, ఉగ్రసంస్థ జైషే మహ్మద్‌తో పాటు అన్సర్ ఘజ్వత్– ఉల్ హింద్ అనే సంస్థల నిర్వాహకులకు ఈ ఉకాసాతో ప్రత్యక్ష సంబంధాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఆన్‌లైన్ మెసేజింగ్ ప్లాట్‌ఫామ్‌లో డాక్టర్ ఉమర్‌తో పాటు అతడి సహచరులు ఈ ఉకాసా హ్యాండ్లర్‌తో సంభాషించి నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. డాక్టర్ ఉమర్ తో సహా పలువురు 2022లో తుర్కియేలో పర్యటించినట్లు అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో అంకారాలో వారు రెండు వారాలు ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో ఈ హ్యాండ్లర్ కూడా అంకారాలో ఉన్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. అక్కడి నుంచే ఈ గ్రూప్‌ను నడపడంతో పాటు వారికి నిధులు కూడా సమకూర్చినట్లు భావిస్తున్నారు. మాడ్యూల్ భారత్‌లో బహుళ పేలుళ్లకు రూపొందించిన ప్రణాళిక వెనుక ఈ ఉకాసా కీలక పాత్ర పోషించినట్లు గుర్తించారు. హ్యాండ్లర్లతో చర్చించేటప్పుడు నిఘా వర్గాలకు దొరకకుండా ఉండేందుకు జాగ్రత్తలు తీసుకున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ మాడ్యూల్ వెనుక ఓ విదేశీ గ్రూప్ పనిచేస్తుందని స్పష్టంగా తెలుస్తోందని ఓ సీనియర్ అధికారి తెలిపారు. ఈ నెట్‌వర్క్ కార్యకలాపాల గురించి పూర్తిగా తెలుసుకునేందుకు నిందితులు చేసిన చాట్, కాల్ హిస్టరీలను అధికారులు పరిశీలిస్తున్నారు. ఉకాసా ను గుర్తించడంతో పాటు అతడికి పాక్ ఉగ్రవాద నిర్వాహకులతో ఉన్న సంబంధాల గురించి తెలుసు కునేందుకు విదేశీ నిఘా సంస్థల సహకారం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దేశవ్యాప్తంగా నాలుగు కీలక ప్రాంతాల్లో ఒకేసారి దాడులు జరపాలని నిందితులు ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. ఇందుకోసం ఐ20, ఎకోస్పోర్ట్‌తో పాటు మరో రెండు పాత కార్లను కూడా సిద్ధం చేయాలని వారు ప్లాన్ చేసినట్లు సమాచారం. ఇందులో ఐ20 కారులోనే ఎర్రకోట వద్ద పేలుడు జరగ్గా.. ఎకోస్పోర్ట్ కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మిగతా రెండు కార్ల కోసం అన్వేషణ కొనసాగుతోంది. ఇకపోతే ఈ ప్లాన్‌ను అమలుచేసేందుకు 8 మందిని సిద్ధం చేసినట్లు ఆ డైరీల సమాచారంతో అధికారులు గుర్తించారు. ఒక్కో ప్రాంతానికి ఇద్దరు చొప్పున వెళ్లి పేలుళ్లు జరపాలని వీరు పన్నాగం పన్నినట్లు దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి. ఈ ఎనిమిది మందిలో ఉమర్, ముజమ్మిల్‌తో పాటు డాక్టర్ అదిల్, డాక్టర్ షాహీన్ కూడా ఉన్నట్లు తెలిపాయి. దిల్లీ పేలుడు ఘటన పై దర్యాప్తు చేపట్టిన అధికారులు హరియాణాలోని ఫరీదాబాద్‌లో గల అల్–ఫలా యూనివర్సిటీని జల్లెడ పడుతున్నారు. ఇక్కడి మెడికల్ కాలేజీలోని బాయ్స్ హాస్టల్ ఉండే 17వ నంబరు భవనం వీరి ఉగ్ర కార్యకలాపాలకు కేంద్రంగా ఉన్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. దీన్నిబట్టి చూస్తే వీరు దాడులకు పక్కా ప్రణాళిక రచించినట్లు దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. ఇజ్రాయిల్ తదితర ప్రాంతాల్లో కూడా ఇప్పటికే పెద్ద ఎత్తున మారణహోమం జరిగింది. ఇప్పుడు భారత్‌లో వారు ఆడిన ఆటలు సాగకపోవడం వల్లనే ఈ దాడులకు తెగిస్తున్నారు. కాశ్మీర్‌లో ప్రశాంత వాతావరణం రాకుండా చేశారు. ఇప్పుడు దేశంలో కూడా అలాగే చేయాలనుకుంటున్నారు. ఇలాంటి కుట్రదారులను ముందుగా రాజకీయాలకు అతీతంగా ఎదుర్కోవాలి.

# టార్గెట్ డిసెంబర్ 6

## 32 కార్లతో వరుస పేలుళ్ల కోసం రెడీ అయిన ముష్కరులు

### దర్యాప్తులో వెల్లడవుతున్న కుట్ర

**న్యూఢిల్లీ, నవంబర్ 13:** దేశ రాజధాని ఢిల్లీ నగరంలోని ఎర్రకోట వద్ద జరిగిన కారు పేలుడు ఘటన దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ పేలుడు కేవలం ఒక చిన్న సంఘటన కాదని, దీని వెనుక దేశ వ్యాప్తంగా భారీ ఉగ్ర దాడులకు ప్రణాళిక వేసినట్లు భద్రతా ఏజెన్సీలు గుర్తించాయి. ఈ కుట్రలో వైట్‌కాలర్ ఉగ్రవాదులు పాల్గొన్నట్లు దర్యాప్తు సంస్థలు పేర్కొన్నాయి. భారీ ఉగ్రదాడి చేసేందుకు.. పేలుడు పదార్థాలు నింపిన 32 కార్లను సిద్ధం చేసేందుకు అనుమానిత ఉగ్రవాదులు ప్లాన్ చేసినట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు వెల్లడించాయి. డిసెంబర్ 6న దాడులకు పాల్పడాలని ఉగ్రవాదులు భావించారని విచారణలు తేలింది. అందుకోసమే ఈ 32 కార్లను కూడా సిద్ధం చేసుకున్నారని దర్యాప్తులో తేలింది. ఈ 32 కార్లతో ఢిల్లీతో సహా దేశంలోని పలు నగరాల్లో ఏకకాలంలో దాడుల కోసం ఉపయోగించాలని అనుమానిత ఉగ్రవాదులు భావించినట్లు అధికారులు గుర్తించారు. నిందితులు దాడుల కోసం ఐ20, ఎకోస్పోర్ట్ వంటి కార్లను ఎంపిక చేసుకుని.. వాటిని పేలుడు పదార్థాలను నింపేందుకు వీలుగా మాడిఫై చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. సీరియల్ పేలుళ్లకు పాల్పడాలన్నదే వారి ప్రధాన ఉద్దేశమని భద్రతా ఏజెన్సీల దర్యాప్తులో తేలింది. ఈ కేసులో ఇప్పటి వరకు నాలుగు కార్లను గుర్తించారు. ఇవన్నీ పాత కార్లుగా తేలాయి. దాడుల కోసం పాత కార్లను ఉగ్రవాదులు కొనుగోలు చేసినట్లు అధికారులు గుర్తించారు. ఇప్పటికే బ్రెజ్జా, స్విఫ్ట్, ఎకోస్పోర్ట్ వంటి కార్లను పోలీసులు గుర్తించారు. బ్రెజ్జా కారు హర్యానాలోని ఫరీదాబాద్( ఈజీసతిటజీశిజీట)లోని అల్–ఫలాహ్ స్కూల్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ సెంటర్ క్యాంపస్‌లో కనుగొనబడింది. అలానే ఎకోస్పోర్ట్ కారు బుధవారం రాత్రి హర్యానాలోని ఫరీదాబాద్‌లో కనుగొనబడింది. మరోవైపు ఈ 32 కార్ల ద్వారా నాలుగు వేర్వేరు లొకేషన్లలో దాడులకు వినియోగించాలని మొత్తం ఎనిమిది మంది అనుమానిత ఉగ్రవాదులు ప్రణాళిక వేసినట్లు ఇంటెలిజెన్స్ అధికారులు వెల్లడించారు. ఈ దాడుల కోసం అవసరం అయ్యే పేలుడు పదార్థాల కొనుగోలుకు వైట్‌కాలర్ డాక్టర్లు నిధులు సమకూర్చారని పేర్కొన్నారు. నిందితులు సుమారు రూ. 26 లక్షల నిధిని సేకరించినట్లు సమాచారం. ఈ నిధులను పోగు చేసిన అనుమానితుల్లో డాక్టర్ ముజమ్మిల్ గన్నై, డాక్టర్ అదీల్ అహ్మద్ రాథర్, డాక్టర్ షహీన్ సయ్యిద్, డాక్టర్ ఉమర్ నబీ ఉన్నారని అధికారులు గుర్తించారు. ఈ నిధులను ఉగ్ర కార్యకలాపాలను నిర్వహించేందుకు ప్రధానంగా డాక్టర్ ఉమర్ నబీ ఉపయోగించినట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. ఉన్నత విద్యావంతులు, వైట్‌కాలర్ ఉద్యోగులు ఉగ్ర కుట్రలో భాగం కావడాన్ని కేంద్ర ప్రభుత్వం, దర్యాప్తు సంస్థలు తీవ్రంగా పరిగణిస్తున్నాయి.



# పేలుడు ఘటనలో 13కు చేరిన మృతుల సంఖ్య

## చికిత్స పొందుతూ మరొకరు మృతి



**న్యూఢిల్లీ, నవంబర్13 :** దేశ రాజధాని ఢిల్లీలో పేలుడు ఘటనలో మృతుల సంఖ్య పెరిగింది. లోక్‌నాయక్ జయప్రకాష్ నారాయణ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరో వ్యక్తి మరణించారు. దీంతో పేలుడు ఘటనలో మరణించిన వారి సంఖ్య 13కి పెరిగింది. సోమవారం సాయంత్రం ఢిల్లీలోని చారిత్రక కట్టడం ఎర్రకోట సమీపంలో భారీ పేలుడు సంభవించిన విషయం తెలిసిందే. సాయంత్రం 7 గంటల సమయంలో భారీ శబ్దంతో పేలుడు జరిగింది. ఈ ఘటనలో అక్కడికక్కడే తొమ్మిది మంది మరణించారు. మరో 20 మంది క్షతగాత్రులను చికిత్స నిమిత్తం లోక్‌నాయక్ జయప్రకాష్ నారాయణ్ తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మరుసటి రోజు ముగ్గురు ప్రాణాలు కోల్పోగా.. ఇప్పుడు మరో వ్యక్తి మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. మిగతావారికి ఆసుపత్రిలో చికిత్స కొనసాగుతోంది.

# ఢిల్లీలో మరోమారు పేలుడు శబ్దం

## ఉలిక్కిపడ్డ మహిపాల్‌పూర్ ప్రాంత ప్రజలు

### బస్సు టైర్ పేలినట్లు అధికారుల గుర్తింపు

**న్యూఢిల్లీ, నవంబర్ 13:** ఢిల్లీలో పేలుడు ఘటనతో దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఈ ఘటనతో ఢిల్లీ వాసులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. భారీ కుట్రకు ఉగ్రవాదులు ప్లాన్ చేశారని తేలడంతో నగర వాసులు భయంతో వణికిపోతున్నారు. ఈ క్రమంలో ఎలాంటి పేలుడు శబ్దం వినిపించినా ఉలిక్కి పడుతున్నారు. తాజాగా ఢిల్లీలో తాజాగా భారీ శబ్దం కలకలం రేపింది. గురువారం ఉదయం ఢిల్లీలోని మహిపాల్‌పూర్ ప్రాంతంలో రాడిసన్ హోటల్ సమీపంలో పెద్ద శబ్దం రావడంతో స్థానికులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. మరోసారి పేలుడు జరిగిందని ఆందోళన చెందారు. అయితే, అది పేలుడు కాదని అధికారులు తేల్చారు. ఆ శబ్దం బస్సు టైర్ పేలడం వల్ల వచ్చిందిగా తేల్చారు. ఢిల్లీ అగ్నిమాపక అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. 'మహిపాల్‌పూర్ ప్రాంతంలో రాడిసన్ హోటల్ సమీపంలో భారీ శబ్దం వచ్చిందంటూ అగ్నిమాపక శాఖకు ఉదయం 9:18 గంటలకు ఫోన్ కాల్ వచ్చింది. అప్రమత్తమైన అధికారులు, సిబ్బంది హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. అయితే, ఆ శబ్దం టైరు పేలడం వల్ల వచ్చింది. పేలుడు కాదు' అని తెలిపారు. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

# మూడో కారు కోసం దర్యాప్తు ముమ్మరం

## ఎరుపు రంగు ఫోర్డ్ ఎకోస్పోర్ట్ కారు స్వాధీనం

### కారు నడిపిన వ్యక్తి ఫహీమ్ అరెస్ట్

**న్యూఢిల్లీ, నవంబర్ 13:** ఢిల్లీ పేలుడు కేసులో తాజాగా మరో అరెస్ట్ చోటు చేసుకుంది. పేలుడు కేసులో ప్రధాన అనుమానితుడైన డాక్టర్ ఉమర్ ఉన్ నబీకి సంబంధం ఉన్నట్లు అనుమానిస్తున్న డీఎల్10సీకే0458 అనే ఎరుపు రంగు ఫోర్డ్ ఎకోస్పోర్ట్ కారును పోలీసులు స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. హర్యానాలోని ఖండవలి గ్రామంలో బుధవారం కనుగొన్నారు. అయితే, ఆ కారును అక్కడ పార్క్ చేసిన వ్యక్తిని ఫరీదాబాద్ పోలీసులు తాజాగా అరెస్ట్ చేశారు. అతడిని ఫహీమ్‌గా గుర్తించారు. ఈ మేరకు అతడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు నిఘా వర్గాల ద్వారా తెలిసింది. మరోవైపు ఎర్రకోట వద్ద పేలుడుతో సంబంధం ఉన్న మూడో కారు కోసం దర్యాప్తు సంస్థలు వేట కొనసాగిస్తున్నాయి. సోమవారం సాయంత్రం తెలుపు రంగు హుందయ్ ఐ20 కారుతో డాక్టర్ ఉమర్ నబీ ఆత్మాహుతి దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. ఉగ్రకుట్ర కోసం మూడు కార్లు వాడినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ మేరకు ఎరుపు రంగు ఫోర్డ్ ఎకోస్పోర్ట్ కారును ఫరీదాబాద్‌లో గుర్తించిన విషయం తెలిసిందే. ఇప్పుడు మూడో కారు మారుతీ బ్రీజా కోసం పోలీసులు అన్వేషిస్తున్నారు. ఆ కారు ఆచూకీ చిక్కడం లేదు. నిందితులు ఆ మూడో కారును తప్పించుకోవడం కోసం వాడాలని భావించి ఉంటారని అధికారులు అనుమానిస్తున్నారు. దర్యాప్తు సంస్థలకు చెందిన బృందాలు ఆ కారు కోసం వేట కొనసాగిస్తున్నాయి. మారుతీ బ్రీజా కారును గుర్తించేందుకు ఢిల్లీ, ఎన్సీఆర్ ప్రాంతంతో పాటు సమీప రాష్ట్రాల్లోనూ పోలీసులు వెతుకుతున్నారు.

# ఐదు రాష్ట్రాల్లో ఎన్ఐఏ సోదాలు

## అల్‌ఖైదాతో సంబంధం ఉన్న బంగ్లాదేశీయుల గుర్తింపు

**న్యూఢిల్లీ, నవంబర్ 13:** జాతీయ దర్యాప్తు సంస్థ గురువారం ఐదు రాష్ట్రాల్లో దాడులు నిర్వహించింది. అల్ ఖైదా గుజరాత్ ఉగ్రవాద కుట్రలో అక్రమ బంగ్లాదేశ్ వలసదారుల ప్రమేయం ఉన్నట్లుగా అనుమానిస్తున్నారు. ఐదు రాష్ట్రాల్లోని దాదాపు పది చోట్ల ఎన్ఐఏ తనిఖీలు నిర్వహించింది. పశ్చిమ బెంగాల్, త్రిపుర, మేఘాలయ, హర్యానా, గుజరాత్‌లలో అనుమానితులు, వారి సహచరులకు సంబంధించిన స్థలాల్లో ఎన్ఐఏ బృందాలు సోదాలు చేసినట్లుగా ఎన్ఐఏ ప్రతినిధి ఒకరు తెలిపారు. ఈ కేసు 2023లో నమోదైంది. నలుగురు బంగ్లాదేశ్ జాతీయులు మొహమ్మద్ సోజిబ్ మియాన్, మున్నా ఖలీద్ అన్సారీ, అజ్రుల్ ఇస్లాం, అబ్దుల్ లతీఫ్ పేర్లు ఇందులో ఉన్నాయి. నిందితులు ఫేక్ ఐడీలను ఉపయోగించి బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా భారత్‌లోకి ప్రవేశించారు. వారికి నిషేధిత అల్ ఖైదా ఉగ్రవాద సంస్థతో సంబంధం కలిగి ఉన్నట్లుగా గుర్తించారు. బంగ్లాదేశ్‌లోని అల్–ఖైదా కార్యకర్తలకు నిధులు సేకరించడం, బదిలీ చేసినట్లుగా తేలింది. ముస్లిం యువతను ఉగ్రవాదం వైపు ప్రోత్సహిస్తున్నట్లు గుర్తించారు. ఎన్ఐఏ నవంబర్ 10, 2023న అహ్మదాబాద్‌లోని ప్రత్యేక కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసింది. గతంలో మహారాష్ట్ర యాంటీ–టెర్రరిజం స్క్వాడ్ నిషేధిత ఉగ్రవాద సంస్థలు అల్–ఖైదా, భారత ఉపఖండంలోని అల్–ఖైదాతో సంబంధాలున్నాయని ఆరోపిస్తూ పుణెలికు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌ను అరెస్టు చేసింది. ఏటీఎస్ థానేకు చెందిన ఓ ఉపాధ్యాయుడిని ప్రశ్నించింది. అక్టోబర్ 27న ఏటీఎస్ 37 ఏళ్ల జుబైర్ హంగర్గేకర్‌ను అరెస్టు చేసింది. అతను నిషేధిత సంస్థలతో సంబంధం కలిగి ఉన్నాడని, రాడికలైజేషన్ కార్యకలాపాల్లో పాల్గొన్నాడని ఆరోపణలున్నాయి. దర్యాప్తులో ఏటీఎస్ అతని పాత్రతో పాటు పాకిస్తానీ కాంటాక్ట్ నంబర్‌ను గుర్తించారు.





# 2047కి ప్రపంచంలోనే అగ్రస్థానంలో భారతదేశం



మొదటి పేజీ తరువాయి

అమలు చేస్తున్నామని, దేశంలోని నాలుగు నగరాలకు విజన్ తయారు చేయాలని కేంద్రం నిర్దేశించిందని చంద్రబాబు చెప్పారు. విశాఖ ఎకనామిక్ రీజియన్ సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ వ్యాఖ్యలు చేశారు. ముంబై, వారణాసి, సూరత్, విశాఖల అభివృద్ధికి ఈ సరికొత్త విజన్ అమలు చేయాలని కేంద్రం నిర్ణయించిందని చంద్రబాబు అన్నారు.అక్షర క్రమంలో, అభివృద్ధి పోటీలో ఏపీనే ఎప్పుడూ ముందుంటుందని చంద్రబాబు ఈ సందర్భంగా అన్నారు. 'సాగర తీరాన ఉన్న విశాఖ నగరం దేశంలోనే అత్యంత సుందరమైన ప్రాంతం. గత పాలకులు రాష్ట్రాన్ని.. దాని అభివృద్ధిని సర్వనాశనం చేశారు. అందుకే కూటమిగా ప్రజల మద్దతుతో పునర్నిర్మాణం చేస్తున్నాం. రూ.2.66 లక్షల కోట్ల ఎంఓయూలు సీఐఐ పార్టనర్షిప్ సమ్మిట్ కంటే ముందే చేశాం. 17 నెలల్లోనే రాష్ట్రానికికి 20 లక్షల కోట్ల పెట్టుబడులు తేగలుగుతున్నాం.' అని చంద్రబాబు అన్నారు. 'గూగుల్ డేటా సెంటర్ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడులతో వస్తోంది. అనకాపల్లిలో దాదాపు రూ.1 లక్ష కోట్లతో స్టీల్ లాంట్ రాబోతోంది. 9 జిల్లాలతో ఏర్పాటు చేస్తున్న విశాఖ ఎకనామిక్ రీజియన్ భవిష్యత్ ఆర్థిక శక్తిగా ఏపీని నిర్దేశిరచే ఓ మోడల్. ఈ ఎకనామిక్ రీజన్ సీఈఓ గా.. ఇండస్ట్రీ సెక్రెటరీ యువరాజు వ్యవహరిస్తారు. విశాఖను గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ డెస్టినేషన్, సుస్థిర అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దుతున్నాం. విశాఖ ఎకనామిక్ రీజియన్ అథారిటీకి చైర్మన్ హోదాలో నేనే స్వయంగా అభివృద్ధిని పర్యవేక్షిస్తాను.' అని చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో రూ. 2.66 లక్షల కోట్ల ఎంఓయూలు సీఐఐ భాగస్వామ్య సదస్సు కంటే ముందే చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. 9 జిల్లాలతో ఏర్పాటు చేస్తున్న విశాఖ ఎకనామిక్ రీజియన్ భవిష్యత్ ఆర్థిక శక్తిగా.. ఏపీని నిర్దేశిరచే ఓ మోడల్ కానుందన్నారు.విశాఖ ఎకనామిక్ రీజియన్ డెవలప్‌మెంట్ డాక్యుమెంట్‌ను ముఖ్యమంత్రి , నీతిఆయోగ్ సీఈఓ సుబ్రహ్మణ్యం విడుదల చేశారు. 17 నెలల్లోనే రాష్ట్రానికి రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు తేగలుగుతున్నామని పేర్కొన్నారు. విశాఖను గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ డెస్టినేషన్, సుస్థిర అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. విశాఖపట్నం ఇండస్ట్రియల్ రీజియన్ మాస్టర్ ఎ÷-లాన్-2040కు రూపకల్పన చేశామని, తూర్పుతీరంలో వీఈఆర్ దేశ ఆర్థిక ప్రగతికి గేట్వగా పనిచేస్తుందని తేల్చిచెప్పారు. విశాఖ ఎకనామిక్ రీజియన్ అథారిటీకి చైర్మన్ హోదాలో తానే స్వయంగా నెలకోసారి అభివృద్ధిని సమీక్షిస్తానని తెలిపారు.

## సీఐఐ సదస్సుకు విశాఖ ముస్తాబు

### 14,15 తేదీల్లో రెండ్రోజులు పాటు సదస్సు

**విశాఖపట్నం :** విశాఖలో రెండురోజుల పాటు జరిగే సీఐఐ భాగస్వామ్య సదస్సు కోసం సముద్రతీర నగరం విశాఖపట్టణం అందంగా ముస్తాబయ్యింది.14,15 తేదీల్లో సిఐఐ సదస్సు జరుగనుండగా... ఇందు కోసం ప్రభుత్వ యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ సదస్సును రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పటికే విశాఖకు చేరుకుని పలు కంపెనీల ప్రతినిధులతో చర్చలు జరుపుతున్నారు. సీఐఐ సదస్సుకు ముందే వివిధ కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలను కుదుర్చుకుంటోంది. ఈ ఒప్పందాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. విశాఖపట్నం సీఐఐ పార్టనర్ షిప్ కన్నా ముందే సమ్మిట్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తైవాన్ కంపెనీలతో రెండు కీలక అవగాహన ఒప్పందాలు కుదుర్చుకోనుందని సీఎం తెలిపారు. ఈ ఒప్పందాల ద్వారా రాష్ట్ర పారిశ్రామికవృద్ధి మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 400 కోట్ల రూపాయిలతో కుప్పంలో 470 ఎకరాల్లో పరిశ్రమ ఏర్పాటు చేస్తుందని.. దీని వలన 50 వేలమందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు రానున్నాయని తెలిపారు. మిజోలి ఇండియా జెవి, మిజోలి యూఎస్ఏ, క్రియేటివ్ సెన్సోర్ (తైవాన్), సినేస్టి టెక్నాలజీలు 23 జిడబ్ల్యూహెచ్ ఫ్రికర్సర్ ఫ్రి సింగిల్ క్రిస్టర్ క్యాతోడ్ యాక్టివ్ మెటీరియల్, సాలిడ్ స్టేట్ ఎలక్ట్రోలైట్ మ్యానిఫ్యాక్చరింగ్ ఫేసిలిటిని ఓర్వకల్లు, కర్నూలులో రూ.18 వేల కోట్లతో ఏర్పాటు చేయనుంది. వీటివల్ల 2 వేల ప్రత్యక్ష ఉద్యోగాలు రానున్నాయన్నారు. ఈ అవగాహన ఒప్పందాలు స్వర్ణాంధ్రా విజన్ 2047 సాధించడంలో కీలక భూమిక పోషిస్తాయని... వికాసిత్ భారత్ వైపు నడిపిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ట్వీట్ చేశారు. తైవాన్ కంపెనీల పెట్టుబడులకు ఏపీ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని సీఎం చంద్రబాబు అన్నారు. పెట్టుబడులు, పరిశ్రమలకు అత్యంత అనుకూలంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. పెట్టుబడుల సదస్సులో భాగంగా విశాఖకు వచ్చిన తైవాన్ బృందం సీఎంతో భేటీ అయింది. తైపీ ఎకనామిక్ అండ్ కల్చర్ సెంటర్ ప్రతినిధి, రాయబారి ముమిన్ చెన్ నేతృత్వంలోని బృందం చంద్రబాబును కలిసింది. వివిధ రంగాల్లో వచ్చే ప్రాజెక్టులకు అనుకూలంగా ఏపీలో పారిశ్రామిక కారిడార్లను తీర్చిదిద్దుతున్నామని తైవాన్ బృందానికి సీఎం తెలిపారు. నైపుణ్యం ఉన్న మానవ వనరులు, ప్రపంచస్థాయి ప్రమాణాలతో మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. తైవాన్ కంపెనీలు ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్లు, గ్రీన్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ వాహనాల తయారీ, ఈవీ బ్యాటరీ తదితర రంగాల్లో ఏపీతో కలిసి పని చేయాలని సీఎం తైవాన్ కంపెనీలను ఆహ్వానించారు. ఇండో-తైవాన్ ఇండస్ట్రియల్ పార్కును కుప్పంలో ఏర్పాటు చేసేందుకు ఆసక్తిగా ఉన్నట్టు తైవాన్ ప్రతినిధి బృందం తెలిపింది. అలీజియన్స్ గ్రూప్ రూ.400 కోట్ల వ్యయంతో ఈ పారిశ్రామిక పార్కు ఏర్పాటు చేసేందుకు సిద్ధమని సీఎంకు వెల్లడించింది.

### రెన్యూ పవర్ రూ. 82 వేల కోట్లు పెట్టుబడులు

### సీఎం చంద్రబాబు సమక్షంలో ఒప్పందం

భాగస్వామ్య సదస్సు కంటే ముందుగానే రాష్ట్ర ప్రభుత్వం భారీ ఎత్తున ఎంఓయూలు కుదుర్చుకుంటోంది. గత ప్రభుత్వంలో రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన పరిశ్రమలు తిరిగి ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు సంసిద్ధత వ్యక్తం చేస్తున్నాయి. మంత్రి లోకేష్ ప్రకటించినట్లు ఇంధన రంగంలో రీన్యూ పవర్ సంస్థ భారీ పెట్టుబడి పెట్టేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగా విశాఖలో ఏపీ ప్రభుత్వంతో రీన్యూ పవర్ గురువారం ఒప్పందం చేసుకుంది. రూ. 82 వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ సమక్షంలో రీన్యూ పవర్ సంస్థ ఎంఓయూలు కుదుర్చుకుంది. ఈడీబీతో రూ.60 వేల కోట్ల విలువైన నాలుగు ఎంఓయూలను రీన్యూ పవర్ సంస్థ ప్రతినిధులు కుదుర్చుకున్నారు. ఇవి కాకుండా గతంలోనే రూ. 22 వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు రీన్యూ పవర్ ముందుకు వచ్చింది. పునరుత్పాదక శక్తి, సోలార్ తయారీ, బ్యాటరీ స్టోరేజ్, పంప్డ్ హైడ్రో, గ్రీన్ అమ్మోనియా రంగాల్లో రీన్యూ పవర్ సంస్థ పెట్టుబడులు పెడుతోంది. ఒప్పందంలో భాగంగా 6 జీడబ్ల్యూ పీవీ ఇంగోట్-వేఫర్ ఎ÷-లాంట్, 2 జీడబ్ల్యూ పంప్డ్ హైడ్రో ప్రాజెక్ట్, 300 కేటీపీఏ గ్రీన్ అమ్మోనియా సౌకర్యం, విండ్, సోలార్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ వంటి వాటిల్లో 5 జీడబ్ల్యూ హైబ్రిడ్ ప్రాజెక్టులను రీన్యూ పవర్ ఏర్పాటు చేయనుంది. తాజా ఎంఓయూల ద్వారా 10 వేలకు పైగా ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ, ఉపాధికి అవకాశం లభించనుంది. ఇప్పటికే దేశంలోని అతిపెద్ద హైబ్రిడ్ పునరుత్పాదక శక్తి ప్రాజెక్టును అనంతపురం జిల్లాలో ఏర్పాటు చేసేందుకు రీన్యూ పవర్ అంగీకారం తెలిపింది. గత ప్రభుత్వంలో రాష్ట్రం వీడి వెళ్లిన కంపెనీలు తిరిగి భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టడానికి సిద్ధంగా ఉన్నాయని మంత్రి లోకేష్ ట్వీట్ చేసిన విషయం తెలిసిందే. లోకేష్ ట్వీట్ చేసిన ప్రకటనపై విశాఖలో సీఐఐ సమ్మిట్‌కు ముందు రీన్యూ పవర్‌తో రాష్ట్ర ప్రభుత్వానికి ఒప్పందం కుదిరింది.

## అటవీశాఖ భూముల ఆక్రమణ

మొదటి పేజీ తరువాయి

ఆధారాలను విడుదల చేశారు. ఈస్ట్ ఘాట్స్ పరిధిలోని రక్షిత అటవీ భూముల్లో సుమారు 76.74 ఎకరాల భూకబ్జా జరిగినట్లు అందులో పేర్కొన్నారు. ఈ భూములు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబానికి సంబంధించినవని పవన్ కళ్యాణ్ తన 'ఎక్స్' ఖాతా పోస్టులో తెలిపారు. ఈ ఘటనపై పవన్ కళ్యాణ్ సమగ్ర నివేదికను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సమర్పించారు. రక్షిత అటవీ ప్రాంతంలో అక్రమ నిర్మాణాలు జరగడం చట్టవిరుద్ధమని పేర్కొంటూ దానిపై దర్యాప్తు అవసరమని సూచించారు. ఇకపోతే అడవి మధ్యలో ఉన్న భూమి అటవీశాఖ మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబానికి వారసత్వంగా ఎలా వచ్చిందని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ప్రశ్నించారు. భూమి ఎప్పుడు చేతులు మారిందో తెలుసుకోవాలని, దీనిలో ఎవరి పాత్ర ఎంతనే దానిపై నివేదికలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. పుంగనూరు నియోజకవర్గం మంగళంపేటలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి, ఆయన కుటుంబ సభ్యుల చేతిలోని 104 ఎకరాల అటవీ భూములపై పవన్‌కల్యాణ్ అటవీశాఖ ఉన్నతాధికారులతో చర్చించారు. మంగళంపేటలో సర్వే నంబర్లు 295, 296లో అసలు భూమి విస్తీర్ణం ఎంత, అది కాలానుగుణంగా ఎలా పెరిగిందనేది కీలకమైన అంశం. సర్వే నంబర్లు సబ్ డివిజన్ చేసి అటవీ భూములను ప్రణాళిక ప్రకారం కలిపేసుకున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. ఇదంతా ఎలా జరిగిందనే అంశంపై దృష్టి పెట్టాలన్నారు. రక్షిత అటవీ భూముల్లో ఆస్తులు కబ్జా చేసి ఎస్టేట్‌లు నిర్మించిన వాళ్లు ఎంతటి వారైనా ఉపేక్షించకుండా చట్ట ప్రకారం ముందుకెళ్లాలి. భూములు ఆక్రమించిన వారి వివరాలు అటవీశాఖ వెబ్‌సైట్‌లో పెట్టాలి. వారిపై కేసులు ఏ స్థితిలో ఉన్నాయనే వివరాలు ప్రజలకు తెలియాలన్నారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో పాటు ఆయన కుమారుడు మిథున్‌రెడ్డి 2024 ఎన్నికల్లో అటవీ భూములపై అఫిడవిట్‌లో తప్పుడు సమాచారం అందించారన్న విషయం నా దృష్టికి వచ్చింది. ఈ అంశాన్ని కూడా పరిగణనలోకి తీసుకోండి. భూ రిజిస్ట్రేషన్ రికార్డుల ప్రకారం 40.80 ఎకరాలు వారి ఆధీనంలో ఉంటే.. వెబ్‌ల్యాండ్‌లోకి వచ్చే సరికి 77.54 ఎకరాలుగా చూపారు. ఒకేసారి ఎందుకు ఇంత పెరిగిందన్నది పరిశీలించాలన్నారు. మంగళంపేట అటవీ భూముల ఆక్రమణపై విజిలెన్స్ నివేదిక ఎంతో కీలకం. పెద్దిరెడ్డి కుటుంబం ఆక్రమించిన భూముల పూర్తి వివరాలు అందులో ఉన్నాయి. వాటిని ప్రాతిపదికగా తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.



### ఏనుగుల సంచారంపై ముందస్తు హెచ్చరికలు

### అటవీ అధికారులకు డిప్యూటి సీఎం సూచన

ఏనుగుల సంచారంపై ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. అటవీ ప్రాంతాలను ఆనుకొని ఉన్న గ్రామాలలోకి ఏనుగులు ప్రవేశించే పరిస్థితులు ఉత్పన్నమయ్యే అవకాశాలు ఉన్నప్పుడు ముందస్తు హెచ్చరికలు చేయాలన్నారు. ఈ ప్రక్రియను మరింత పెంచాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. కుప్పం మండలంలోని వెంకటేశ్వరపురం గ్రామంలో కిట్టయ్య అనే వ్యక్తి ఏనుగు దాడిలో మరణించిన ఘటనపై పవన్ కళ్యాణ్ స్పందించారు. ఈ ఘటనపై పీసీసీఎఫ్, సంబంధిత అధికారులతో గురువారం ఉదయం డిప్యూటీ సీఎం చర్చించారు. కిట్టయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆ కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సాయాన్ని సత్వరమే అందించాలని ఆదేశాలు జారీ చేశారు. తమిళనాడు అటవీ ప్రాంతం వైపు నుంచి వచ్చిన ఏనుగు మూలంగా ఈ ఘటన చోటు చేసుకుందని, అక్కడ కూడా సదరు ఏనుగు మూలంగా మరణాలు సంభవించాయని పవన్‌కు అటవీ శాఖ అధికారులు వివరించారు. మన రాష్ట్ర అటవీ ప్రాంతంలోకి వస్తోందని ట్రాక్ చేసిన వెంటనే సమీప గ్రామాల వారికి ముందుగానే తెలియచేశామని చెప్పారు. దీనిపై పవన్ కళ్యాణ్ స్పందిస్తూ.. ముందస్తు హెచ్చరికలను మరింత విస్తృతం చేయాలన్నారు. గ్రామాలవారీగా నూ, రైతులతోనూ సోషల్ మీడియా గ్రూప్స్ ఏర్పాటు చేసి వాటికి టెక్ట్స్ మెసేజ్‌లతో పాటు, వాయిస్ మెసేజ్‌లు కూడా పంపిస్తే సమాచారం తొందరగా చేరుతుందని అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచనలు చేశారు.

## మీ కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం అద్భుతం

### చంద్రబాబుపై జగన్ సెటైర్లు

'క్రెడిట్ చోరీ స్కీం' అద్భుతంగా నడుస్తోందంటూ ఎద్దేవా

వైసీపీ హయాంలో కట్టిన ఇళ్ల క్రెడిట్ కొట్టేస్తున్నారని విమర్శ

ఇతరుల కష్టాన్ని చెప్పుకునేవాడు నాటకాల రాయుడు

పచ్చి అబద్ధాలతో ప్రచారం చేసుకోవడం హేయమన్న జగన్



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య 'క్రెడిట్' వార్ తీవ్రస్థాయికి చేరింది. రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ఇరు పక్షాలు పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు విజయవంతంగా "క్రెడిట్ చోరీ స్కీం" నడుపుతున్నారంటూ సోషల్ మీడియా వేదికగా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పేదల ఇళ్ల నిర్మాణం విషయంలో ప్రభుత్వం వాస్తవాలను పక్కనపెట్టి, తమ ఘనతగా ప్రచారం చేసుకుంటోందని జగన్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ లో ఓ సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. "చంద్రబాబు గారూ.. మీ కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో విజయవంతంగా నడుస్తున్న 'క్రెడిట్ చోరీ స్కీం' చాలా బాగుంది. ఇతరుల కష్టాన్ని తన గొప్పతనంగా చెప్పుకునేవాడు నాయకుడు కాదు. నాటకాల రాయుడు అంటారు" అంటూ తీవ్ర పదజాలంతో విరుచుకుపడ్డారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో మంజూరు చేసి, నిర్మాణం ప్రారంభించిన ఇళ్లనే ఇప్పుడు తామే కట్టేశామంటూ కూటమి ప్రభుత్వం ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని జగన్ విమర్శించారు. "గత 18 నెలల్లో పేదలకు ఒక్క గజం స్థలం సేకరించలేదు, ఒక్క సెంటు స్థలం ఇవ్వలేదు, ఒక్క రూపాయి ఖర్చు చేయలేదు. గత ప్రభుత్వంలో ఇచ్చిన స్థలాల్లో, మేం శాంక్షన్ చేయించిన ఇళ్లనే పట్టుకుని 'అన్నీ మేమే కట్టేశాం' అని పచ్చి అబద్ధాలు చెప్తున్నారు. ఈ క్రెడిట్ చోరీ హేయంగా ఉంది" అని జగన్ తన పోస్టులో పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రారంభించామని చెబుతున్న 3,00,092 ఇళ్లలో ఒక్క ఇంటి పట్టా కూడా ప్రస్తుత ప్రభుత్వం ఇవ్వలేదని జగన్ స్పష్టం చేశారు. "ఆ ఇళ్లలో 1,40,010 ఇళ్లు మా హయాంలోనే పూర్తయ్యే దశలో ఉన్నాయి. మరో 87,380 ఇళ్లు స్లాబ్ లెవల్ వరకు, 66,845 ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నవి కూడా మా హయాంలో మొదలైనవే. ఇవి కాకుండా అక్టోబర్ 12, 2023న ఒకేరోజు 7,43,396 ఇళ్ల గృహప్రవేశాలతో మా ప్రభుత్వం చరిత్ర సృష్టించింది" అని జగన్ గుర్తుచేశారు. తమ హయాంలో 31.19 లక్షల ఇళ్ల పట్టాలిచ్చి, 21.75 లక్షల ఇళ్లు శాంక్షన్ చేశామని జగన్ తెలిపారు. మిగిలిన 10 లక్షల ఇళ్ల స్థలాల్లో నిర్మాణాలు చేపట్టాల్సింది పోయి, ఆ ఖాళీ స్థలాలను లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. "ఒకరి కష్టాన్ని, ఒకరి ఐడియాను మీదిగా చెప్పుకోవడంలో, చివరికి పేదల ఇళ్ల స్థలాలను లాక్కోవడంలో మీకు మీరే సాటి" అంటూ విమర్శించారు. తన పోస్టుకు చ%జతీవసఱ్‌జష్ట్రశీతీదీఱఎబ% అనే హ్యాష్‌ట్యాగ్‌ను జోడించి చంద్రబాబుపై తన పోరాటాన్ని సోషల్ మీడియాలో ఉద్ధృతం చేశారు.

## అటవీ భూముల ఆక్రమణ వ్యవహారం

### రుజువు చేయాలని ఎంపీ మిథున్ సవాల్



**చిత్తూరు :** అటవీభూముల ఆరోపణలపై ఎంపి మిథున్ రెడ్డి స్పందించారు. విషయమై ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎంపీ మిథున్ రెడ్డి కౌంటర్ అటాక్ ఇచ్చారు. తాజాగా ఆయన పలు విషయాలలో పవన్ కళ్యాణ్ ను పేర్కొంటూ 'ఎక్స్' లో పోస్ట్ చేశారు. పవన్ కళ్యాణ్ ఆరోపణలపై ఆయన తీవ్రంగా స్పందించారు. మిథున్ రెడ్డి ఈ పోస్టులో పవన్ కళ్యాణ్‌ను నేరుగా సవాల్ విసిరారు. ఆయన చేసిన పోస్ట్ లో.. పవన్ కళ్యాణ్ ను పేర్కొంటూ.. మీరు ఆరోపణలు చేసి తర్వాత వెనక్కి తగ్గడంలో నిపుణులు. ఇదే పని మీరు ఎర్రచందనం విషయంలో కూడా చేశారు. ఇప్పుడు మీరు హెలికాప్టర్ నుంచి చూపించిన భూమి మా చట్టబద్ధమైన సొత్తు. మేము ఆ భూమిని 2000 సంవత్సరంలో చట్టబద్ధంగా కొనుగోలు చేశాం అని మిథున్ రెడ్డి తెలిపారు. అలాగే, మీరు చేసిన ఆరోపణలు నిరూపించండి. ఆధారాలు ఉంటే బయటపెట్టండి. లేకపోతే ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేయవద్దని ఆయన హెచ్చరించారు.

## బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం

### ఆర్టీసికి 400 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం

**అమరావతి :** సూపర్ సిక్స్‌లో భాగంగా స్త్రీ శక్తి పథకాన్ని గత ఆగస్టు నెల నుంచి ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి మహిళకూ ఉచిత ఆర్టీసీ ప్రయాణ సౌకర్యం కల్పిస్తూ ఆర్థిక భరోసాను కల్పిస్తోంది. ఈ మేరకు ఆగస్టు 15 నుంచి అక్టోబర్ వరకూ ఈ పథకానికైన ఖర్చును ఏపీఎస్ ఆర్టీసీకి చెల్లిస్తూ కూటమి సర్కార్ ఆదేశాలు జారీ చేసింది. మహిళల జీరో ఫేర్ టికెట్ల ఖర్చుకు సంబంధించిన రూ.400 కోట్ల అదనపు నిధులు విడుదల చేసింది చంద్రబాబు సర్కార్. రెండున్నర నెలల్లో మహిళలకు టికెట్లు జారీ చేసిన మొత్తాన్ని ఆర్టీసీకి చెల్లించింది. తదుపరి చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ ఎండీకి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. మేరకు రవాణాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేశారు. స్త్రీశక్తి పథకం కోసం ఆర్టీసీకి నిధులు విడుదల చేయడంపై ఆర్టీసీ ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. ఈ మేరకు సీఎం చంద్రబాబుకు ఆర్టీసీ ఎన్ఎంయూఏ, అలాగే ఆర్టీసీ కార్మిక పరిషత్ నేతలు కృతజ్ఞతలు తెలిపారు.

# కలెక్టర్ చొరవతో CSR సమ్మిట్‌లో స్టాల్ ఏర్పాటు

● CSR సమ్మిట్ వేదికగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉత్పత్తుల ప్రదర్శన



**హైదరాబాద్ నవంబర్13( సమయం న్యూస్). :** హైదరాబాద్‌లోని శిల్ప కళా వేదిక , శిల్పారామంలో జరుగుతున్న భారత్ సమ్మిట్‌లో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా సమైక్య ఆధ్వర్యంలో గిరిజన మహిళలు, ఎస్‌హెచ్‌జీ గ్రూప్ మహిళలు మరియు ఎంఎస్‌ఎంఈ యూనిట్లు తయారు చేసిన అటవీ ఉత్పత్తులు, పిండివంటలు, హస్తకళా వస్తువులు, ఫుడ్ క్రాఫ్ట్స్ వంటి ఉత్పత్తులకు సందర్శకులు విశేష ఆదరణ చూపుతున్నారని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ తెలిపారు.జిల్లాలోని మహిళలు రూపొందించిన ఇప్పపువ్వు లడ్డులు, బర్ఫీ, టీ పొడి, పొంగర్ పచ్చళ్ళు, కరక్కాయ పొడి వంటి ఉత్పత్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని ఆయన తెలిపారు. సమ్మిట్‌లో పాల్గొన్న ప్రముఖులు, సినీ ప్రముఖులు కూడా స్టాల్‌ను సందర్శించి మహిళల ఉత్పత్తులను ప్రశంసించారు.

ఇలాంటి కార్యక్రమాలు గిరిజన మహిళల ఆర్థికాభివృద్ధికి దోహదపడుతున్నాయని కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమాన్ని డీఆర్‌డీఏ ఏపీఎం ప్రసాదరెడ్డి సమన్వయం చేయడం జరిగింది.

# ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేసుకోవాలి

-మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్





**మద్దూరు మున్సిపల్(మం)నవంబర్,13(సమయం న్యూస్) :** మద్దూరు మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి రేణివాట్ల,రాళ్లబై లో గురువారం మార్నింగ్ వాక్ లో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల దగ్గరికి కి స్వయంగా మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ వెళ్ళి త్వరితగతిన మీ యొక్క ఇండ్లను త్వరగా పూర్తి చేసుకోగలరని వారికి తెలియజేయడం జరిగింది. ఇట్టి శానిటేషన్ ఇన్స్పెక్టర్లు, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# సర్కారు కార్యాలయాలకు సౌర వెలుగులు

● సోలార్ మోడల్ గ్రామంగా నంచర్ల ఎంపిక



**మహామదాబాద్ నవంబర్13( సమయం న్యూస్). :** సౌర విద్యుత్తును ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఈ నేప థ్యంలో వినియోగం అధికంగా ఉండే ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్తు సమ స్యలు తలెత్తకుండా.. పర్యావరణానికి హాని జరగకుండా.. బిల్లుల భారం నుంచి విముక్తి కలిగేలా.. సౌర విద్యు త్తును వినియోగంలోకి తెచ్చేందుకు కేంద్రం 'పీఎం సూర్యఘర్ ముఫ్తీ బిజిలీ యోజన'ను అమలులోకి తెచ్చింది. ఈ మేరకు జిల్లాకు ఒక గ్రామాన్ని మోడల్ గ్రామంగా ఎంపిక చేసి పథకం అమలు చేస్తారు. ఈ క్రమంలో మహబూబ్ నగర్ జిల్లాలో మహమ్మదాబాద్ మండలం లోని నంచర్ల గ్రామం ను ఎంపిక చేశారు. కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాల మేరకు ఎంపిక కేంద్ర ప్రభుత్వ మార్గదర్శ కాల ప్రకారం 5 వేల కంటే ఎక్కువ జనాభా కలిగిన గ్రామాల్లో అధిక సౌర విద్యు చ్ఛక్తి కలిగిన ఒక గ్రామాన్ని మోడల్ గ్రామంగా ఎంపిక చేస్తారు. జిల్లా మొత్తంలో 16 గ్రామాల్లో 5 వేల కంటే ఎక్కువ జనాభా ఉంది. ఆరు నెలల కిందట జిల్లాస్థాయి కమిటీ ఈ గ్రామాల మధ్యపోటీ నిర్వహించింది. ఇందులో నంచర్ల అత్యధిక సౌర విద్యుచ్ఛక్తి కలిగిన గ్రామంగా నిలిచింది. దీంతో నంచర్ల మోడల్ గ్రామంగా ఎంపికైనట్లు అధికారులు ప్రకటించారు.

**తగ్గనున్న బిల్లుల భారం..** ఈ పథకం కింద గ్రామం లోని ప్రతి ప్రభుత్వ కార్యాలయ భవనంపై కేంద్ర ప్రభుత్వ నిధులతో సౌర విద్యుత్తు ప్లాంట్లు నిర్మిస్తారు. దీంతో కార్యా లయాలకు బిల్లుల భారం తగ్గడంతో పాటు అంతరాయం లేని సరఫరా జరుగుతుంది. ప్రభుత్వ కార్యాలయాలపై సౌర పలకల ఏర్పాటుకు అనువైన భవనాల గుర్తింపు, పరి మాణాలు తదితర అంశాలపై అధికారులు పూర్తిస్థాయిలో సర్వే చేపట్టి సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) తయారు చేసి ప్రభుత్వానికి నివేదిస్తారు. త్వరలోనే ఈ ప్రక్రియ ప్రారంభించనున్నట్లు రెడ్కో' మేనేజర్ కె.మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.

# ఓల్డ్ నేరెడ్‌మేట్ లో డ్రైనేజ్ మరమ్మత్తులు సత్వరమే పూర్తి చేయాలి.

● కార్పొరేటర్ శ్రవణ్

**మల్కాజిగిరి నవంబర్13( సమయం న్యూస్). :** ఈ రోజు మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ ఓల్డ్ నేరెడ్‌మేట్ లో రోడ్ల పైన డ్రైనేజీ లీకేజీ కు సంబంధించి మూడు గుళ్ళు దేవాలయ కమిటీ మరియు స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వాటర్ వర్క్స్ డి. జి. ఎం రాజు గారితో మాట్లాడి మరమ్మత్తులు చెప్పట్టడం జరిగింది.ఈ సందర్భంగా శ్రవణ్ ఓల్డ్ నేరెడ్‌మేట్ లో పలు చోట్ల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేశామని మరిన్ని పనులకు ప్రతిపాదనలు పంపామని అన్నారు.వాటర్ వర్క్స్ అధికారులు నిధులు వెంటనే మంజూరు చేయ్యాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో వాటర్ వర్క్స్ సూపెర్వైసోర్ నాగార్జున, నందు యాదవ్, మురళి గౌడ్, మాధవ్ యాదవ్, సాయి, రవి తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతపై "షీ" టీమ్ ప్రత్యేక ఫోకస్

- "షీ" టీమ్ ను ఆశ్రయిస్తే మహిళలు సురక్షితం
- విద్యార్థులకు అవగాహన సదస్సు
- పరిగి సబ్ డివిజన్ "షీ" టీం ఇంచార్జ్ నర్సింహులు






**పూడూర్ మండలం, నవంబర్ 13 (సమయం న్యూస్)**
సోషల్ మీడియా, ఫోన్ మెసేజ్ లు, వాట్సప్, ఫేస్ బుక్, ఇంస్టా గ్రామ్, వంటి ద్వారా ఇబ్బంది కల్గించినట్లయితే ఏమాత్రం వెనకడుగు వెయ్యకుండా "షీ" టీమ్ కు ఫిర్యాదు చేయాలని పరిగి సబ్ డివిజన్ "షీ" టీమ్ ఇంచార్జ్ నర్సిములు తెలిపారు. గురువారం పూడూర్ మండలం లోని చెంగ్యముల్ పోలిస్ స్టేషన్ పరిధిలోని మంచన్ పల్లి జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో వికారాబాద్ జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, పరిగి డిఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు పరిగి సబ్ డివిజన్ "షీ" టీమ్ ఇంచార్జ్ నర్సింహులు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిగి సబ్ డివిజన్ "షీ" టీమ్ ఇంచార్జ్ మాట్లాడుతూ మహిళలు బాలికలకు అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ శాఖ ద్వారా ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్లు 100, 181 ను సంప్రదించాలని అన్నారు. మొబైల్ వాడకం దారులు అనుకొని పరిస్థితులలో సైబర్ క్రైమ్ లో మోసపోయినట్లు గుర్తించిన వెంబడి టోల్ ఫ్రీ నెంబర్ 1930కు తగిన సమాచారాన్ని ఇవ్వాలన్నారు. అదేవిదంగా మహిళలపై జరుగుతున్న నేరాలు, నిర్భయ చట్టం, పోక్సో చట్టం గురించి, సీసీ కెమెరాలు, బాల్య వివాహాలు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, కమ్యూనిటీ పోలీసింగ్ మానవ అక్రమ రవాణా తోపాటు మద్యపాన నిషేధం అంతే కాకుండా మహిళలు బాలికలు టి-సేఫ్ యాప్ ను ప్లే స్టోర్ ద్వారా యాక్టివేట్ చేసుకోవాలని తెలిపారు. "షీ" టీమ్ బృందం పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాలు, బస్టాండ్, రైల్వేస్టేషన్,హాస్పిటల్ , చౌరస్తా, దేవాలయాలు, సూపర్ మార్కెట్, కూరగాయల మార్కెట్ వంటి ప్రాంతాలలో నిఘా పెడతారని చెప్పారు. ఎవరైనా భద్రతపరంగా ఇబ్బందులకు గురైన "షీ" టీమ్ కు ఫిర్యాదు చేసినట్లు ప్రకటించకుండానే మీ సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. ముఖ్యంగా యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్స్ యాక్ట్, రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ సేఫ్టీ, తదితర అంశాలను గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ హెడ్మస్టర్ కృష్ణమా చారి, ఉపాధ్యాయులు తో పాటు "షీ" టీమ్ సభ్యులు బి సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా బాలికల అడ్వెంచర్ క్యాంప్‌కు కలెక్టర్ పి.ప్రావీణ్య అభినందన

● ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థినుల వ్యక్తిత్వ వికాసానికి దోహదం



**పుల్కల్ నవంబర్13( సమయం న్యూస్). :** సంగారె డ్డి జిల్లా ,పుల్కల్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థినులు, సంగారెడ్డి మండలం లోని మంజీరా పర్యాటక కేంద్రంలో నిర్వహించిన ఒక రోజు అడ్వెంచర్ హంట్ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొ న్నారు. ప్రకృతి సోయగాల మధ్య విద్యార్థినులు గుడారాలు వేసుకుని ఒక రోజు బస చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య స్వయంగా అడ్వెంచర్ క్యాంప్‌ను సందర్శించి విద్యార్థినులతో స్నేహపూర్వకంగా మాట్లాడారు. కలెక్టర్ మాట్లాడుతూ ....ఇలాంటి అడ్వెం చర్ కార్యక్రమాలు విద్యార్థుల్లో ధైర్యసాహసాలు, ఆత్మవి శ్వాసం, బృందస్ఫూర్తిని పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తాయి. జీవితంలో ఎన్నో సవాళ్లు ఎదురవుతాయి, వాటిని భయపడకుండా ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగాలి. ఈ తరహా అనుభవాలు మీ వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడతాయి అని విద్యార్థినులకు సూచించారు. అమ్మాయిలు, శక్తి, ధైర్యం, సాహసానికి పరిమితులు లేవు. నేటి సమాజంలో ఆడబిడ్డలు అంకితభావంతో ముందుకు సాగి, విద్య, ఉద్యోగం,వ్యాపారం వంటి ప్రతి రంగంలో ప్రతిభను నిరూపిస్తున్నారు. మహిళలు స్వయం ఉపాధి లేదా ఉద్యోగాల ద్వారా ఆర్థికంగా ఎదగడం దేశ అభివృద్ధికి కూడా దోహదం చేస్తుంది అని తెలిపారు. ప్రకృతి వాతావరణంలో నిర్వహించిన ఈ అడ్వెంచర్ హంట్ కార్యక్రమం విద్యార్థినుల్లో ఉత్సాహం, మానసిక ప్రశాంతత, సృజనాత్మకతను పెంచిందని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు దీపిక, ప్రతిభ , ఏం ఇ ఓ శంకర్ , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

# మానసిక వికలాంగత అభివృద్ధి కి పిల్లలకు సమాన అవకాశాలు కల్పించడం మనందరి బాధ్యత

● జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య.



**సంగారెడ్డి నవంబర్13( సమయం న్యూస్). :** మానసిక వికలాంగత తో బాధపడుతున్న పిల్లలు మన సమాజంలో అంతర్భాగం. వారికి సమాన అవకాశాలు కల్పించడం మనందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని హాస్టల్ గడ్డలో ఉన్న సహారా ప్రాథమిక పునరావాస కేంద్రం ) లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఆమె మాట్లాడారు ... ఇలాంటి సమగ్ర పునరావాస కేంద్రాలు ఏర్పాటు తో వికలాంగత పిల్లలకు ప్రయోజనం కలుగుతుంది అని అన్నారు . పిల్లల కోసం సంస్థ చేపడుతున్న ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ, బిహేవియర్ థెరపీ, ఆక్యుపేషనల్ థెరపీ వంటి సేవలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. సమాజంలోని అంచున ఉ న్న పిల్లలకు ప్రేమ, శ్రద్ధ, విద్య, ఆరోగ్యం అందించాలనే సంకల్పాన్ని బలపరుస్తూ సహారా కేంద్రం సేవలు వారి జీవితాలలో వెలుగులు నింపుతున్నాయి అని కలెక్టర్ అన్నారు. సహారా కేంద్రం ఆదర్శప్రాయంగా ఉంది అని అభిప్రాయపడ్డారు. సహారా సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రతిమా రెడ్డి, డైరెక్టర్ శంకర్లు కేంద్రం కార్యకలాపాలను కలెక్టర్ కు వివరించారు ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ ... త్వరలో ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లల కోసం ఇన్‌క్లూజివ్ స్కూల్ ప్రారం భించే ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని వారు వెల్లడిం చారు. సాధారణ విద్యార్థులు, ప్రత్యేక అవసరాలున్న పిల్లలు కలిసి చదివే విధంగా ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ పద్ధతిని అమలు చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం కేంద్రంలో 50 మందికి పైగా పిల్లలు వివిధ థెరపీలను పొందుతున్నారని తెలిపారు. ఇతర సేవలతో పాటు, సహారా సంస్థ ఒక ఇన్‌క్లూజివ్ ఆసుపత్రిని కూడా నిర్వహి స్తోంది. ఇక్కడ పిల్లలు, పెద్దలు అందరూ వైద్య, మానసిక, శారీరక పునరావాస సేవలు పొందుతున్నారు. అలాగే వికలా ంగుల నైపుణ్యాభివృద్ధి కోసం వృత్తి శిక్షణా కేంద్రం ద్వారా హస్తకళలు, కంప్యూటర్ నైపుణ్యాలు, చిన్న వ్యాపార శిక్షణ వంటి కోర్సులు అందిస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు, తల్లిదండ్రులు, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల సృజనాత్మకత వెలికితీయడమే యువజన ఉత్సవాల లక్ష్యం

● జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ నవంబర్ 13( సమయం న్యూస్).** : విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ, నైపుణ్యాలను వెలికితీయడానికి యువజన ఉత్సవాలు దోహదపడతాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి యువజన ఉత్సవాల ప్రారంభోత్సవంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ కు ఎన్‌సిసి విద్యార్థులు బ్యాండ్ మేళాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి, స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి మనిషి జీవితంలో యవ్వన దశ ఎంతో కీలకమైనదని, ఈ దశలో ఎటువంటి చెడు వ్యసనాలకు లోనుకాకుండా, జీవితంలో స్పష్టమైన లక్ష్యం పెట్టుకుని దానిని సాధించడానికి కృషి చేయాలన్నారు. స్వామి వివేకానంద వంటి మహనీయుల ఆలోచనలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. యువజన ఉత్సవాల ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, నాయకత్వ గుణాలు, బృందాత్మకత పెంపొందుతాయని తెలిపారు. గత ఏడాది రాష్ట్రస్థాయిలో నిర్మల్ జిల్లాకు రెండో స్థానం రావడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈసారి మరింత ప్రతిభ కనబరచి రాష్ట్ర, జాతీయ స్థాయిలో జిల్లాకు పేరు తెచ్చేలా విద్యార్థులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లా స్థాయి యువజన ఉత్సవాలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రతి విద్యార్థి పాల్గొనే అవకాశాన్ని కల్పించాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు విద్యార్థులను ఇలాంటి సృజనాత్మక కార్యక్రమాల్లో పాల్గొనేలా



ప్రోత్సహించాలని సూచించారు.

-పోటీలలో గెలవడం కంటే పాల్గొనడమే ముఖ్యం- అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్.. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్మాట్లాడుతూ, క్రీడలు, సాంస్కృతిక పోటీలలో గెలవడం కంటే పాల్గొనడమే ముఖ్యమైందని తెలిపారు. ఇలాంటి ఉత్సవాలు విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించడంలో, ఆత్మవిశ్వాసం పెంచడంలో దోహదపడతాయని అన్నారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా జాతీయ యువజన దినోత్సవాన్ని జరుపుకుంటామని, అదే స్ఫూర్తితో ఈ యువజన ఉత్సవాలను నిర్వహిస్తున్నామని వివరించారు. వివేకానంద భారత యువతకు ప్రేరణ. ఆయన చూపిన మార్గంలో నడిస్తే దేశం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు.

అనంతరం కలెక్టర్ వైజ్ఞానిక ప్రదర్శనలను ప్రారంభించి, విద్యార్థులు రూపొందించిన నమూనాలను పరిశీలించారు. విద్యార్థులు తమ ఆవిష్కరణలను కలెక్టర్, అదనపు కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ భోజన్న, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, డిపిఆర్ఓ విష్ణువర్ధన్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, పలు పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతిభావంతులైన క్రీడాకారులకు నెలవు

● మెదక్ జిల్లా అని అదనపు కలెక్టర్ నగేష్

**మెదక్ నవంబర్( సమయం న్యూస్).**:క్రీడాకారులకు ఫుట్బాల్ స్పోర్ట్స్ కిట్స్అందజేసిన దాత శ్రీ హర్ష సేవలను అభినందించిన అదనపు కలెక్టర్ నగేష్పాఠశాల క్రీడా సమాఖ్య మెదక్ జిల్లా ఆధ్వర్యంలో ఈనెల 14 నుండి 16వ తేదీ వరకు నల్లగొండలో జరగనున్న రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలలో పాల్గొననున్న 17 సంవత్సరాలలోపు బాలబాలికల ఉమ్మడి మెదక్ జిల్లా జట్టుకు ఫుట్బాల్ గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ నగేష్ అందించారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూప్రతిభావంతులైన క్రీడాకారులకు నెలవు మెదక్ జిల్లా అని ,క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్స్ అందజేసిన దాత ఇంటిగ్రేటెడ్ బిల్డింగ్ సర్వీసెస్ ఎం.డి హర్ష సేవా దృక్పథాన్ని కొనియాడారు. ఫుట్బాల్ క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి మన జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఫుట్‌బాల్ పట్ల మీకున్న మక్కువ మైదానాన్ని మరింత ఉత్తేజపరుస్తూనే ఉండనివ్వండి! చివరి నిమిషంలో



గెలిచిన గోల్‌తో ఉత్సాహంగా గడపాలని కోరుకుంటు న్నాను! ఈ సంవత్సరం ఆనందం, విజయం మరియు ప్రేమతో హ్యాట్రిక్ సాధించండి! అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా విద్యాధికారి విజయ, పాఠశాల క్రీడా సమాఖ్య కార్యనిర్వాహక కార్యదర్శి ఆర్ నాగరాజు. పీడీలు జి మాధవరెడ్డి, జట్టు కోచ్ స్వాతి పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కౌంటింగ్ కు సర్వం సన్నద్ధం

● జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్



**హైదరాబాద్ నవంబర్ 13( సమయం న్యూస్).** : జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కౌంటింగ్ కు సర్వం సన్నద్ధం చేశామని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ తెలిపారు. ఈ నెల 14 వ తేదీన ఎన్నిక కౌంటింగ్ నేపథ్యంలో గురువారం యూసఫ్ గూడ కోట్ల విజయ భాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలోనీ మీడియా సెంటర్ లో పాత్రికేయులకు కౌంటింగ్ ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి వివరించారు. నవంబర్ 14వ తేదీన ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభమవుతుందన్నారు. మొదట పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ చేస్తామన్నారు. నోటా తో కలిపి 59 మంది అభ్యర్థులు బరిలో ఉన్నందునఈసీఐ నుండి ప్రత్యేక అనుమతి తీసుకుని ఈ సారి 42 టేబుల్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గరిష్టంగా 10 రౌండ్ లు చేస్తారని చెప్పారు. కౌంటింగ్ ప్రక్రియను ఈసీఐ సాధారణ పరిశీలకులు , ఈసీఐ బృందం పరిశీలిస్తారని చెప్పారు. కౌంటింగ్ ప్రక్రియకు 186 మంది సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. వీరిలో కౌంటింగ్ సూపర్ వైజర్ లు, కౌంటింగ్ అసిస్టెంట్ లు, కౌంటింగ్ మైక్రో అబ్జర్వర్స్ ఉంటారని అన్నారు. స్క్రీన్ ద్వారా, యాప్ ద్వారా అప్డేట్ ఇస్తామని చెప్పారు. కౌంటింగ్ కేంద్రంలోకి అభ్యర్థులు, వారి ఏజెంట్లకు, కౌంటింగ్ ఏజెంట్ లకు మాత్రమే అనుమతి ఉంటుందని, ఇతరులకు ప్రవేశం ఉండదని జిల్లా ఎన్నికల అధికారి ఆర్ వి కర్ణన్ స్పష్టం చేశారు. జాయింట్ సిపి తఫ్సీర్ ఇక్బాల్ మాట్లాడుతూ.. రేపు కౌంటింగ్ కోసం ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అన్ని విభాగాల పోలీసు బృందాలు అందుబాటులో ఉంటాయని, రేపు కౌంటింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని పేర్కొన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో అదనపు కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, రిటర్నింగ్ అధికారి పి సాయిరాం, విజిలెన్స్ అదనపు ఎస్పీ నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# భూ సేకరణ సజావుగా జరిగేలా చర్యలు

● జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

● జాతీయ రహదారుల పెండింగ్ పరిహారం చెల్లించాలి

● సింగరేణి పెండింగ్ భూసేకరణ అంశం పై సంబంధిత

● అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్



**రామగిరి, నవంబర్-13( సమయం న్యూస్).**: భూ సేకరణ సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగిరి మండల తహసిల్దార్ కార్యాలయంలో సింగరేణి పెండింగ్ భూసేకరణ అంశం పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, బుధవారం పేట, రామయ్య పల్లి, ఆదివారం పేట గ్రామాలలో సింగరేణి సంస్థ అవసరమైన భూ సేకరణ సంబంధించి వివరాలు అందించారని, ఎస్.డి.సి, ఎంపిడిఓ, తహసిల్దార్, సింగరేణి సంస్థ అధికారులు సమన్వయంతో పని చేస్తూ సజావుగా భూ సేకరణ జరిగే విధంగా చూడాలని అన్నారు. రామగిరి మండలం లో జాతీయ రహదారికి సంబంధించి పెండింగ్ పరిహార చెల్లింపులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, రామగిరి తహసిల్దార్ సుమన్, ఎంపిడిఓ, ఎంపిఓ, సింగరేణి అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నవోదయ విద్యాలయం సందర్శించిన కలెక్టర్



**మహబూబ్ నగర్ నవంబర్13( సమయం న్యూస్).** : మహబూబ్‌నగర్ నగర్ జిల్లా కేంద్రంలో బండమీది పల్లి జవహర్ నవోదయ విద్యాలయంను గురువారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సందర్శించారు. విద్యాలయం లో ఉపాధ్యాయులు,సిబ్బంది ఎంత మంది పని చేస్తున్నారు వివరాలు తెలుసుకున్నారు. కిచెన్,డార్మిటరీస్ పరిశీలించారు. కిచెన్ లో మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి అక్కడే ఉన్న కూరగాయలు తాజాగా లేకపోవడం గమనించి ఎప్పటికప్పుడు తాజా కూరగాయలు తీసుకోవాలని ఆదేశించారు అక్కడినుండి ఆరవ తరగతి కి వెళ్ళి విద్యార్థులతో మాట్లా డి బోధన, అభ్యసన కృత్యాలు,సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా విద్యార్థి నిలు పాటలు పాడారు. బాలికలు పాడారు. ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యాల యంలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. టి.వి.,డబుల్ డెక్కర్ కాట్స్,పర్ని చర్,సి.సి. కెమెరాలు,సోలార్ ప్లేట్స్ ఏర్పాటు అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమ ంలో నవోదయ విద్యాలయ వైస్ ప్రిన్సిపాల్ జానకి రాములు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అందరూ ఆరోగ్యంగా ఉండాలి

● ఆరోగ్య పరిరక్షణ ప్రధానం... జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

● జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశాల మేరకు...

**జనగాం నవంబర్13( సమయం న్యూస్)** : జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కలెక్టరెట్ ఉద్యోగులకు, మీడియా వారికి గురువారం కలెక్టరెట్ లో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు కి విశేష ఆదరణ లభించింది ఈ కార్యక్రమాన్ని స్వయంగా కలెక్టర్ పర్యవేక్షణ చేయడం తో పాటు.... తాను కూడా రక్త పరీక్షలు చేసుకున్నారు అనంతరం ఎన్ని రకాల వైద్య సేవలను అందిస్తున్నారని పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. అన్నింటి కన్నా ముందు ఆరోగ్య పరిరక్షణ అనేది చాలా ముఖ్యమైనదని కానీ ఎవరికివారు వారి వారి దైనందిక కార్యకలాపాలలో బిజీ గా ఉండడం వలన కొంత మేరకు ఆరోగ్యం పైన దృష్టి పెట్టడానికి సమయం ఉండదన్నారు ఈ క్రమం లో... ఉద్యోగులకు, మీడియా వారికి ఒక స్పెషల్ డ్రైవ్ గా ఈ మెడికల్ క్యాంపు ని ఏర్పాటు చేయడం జరిగిందని... దీని ద్వారా ఒకే చోట అన్ని రకాల వైద్య సేవలు పొందుతారన్నారు ఉద్యోగుల సేవలను పొందడంతో పాటు వారి ఆరోగ్యం కూడా ప్రధానమైనదే అని భావించి ఈ మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసిన కలెక్టర్ కి ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారుఈ క్యాంపు నందు మొత్తం 242 మంది జనరల్ ఫిజిషియన్, గైనేకలజీ, చర్మ, గ్యాస్ట్రిక్, ఆర్థోపెడిక్, కంటి మొదలగు సమస్యలపై కన్సల్టేషన్స్ చేయించుకోవడం జరిగింది. వీరందరికి మొత్తం 755 వివిధ రకాల పరీక్షలు( బీపీ, షుగర్,లివర్ ఫంక్షన్, కిడ్నీ ఫంక్షన్, కంటి, ఆర్థో, మొదలగు) నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమలో డా కే మల్లిఖార్జున రావు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి, జనగామ జిల్లా, ప్రోగ్రాం అధికారులు అధికారులు, ఉద్యోగులు,వన్ మేడి హబ్ సిబ్బంది, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.


# మీ సేవలో స్లాట్ బుకింగ్ చేసుకున్న దివ్యాంగులు

● యుడిఐడి సదరం క్యాంపుకు హాజరుకావాలి.

**జనగాం నవంబర్13( సమయం న్యూస్)** : జనగాం జిల్లాలోని వివిధ రకాల వికలాంగులు కొత్త వారు, రెన్యూవల్ వారు మీ సేవ లో యూడిఐడి వెబ్సైట్ లో స్లాట్ బుకింగ్ చేసుకున్న వారు రసీదులో ఉన్న ఫోన్ నెంబర్ కు మెసేజ్ వచ్చిన తేదీలలో జనగామ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి లో ఏర్పాటు చేసిన సదరం శిబిరానికి హాజరుకావాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిణి వసంత కోరారు. ఈనెల 14వ తేదీ నుండి కొనసాగే ఈ శిబిరం14,17,19,20,21,25,26,27,28 వ తేదీలలో ఆర్థో, దృష్టి , వినికిడి లోపం,మానసిక, తలసేమియా, క్రానిక్ న్యూరాలజీ, సంబంధిత వికలాంగులకు డాక్టర్లచే క్యాంపులు నిర్వహించబడు తుందన్నారు. కొత్తవి 395 ఉండగా, రెన్యూవల్ 60 ఉన్నాయని మొత్తంగా 455 మందికి అవకాశం ఉన్నదన్నారు. యుడిఐడి సదరం స్లాట్ బుకింగ్ కు మీ సేవ లో రూ. 35 లు మాత్రమే చెల్లించాలని, సదరం సర్టిఫికెట్ లో 40 శాతం కన్నా తక్కువగా ఉండి రిజెక్ట్ అయిన వికలాంగులు మీ సేవలో యుడిఐడి వెబ్సైట్లో కొత్తగా నమోదు చేసుకునే అవకాశం ఉన్నదన్నారు. ఫోన్ కు మెసేజ్ వచ్చినవారు డాక్టర్ రిపోర్టులతో ఆధార్ కార్డు ఫోటో మీసేవ రసీదు తో జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో ఏర్పాటు చేసిన శిబిరానికి హాజరు కాగలరని తెలియజేశారు. ఇతర వివరాలకు సెల్ నెంబర్ 8008202287 ను సంప్రదించాలన్నారు

# కాలనీ వాసులకు నీటి సమస్య ఉండదు మున్సిపల్ కమిషనర్- శ్రీకాంత్





**మద్దూరు మున్సిపల్(మం)నవంబర్,13(సమయం న్యూస్)** : నారాయణపేట జిల్లా మద్దూరు మున్సిపాలిటీలోని అమర్ గడ్డ,ఎస్సి కాలనీ లోని పోలీసు స్టేషన్ దగ్గర ఉన్న గేట్ వాల్ ను గురువారం పరిశీలించి రిపేర్ చేయించినట్లు కమిషనర్ తెలిపారు. అనంతరం ఆయన కాలోని వాసులతో మాట్లాడుతూ ఒకటి లేదా రెండు రోజుల్లో నీటి సరఫరా చేయడం జరుగుతుందని అలాగే ఇక మీదట నీటి సమస్య ఉండదని మద్దూరు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ తెలిపారు.

# ఎల్ ఆర్ ఎస్ దరకాస్తులను వేగవంతంగా పూర్తి చేయండి

- నగరం లో అనధికారిక లే ఔట్ లను గుర్తించండి
- నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి
- టౌన్ ప్లానింగ్ అధికారులతో సమావేశం...



**వరంగల్ నవంబర్13( సమయం న్యూస్).** : పెండింగ్ లో ఉన్న ఎల్ ఆర్ ఎస్ దరకాస్తులను త్వరితంగా మంజూరు చేయాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగానగరం లో అనధికారిక లే ఔట్ లను గుర్తించాలని అన్నారు. గురువారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ కాన్ఫరెన్స్ హాలులో టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించిన అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని సమర్థవంతంగా చేపట్టుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ ఎల్ ఆర్ ఎస్ దరకాస్తుల పరిష్కారం పై మేయర్ సమీక్షిస్తూ పెండింగ్ లో ఉన్న ఎల్ ఆర్ ఎస్ కు చెందిన ఎల్ 1 లాగిన్ లో ఉన్న సుమారు 15 వేలు, ఎల్ 2 లాగిన్ లో 2 వేలు, దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఇరిగేషన్, రెవిన్యూ శాఖలతో లింక్ అయి ఉన్న దరఖాస్తులు కాకుండా మిగతా దరఖాస్తులు పరిష్కరించాలని అన్నారు. అనంతరం ఇరిగేషన్,రెవిన్యూ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి పెండింగ్ లో ఉన్న దరకాస్తుల ను త్వరితగతిన మంజూరు ఇవ్వాలని అన్నారు. బల్దియా కు సంబంధించిన సుమారు 11 వేల దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని నెల రోజు లోగా పరిష్కరించాలని అన్నారు.నగర పరిధిలో అనథరైజ్డ్ లే ఔట్ లను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా చైన్ మెన్ లు క్షేత్ర స్థాయిలో ప్రతిరోజు చైన్ మెన్ లతో సహా టౌన్ ప్లానింగ్ అధికారులు క్షేత్ర స్థాయి లో పర్యటించి గుర్తించి సమాచారం అందజేసి టి పి ఆర్ నోటీసులు అందజేసి తొలగింపు చేపట్టాలని మేయర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి రవీందర్ ఏ సి పి లు ఖలీల్ రజిత ప్రశాంత్ తో పాటు టి పి ఎస్ లు టి పి బి ఓ లు చైన్ మెన్ లు తదితరులు పాల్గొన్నారు.

# చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ చూపాలి

- జిల్లా కలెక్టర్ రాజర్షి షా




**ఆదిలాబాద్ నవంబర్13( సమయం న్యూస్) :** క్రీడా రంగంలో రాణించడం ద్వారా అనేక ఉపాధి అవకాశాలు దక్కించుకోవచ్చని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. గురువారం స్థానిక న్యూ హౌసింగ్ బోర్డులోని మహాత్మా జ్యోతి బాపులే పాఠశాల, కళాశాలలో జరిగిన క్రీడా వార్షిక ముగింపు వేడుకల్లో పాల్గొని, కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా ప్రతిభ చూపాలని సూచించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి క్రీడా విశ్వవిద్యాలయం ప్రారంభమవుతోందని, అదిలాబాద్, జాతర్ల, ఉట్నూర్‌లలో ఇప్పటికే క్రీడా పాఠశాలలు ఉన్నాయని గుర్తుచేశారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. క్రీడల్లో రాణించడం ద్వారా స్పోర్ట్స్ కోటా ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు పొందే అవకాశం ఉందని తెలిపారు. విద్యార్థులు తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకుని ఉన్నత లక్ష్యాల వైపు అడుగులు వేయాలని సూచించారు. అలాగే ఐఐటి, నీట్, జెఈఈ వంటి పోటీ పరీక్షల్లో రాణించేందుకు ప్రత్యేకంగా కోచింగ్ అందుబాటులో ఉందని తెలిపారు. అదనంగా, వసతి గృహాల్లో మెనూ, కాస్మోటిక్ చార్జీలను పెంచినట్టు కలెక్టర్ వివరించారు. వృద్ధులను ఓల్డ్ ఏజ్ హోమ్స్‌లో ఉంచకుండా గౌరవంగా చూసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. క్రీడల్లో ఓడిన విద్యార్థులు నిరుత్సాహపడకుండా, వచ్చే పోటీల్లో విజయానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం కలెక్టర్ క్రీడల్లో విజయం సాధించిన విద్యార్థులకు ట్రోఫీలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ శ్రీనివాస్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి గణేష్ జాదవ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# చిట్లపల్లి గ్రామములో వరి పంట స్థితిని పరిశీలించిన-ఏ ఓ శ్రీలత

- రైతులు పంట నమోదు ప్రక్రియను సమయానికి పూర్తి చేసుకోవలి
- నీటి వినియోగం వంటి అంశాలపై రైతులకు అవగాహన



**కొడంగల్ మండలం, నవంబర్,13(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా కొడంగల్ మండలంలోని చిట్లపల్లి గ్రామంలో ఈరోజు మండల వ్యవసాయ అధికారి శ్రీలత పంట పరిశీలన కార్యక్రమం సందర్భంగా వరి పంట స్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడి పంట వివరాలను తెలుసుకున్నారు. రైతులు పంట నమోదు ప్రక్రియను సమయానికి పూర్తి చేసుకోవాలని సూచించారు. పంట అభివృద్ధి, ఎరువుల వినియోగం, నీటి వినియోగం వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చిట్లపల్లి క్లస్టర్ ఏఈఓ ఇస్సాక్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు

# ప్రతి ఇంటి నుండి తడి పొడి చెత్త ను వేరుగా సేకరించండి

**వరంగల్ కార్పొరేషన్ నవంబర్13( సమయం న్యూస్).:** ప్రతి ఇంటి నుండి తడి పొడి చెత్త ను వేరుగా సేకరించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. శానిటేషన్ తనిఖీల్లో భాగం గా బల్దియా పరిధి 34 వ డివిజన్ శివ నగర్ లో కమిషనర్ ఆకస్మికంగా శానిటేషన్ తనిఖీ లతో పాటు పోతన నగర్ లో గల సెకండ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ ను పరిశీలించారుఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి స్వచ్ఛ ఆటో రూట్ ఆప్టిమైజేషన్ ప్రకారం తిరుగు తుందా? స్వచ్ఛ ఆటో పరిధి లో ఉండే 600 గృహాలకు 4 సిబ్బందిని నియమించి వారి విధులు నిర్వహించుకుం టూ స్వచ్ఛ ఆటో కు చెత్తను అందజేస్తున్నారా? లేదో చూసుకోవాలని ప్రజలు తడి పొడి చెత్త ను వేరు గా అందించేలా చూడాలని బిల్డింగ్ అనుమతులు మంజూరు చేసే క్రమం లో సెట్ బ్యాక్ నిబంధనలు పాటిస్తున్నారా లేదో పరిశీలించాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు.స్మార్ట్ గార్బేజి వర్నరబుల్ పాయింట్స్ లేకుండా ప్రతి ఇంటి నుండి చెత్త ను విధి గా సేకరించాలని కమిషనర్ అన్నారు. అనంతరం పోతన నగర్ లోగల సెకండ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ ను సందర్శించి స్వచ్ఛ ఆటోల పనితీరు కంటైనర్ ల పని విధానం ను అడిగి తెలుసుకొని కొత్త గా ఏర్పాటు చేయబోయే బయో కంపోస్ట్ షెడ్ ను కమిషనర్ పరిశీలించారు. ఈ కార్యక్రమం లో ఎం హెచ్ ఓ డా.రాజేష్ ఏ సిపి ఖలీల్ సానిటరీ సూపర్ వైజర్ గోల్కొండ శ్రీను ఏ ఈ హబీబ్ టిపిబిఓ అవినాష్ తదితరులు పాల్గొన్నారు.



# పేదవారి సొంటింటి కలను నేరెవెర్చేందుకు సింగిల్ బెడ్ రూమ్ ఇంటి నిర్మాణ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.

**సూర్యాపేట నవంబర్13( సమయం న్యూస్).:** హుజూర్నగర్ మున్సిపాలిటీ పరిధిలోని రామస్వామి గుట్ట వద్ద నిర్మిస్తున్న సింగిల్ బెడ్ రూమ్ ఇంటి నిర్మాణ పనులను గురువారం కలెక్టర్ పర్యవేక్షించారు. కలెక్టర్ ఇం దిరమ్మ కాలనీ మొత్తం తిరుగుతూ గృహాలను, రోడ్లను అలాగే నిర్మాణంలో ఉన్న నీటి సంపూ,సెప్టిక్ ట్యాంక్,హాస్పిటల్ పనులు అలాగే విద్యుత్ సరఫరా లాంటి తదితర పనులు పరిశీలించడమే గాకుండా వేగవంతంగా నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను కలెక్టర్ సందర్శించి విద్యార్థులతో మాట్లాడుతూ ఏటీసీ ద్వారా మంచి నైపుణ్యాలు నేర్చుకొని ఉపాధి కల్పన పొంది జీవితంలో స్థిరపడాలని ఆకాంక్షించారు. తదుపరి వేపలసింగారం పి ఏ సి ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రమును ఆకస్మికంగా తనిఖీ చేసి సీరియల్ రిజిస్టర్ ను పరిశీలించి ఎంతమంది ధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చారని అడగగా ఇప్పటి వరకు 14 మంది తెచ్చారని, తేమ శాతం 17 రాగానే ధాన్యం శుభ్రపర్చి కాంటా వేసి మిల్లులకు తరలిస్తున్నామని నిర్వాహకులు కలెక్టర్ కు వివరించారు. అనంతరం హుజూర్నగర్ ఆర్డీఓ కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ జిల్లాలో 338 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని రైతులకు ఇలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని మౌళిక వసతులు కల్పించామని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి మద్దతు ధరతో పాటు సన్నాలకు బోనస్ పొందాలని కోరారు.ఇప్పటి వరకు 25 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని వెంటనే ట్యాబు ఎంట్రీ చేసి 48 గంటల లోపు రైతుల అకౌంట్ లో డబ్బులు జమ అయ్యేలా చూస్తున్నామని తెలిపారు. హుజూ ర్నగర్ పట్టణంలో నేడు రామస్వామి గుట్ట వద్ద సింగిల్ బెడ్ రూమ్ ఇల్లులు మొత్తం 2160 మంజూరయ్యాయని బ్లాక్ కి 16 ఇండ్లు చొప్పున 135 బ్లాక్ లో నిర్మాణం చేపడు తున్నామని ఇప్పటికే 124 బ్లాక్ లలో 1984 ఇల్లులు పూర్తయ్యాయని, 11 బ్లాక్ లోని 176 ఇల్లులు స్లాబ్ పూర్తి అయి గోడల పనులు జరుగుతున్నాయని వాటిని త్వరగా పూర్తి చేస్తామని, సెప్టిక్ ట్యాంక్, రెండు నీటి సంపులు,సిసి రోడ్లు,డ్రైనేజీ పనులు పురోగతిలో ఉన్నాయని కలెక్టర్ వివరించారు. డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల, ఆర్ % బి అతిధి గృహం నిర్మాణ పనుల పురోగతి పై అధికా రులతో సమీక్ష నిర్వహించానని అన్నారు.జిల్లాలో భూ భారతి దరఖాస్తులు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని ప్రతి రోజు భూ భారతి, ధాన్యం కొనుగోలు పై అధికారు లతో సమీక్ష నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.ఆర్డీఓ శ్రీనివాసులు, హౌజింగ్ పిడి సిద్ధార్థ, ఎంపి డిఓ సుమంత్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, డి ఈ జంగయ్య, డి టి నాగేందర్, ఏ ఈ సాయి రాం రెడ్డి,వర్క్ ఇన్స్ పెక్టర్ అబ్దుల్లా, పి ఏ సి ఎస్ సి ఈ ఓ వీరబాబు, సెంటర్ ఇంచార్జి హరీష్ కలెక్టర్ వెంట ఉన్నారు.



# జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో జిల్లా పోలీసులు, సాయుధ పోలీసుల నాకాబందీ

- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్
- జిల్లా ప్రజల శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా నాకాబంది.
- నిషేధిత, ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే ఎలాంటి అక్రమ రవాణా జరగడానికి వీల్లేదు.

**నారాయణపేట, నవంబర్,13(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లా కర్ణాటక సరిహద్దులోని కృష్ణ బోర్డర్ చెక్ పోస్ట్ వద్ద జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఆధ్వర్యంలో నాకాబందీ చేపట్టబడింది.ఈ తనిఖీలలో ఇద్దరు డీఎస్పీలు, ఇద్దరు సీఐలు, 8 మంది ఎస్సైలు, మొత్తం 65 మంది పోలీసు అధికారులు, సిబ్బంది, పోలీసు జాగిలాలతో బుధవారం రాత్రి 10:00 గంటల నుండి అర్ధరాత్రి 3:30 గంటల వరకు కొనసాగిన తనిఖీల్లో 367 వాహనాలు తనిఖీ చేసి పరిశీలించడం జరిగింది.ఈ తనిఖీలలో భాగంగా పోలీసులు రెండు వరి ధాన్యంతో వస్తున్న లారీలు, ఒక ఇసుక లారీ, 200 లీటర్ల డీజిల్ ను పట్టుకొని స్వాధీనం చేసుకొని వారి పై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లా ఇతర రాష్ట్రాల సరిహద్దులు కలిగి ఉండడం వలన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంకు వచ్చే నిషేదించబడిన డ్రగ్స్, గంజాయి, గుట్కా, ఇసుక, అక్రమ మద్యం, ఇతర మాదక ద్రవ్యాలు పిడిఎస్ రైస్ వంటి ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టే ఏవైనా వస్తువుల అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక తనిఖీలు చేసినట్లు ఎస్పీ తెలియజేశారు. రాత్రి వేళల్లో అక్రమ వ్యాపారాలు, చట్ట విరుద్ధ కార్యకలాపాలను అరికట్టేందుకు మరియు దొంగతనాల నివారణకు, నిరంతరం తనిఖీలు కొనసాగిస్తున్నాము అని తెలిపారు. ఎవరు అక్రమ రవాణా లేదా చట్టానికి విరుద్ధంగా వ్యవహరించినా కఠిన చర్యలు తప్పవు అని ఎస్పీ హెచ్చరించారు. సరిహద్దు ప్రాంతాల్లో పహారా బలోపేతం చేయాలని పోలీసు అధికారులకు ఎస్పీ సూచించారు.ఈ తనిఖీల్లో అదనపు ఎస్పి ఎండీ రియాజ్ హూల్ హాక్, డిఎస్పీలు నల్లపు లింగయ్య, మహేష్,సీఐ లు రామ్ లాల్, రాజేందర్ రెడ్డి,ఎస్సై లు, పోలీసులు తది తరులు పాల్గొన్నారు.



# డార్క్ రూమ్ టెక్నీషియన్ ఎక్కడ..?



- ప్రైవేట్ ఆస్పత్రులలో కనిపించని పారామెడికల్ సిబ్బంది.
- చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న వైద్య ఆరోగ్యశాఖ.
- వారికి తోడుగా ప్రైవేట్ ఆస్పత్రి యజమాన్యం తీరు.

**నిజామాబాద్ ప్రతినిధి సమయం న్యూస్ నవంబర్13:** నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా పుట్టగొడుగుల వెలసిన ప్రైవేటు ఆసుపత్రులలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ తో అనుమతి పొందిన ఎక్స్రేరే టెక్నీషియన్లు( డార్క్ రూమ్ టెక్నీషియన్లు) కనిపించడం లేదు. సుమారు 4-5 వందల పైగా ప్రైవేట్ ఆస్పత్రులు కొనసాగుతున్నాయి. ఈ ఆస్పత్రులకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నుంచి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి. 24 గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని కాసులు కురిపించి జిల్లా వైద్య శాఖ అధికారుల నుంచి అనుమతి పొందుతున్నారు. కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటూ కనీసం మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా( ఎంసీఐ) అంతేకాకుండా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ పారామెడికల్ నుంచి గుర్తింపు పొందిన సర్టిఫికెట్స్ ప్రతి ఎక్స్రే టెక్నీషియన్ అనుమతి పొందాల్సి ఉంటుంది. కానీ జిల్లా ప్రైవేట్ ఆస్పత్రుల వైద్యులతో పాటు యాజమాన్యాలు ఆ నిబంధనలను తుంగలో తొక్కుతూ నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ కనీసం అనుభవం కానీ అర్హతగాని కలగని వారితో రోగులకు ఎక్స్రేలు తీయించి ఎలా వచ్చిన చూసేది తామేని ధిమాతో రోగులకు మోసం రోగులకు మోసం చేస్తూ డబ్బులు దండుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిజానికి ఎక్స్రే టెక్నీషియన్ గా అభ్యసించి జాతీయ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖతో ప్రతి ఎక్స్ రే టెక్నీషియన్ అనమతి పొందాల్సి ఉంటుంది. కానీ ఎక్స్రే టెక్నీషియన్ గా అనుమతి పొందిన వారికి అధికంగా జీతం ఇవ్వాల్సి ఉంటుందని ఎక్స్ రే ఎక్స్ రే టెక్నీషియన్ గా అనుభవం లేనప్పటికీ ఎంతో కొంత నెలసరి జీతం అందించి రోగులనుంచి డబ్బులు వసూళ్లకు పాల్పడమే వస్తువులకు పాల్పడడమే ప్రైవేట్ ఆస్పత్రి వైద్యులు యజమాన్యాలు లక్ష్యంగా ఎంచుకున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మెరుగైన వైద్య సేవలు అందుతాయని ఉద్దేశంతో వైద్యునికి నమ్మి ఆసుపత్రికి మెరుగైన వైద్య సేవలు కోసం వెళ్తే అక్కడ మాత్రం పూర్తిగా మోసం జరుగుతుందని రోగి బంధువులు రోగులు భావిస్తున్నారు. ముఖ్యంగా తమ వద్ద డిజిటల్ ఎక్స్రే టెక్నీషియన్ సేవలు అందుబాటులో ఉన్నాయని చెప్తూనే కనీసం అవగాహన కలగని వారిపట్ల రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సాధించి ప్రైవేట్ ఆస్పత్రుల్లో డూప్లికేట్ ఎక్స్రే టెక్నీషియన్ గా కొనసాగుతున్న వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని రోగి బంధువులు రోగులు డిమాండ్ చేస్తున్నారు. అంతేకాకుండా ఇంతటి మోసాలకు పాల్పడుతున్న స్వార్థ వైద్యులపాటు యజమానులపై చర్యలు చేపట్టి ప్రైవేట్ ఆస్పత్రి అనుమతి పొందిన వారిని తక్షణమే రద్దుచేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరుతున్నారు.

# స్వంత స్థలాలు లేని అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలి

- గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి.గౌతం తెలిపారు.







**వికారాబాద్,నవంబర్,13,సమయం న్యూస్) :** గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతి, డబుల్ బెడ్ రూమ్ ల కేటాయింపు తదితర అంశాలపై ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్ ఇంజనీయర్లు, విద్యుత్తు శాఖ అధికారులతో గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి. గౌతం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి. గౌతం మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమం ప్రతి ఒక్కరికి ఇళ్లు కలిగి ఉండడం ఆత్మ గౌరవానికి సంబంధించిన విషయమన్నారు. జిల్లాలో 12 వేల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయినప్పటికీ, లబ్ధిదారుల్లో గృహ నిర్మాణానికి ఖర్చు ఎక్కువ అవుతుందనే భయంతో పనులు మొదలు పెట్టడం లేదని తెలుపుతూ తక్కువ ఖర్చులో ఇంటి నిర్మాణం చేసుకునేలా అవగాహన కల్పించాలని ఆయన అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యి ఇల్లు నిర్మాణానికి స్తోమతలేని లబ్ధిదారులకు స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలని ఆయన సూచించారు. అదేవిధంగా ఇందిరమ్మ కమిటీలు ప్రత్యేక చొరవ తీసుకొని ఇళ్లు నిర్మించుకునేలా అధికారులు చొరవ చూపాలని ఆయన తెలిపారు. జిల్లాలో ఇప్పటికీ పూర్తయిన, నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ లను పూర్తిగా స్వంత స్థలం లేని అర్హులైన లబ్ధిదారులకు కేటాయించాలని ఆయన అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మా5పాడుతూ... జిల్లాలో ఇప్పటికీ ఇందిరమ్మ ఇళ్లు గ్రౌండింగ్ కాని వాటికి పనులు మొదలయ్యేలా అదిరే అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. మంజూరు అయిన ఇండ్లు నిర్మించుకోనట్లయితే ఇండ్లు రద్దు అవుతాయని ఆయన తెలిపారు. ఇండ్ల నిర్మాణం కోసం లబ్ధిదారులకు ఖర్చు తగ్గే విధంగా ఇటుకలు తయారు చేసే యాజమాన్యాలకు లాభార్జితంతో కాకుండా తక్కువ ధరకు లబ్ధిదారుని అందించాలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డీఆర్డిఓ శ్రీనివాస్, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ దశరథ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# నగరంలోని మక్కా మసీదు పక్కన ఖాళీ స్థలంలో చెక్కట్రాక్టర్లు దుర్గంధం దోమల విహారం

- నెలలోపు సమస్యకు పరిష్కరిస్తానని కమిషనర్ హామీ
- నాలుగు నెలలైనా చర్యలు శూన్యం
- మసీదులోని భక్తులు సమీప కొత్త బస్టాండ్ ప్రయాణికులు సతమతం
- మంత్రి జిల్లా కలెక్టర్ పారిశుధ్యం పై దృష్టి పెట్టాలి
- హాఫిజ్ మొహమ్మద్ జవ్వాద్ అహ్మద్








**ఖమ్మం , నవంబర్ 13 : ( సమయం న్యూస్ ) :** కొత్త బస్టాండ్ ఎదురుగా గల మక్కా మసీదు పక్కనే ప్రభుత్వ ఖాళీస్థలం చెత్తట్రాక్టర్లకు నిలయంగా మారింది. మసీదులోప్రార్థనలకు వచ్చేభక్తులు , బస్సులో ప్రయణించే ప్రయాణికులుదుర్గంధంతోపాటు దోమల విహారం వల్ల ఫీవర్ ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై గత నాలుగు నెలల క్రితమే ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు వినతిపత్రం సమర్పించిన నేపథ్యంలో ఒక నెలలోపు ఈ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చి , ఇప్పటికీ నాలుగు నెలలు గడిచిన ఈ పారిశుధ్య సమస్యను పరిష్కరించలేదనిఇమామె ఖతిబ్ మస్జిద్ ఎ జైన్, అవామే హింద్వెల్ఫేర్అండ్చారిటబుల్ ఫౌండేషన్ చైర్మన్ హాఫిజ్ మొహమ్మద్ జవ్వాద్ అహ్మద్ ఒక ప్రకటనలో విమర్శించారు. దీనివల్ల ప్రజలు అనారోగ్యానికి గురై మంచానా పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పవిత్ర ప్రదేశాలైన మసీదు, గుడి ,చర్చి, గురుద్వాంవంటి పవిత్ర ప్రదేశాలుశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరిది. ఖమ్మం నగరంపారిశుధ్యం సరిగ్గా లేకపోతే సీజన్ వ్యాధుల కు ఆహ్వానం పలికినట్లేనని పేర్కొన్నారు. జిల్లా మంత్రి , జిల్లా కలెక్టర్ , ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తోపాటు సంబంధిత డివిజన్ కార్పొరేటర్ ఈ పారిశుద్ధ్యపై దృష్టి సారించాలని , వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. మసీదుపక్కన ఉన్న ప్రభుత్వ కాలేజీ స్థలంలో మొక్కలు నాటాలని , అక్కడి నుండి చెత్త ట్రాక్టర్ల నుచెత్తను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యను పరిష్కరించనిహాహాపక్షంలో ఆందోళన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి



**పరిగి మున్సిపల్(మం) నవంబర్,13(సమయం న్యూస్) :** పరిగి పట్టణ కేంద్రంలోని పరిగి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మార్ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి అధికారులు, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టిఆర్ఆర్ మాట్లాడుతూ రైతులు ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారమే కొనుగోలు జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, దళారులను నమ్మి మోసపోవద్దని, రైతులందరూ తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించుకోవాలని, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను సద్వినియోగ చేసుకోవాలని కోరారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి



**పరిగి మున్సిపల్(మం) నవంబర్, 13 (సమయం న్యూస్):** వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని ప్రజా భవన్ (ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం)లో పరిగి మండలానికి చెందిన 42 మంది లబ్ధిదారులకు రూ.42,04,872 /- విలువైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను గురువారం పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో రోహింగ్యాలు స్లీపర్ సెల్స్ ల కదలికలు

- రోజురోజుకు పెరుగుతున్నా ఇస్లామిక్ ఉగ్రవాదం
- ముగ్గురు మంత్రులు జిల్లా కలెక్టర్ సీపీలు దీనిపై దృష్టి సారించాలి
- ఉక్కుపాదం మోపాలి
- కాంగ్రెస్ పార్టీకారణంగానే ఈ దుస్థితి
- బిజెపి జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు



**ఖమ్మం , నవంబర్ 13 : ( సమయం న్యూస్ ) :** ప్రశాంతవాతావరణ కు వేరుగాంచిన జిల్లా కేంద్రమైన ఖమ్మం నగరంలో గత రెండు మూడు సంవత్సరాల నుండిరోహింగ్యాలు, స్లీపర్ సేల్ ల కదలికలు ఉన్నాయని , రోజురోజుకు ఇస్లామిక్ ఉగ్రవాదం పెరుగు పోతుందని, కాంగ్రెస్ పార్టీ ముస్లింల పక్షపాత , ఆయామెతక వైఖరి ఈ దుస్థితికి కారణమని ఖమ్మం జిల్లా బిజెపి అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు తీవ్రంగా ఆరోపించారు. గురువారం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంమాట్లాడారు. ఈ రోహింగ్యాలు, స్లీపర్ సెల్ ల ఆచూకీ కోసం ఖమ్మం నగరంలోకార్టన్ సెర్చ్ తలపెట్టాలని డిమాండ్ చేశారు. గంజాయి , డ్రగ్స్ సరఫరా చేస్తున్న వీళ్లు ఆర్థికంగా బలపడుతున్నారని వీరిపై ఉక్కు పాదం మోపాలని కోరారు. చింతకాని మండలం కోడుమూరు గ్రామంలో మైనర్ బాలికను మత్తుమందు ఇచ్చి , లైంగిక దాడికి పాల్పడిన వారు రోహింగాలే నని ఆరోపించారు. ప్రశాంతమైన ఖమ్మంలో అలజడి రేపుతున్న ఈ రోహింగ్యాలవిషయంలో జిల్లాలోని ముగ్గురు మంత్రులు , జిల్లా కలెక్టర్ , ఖమ్మం పోలీస్ కమిషనర్ దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. గత పది సంవత్సరాల కాలం నుండి ముస్లింల పక్షపాత ధోరణిలో కాంగ్రెస్ పార్టీ , ఆ పార్టీ నాయకులు అనుసరిస్తున్న వైఖరి దేశ భద్రత కుముప్పు కలగజేస్తోందని విమర్శించారు. మాజీమంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ,పువ్వాడ అజయ్ ఖాన్ గా పిలిపించుకోవడం ఒక ఉదాహరణ ను గమనించాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బిజెపికార్యకర్త కుటుంబానికి రూ.10,000 ఆర్థిక సాయం

- పి జె ఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి

**జిన్నారం, నవంబర్ 13 (సమయం న్యూస్):** బిజెపి కార్యకర్తలకు ఎల్లవేళలో అందుబాటులో ఉంటూ వారిని ఆదుకుంటానని బొల్లారం బీజేపీ నాయకుడు పి జె ఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి అన్నారు. గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని ఖాజిపల్లి గ్రామానికి చెందిన బి.జె.పి. కార్యకర్త నర్సింగరావు ( 32) ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. గ్రామంలో విషాదం అలుముకుంది. నర్సింగరావు కుటుంబ పరిస్థితి, ముగ్గురు చిన్న పిల్లలు ఉన్న విషయం తెలుసుకున్న ఖాజీపల్లి బి.జె.పి. నాయకులు వెంటనే కే.జే.ఆర్ ఆనంద్ కృష్ణారెడ్డికి తెలియజేశారు. వెంటనే స్పందించిన ఆనంద్ కృష్ణారెడ్డి ఖాజిపల్లి గ్రామానికి చేరుకుని, నర్సింగరావు భౌతికకాయాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాధిత కుటుంబాన్ని ఓదార్చి, తక్షణ సాయంగా రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందించారు. అదేవిధంగా, నర్సింగరావు గారి ముగ్గురు చిన్నారుల విద్య కోసం భవిష్యత్తులో తనవంతు సాయం చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ బి.జె.పి. నాయకులు కార్యకర్తలు ఆయన చూపిన మానవతా దృక్పథానికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఐఎంఏ అధ్యక్షురాలిగా డాక్టర్ రెహనా



**ఖమ్మం , నవంబర్ 13: ( సమయం న్యూస్ ) :** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) అధ్యక్షురాలిగా ఖమ్మం నగరానికి చెందిన డాక్టర్ రెహనా నియమితులయ్యారు. ఈ సందర్భంగా గురువారం జమాఅతె ఇస్లామీ హింద్ సెంట్రల్ యూనిట్ మహిళా శాఖ బృందం కలిసి , మొక్క ను బహుకరించి , శుభాకాంక్షలు తెలియజేశారు. మీ అధ్యక్షతన ఐఎంఏ ఆధ్వర్యంలో సమాజానికి ఉపయోగపడే మరెన్నో మంచి కార్యక్రమాలని నిర్వహించాలని ఆకాంక్షించారు. జమాతే ఇస్లామీ హింద్ మహిళా శాఖ పూర్తి సహకారం అందిస్తుంది అన్నారు ఈ బృందంలో అధ్యక్షురాలు అస్ఫియ అన్జుమ్, ఉపాధ్యక్షురాలు షాజియా, సభ్యులు సుమయ్య తరుణ్ణం,హాజీర సదఫ్ పాల్గొన్నారు..

# వియత్నాంలో ఏఐ శిక్షణ ఇస్తున్న గీతం అధ్యాపకుడు

- వియెన్ డాంగ్ కళాశాలలో కృత్రిమ మేధస్సుపై రెండు వారాల కార్యశాల నిర్వహణ



**పటాన్ చెరు, నవంబర్ 13, (సమయం న్యూస్):** గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, హైదరాబాదులోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ నిరంజన్ అప్పస్వామి వియత్నాంలోని హెూచిమిన్ నగరంలో అంతర్జాతీయ విద్యా శిక్షణ కోసం వెళ్లారు. ఆయన నవంబర్ 10 నుంచి 22 వరకు వియెన్ డాంగ్ కళాశాలలో 'కృత్రిమ మేధస్సు (ఏఐ) బిల్డర్ బ్యూట్ క్యాంప్ %-% చేయడం ద్వారా నేర్చుకోండి, ఆలోచించడం ద్వారా నిర్మించండి' అనే ఆచరణాత్మక కార్యశాలను నిర్వహిస్తున్నారు. రెండు వారాల ఈ వర్క్ షాపులో చురుకైన అభ్యాసం ద్వారా విద్యార్థులను చైతన్యపరచడానికి, ప్రయోగాలు చేయడానికి, ఆవిష్కరణలను ప్రోత్సహించడం ద్వారా సిద్ధాంతాని (థియరీ)కి మించి నేర్చుకోవడానికి ఆయన సాయపడతున్నారు. కోడ్, సృజనాత్మకత ద్వారా తమ ఆలోచనలు ఎలా సజీవంగా వస్తాయో యువకులు గ్రహించినప్పుడు, వారిలో వెలుగును చూడడం ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకంగా ఉంటుందని డాక్టర్ నిరంజన్ అన్నారు. 'నిజమైన అభ్యాసం అనేది ఉత్సుకత, ధైర్యంతో కలిసినప్పుడు జరుగుతుంది. ప్రయత్నించడానికి, విఫలమవడానికి, మళ్లీ నేర్చుకోవడానికి ధైర్యాన్ని ఇస్తుంది. వియత్నాంలో నేను చూసిన ఉత్సాహం, వాతావరణం ఆ నమ్మకాన్ని పునరుద్ఘాటిస్తుంది' అని డాక్టర్ నిరంజన్ వ్యాఖ్యానించారు.

వియెన్ డాంగ్ కళాశాల ఆతిథ్యం, సహకారానికి ఆయన కృతజ్ఞతలు తెలుపుతూ, అర్థవంతమైన మార్పు కోసం, తదుపరి తరం ఏఐ ఆవిష్కర్తలను పెంపొందించడానికి ఎదురు చూస్తున్నట్టు తెలిపారు.దాదాపు 26 ఏళ్ల బోధనానుభవంతో, డాక్టర్ నిరంజన్ గతంలో వియెన్ డాంగ్ కళాశాలలో జావా, ఫ్లట్టర్ లలో ఆచరణాత్మక శిక్షణతో పాటు కృత్రిమ మేధస్సుపై ఆతిథ్య ఉపన్యాసాలు ఇచ్చారు. విద్యా భాగస్వామ్యాలను పెంపొందించడంలో, విద్యార్థుల నైపుణ్యాలను పెంచడంలో ఆయన నిరంతర ప్రయత్నాలు వియత్నాం విద్యా వ్యవస్థపై శాశ్వత ప్రభావాన్ని చూపుతాయనడంలో అతిశయోక్తి లేదు. అంతర్జాతీయ స్థాయిలో విద్యా బోధన, ప్రపంచ అభ్యాస కార్యక్రమాలలో డాక్టర్ నిరంజన్ చురుకుగా పాల్గొనడం వల్ల గీతం ఖ్యాతి పెరగడమే కాకుండా, సరిహద్దులకు అతీతంగా ఆవిష్కరణ, సహకార స్ఫూర్తిని కూడా బలోపేతం చేస్తుంది.

# పన్ను వసూళ్లు త్వరితగతిన పూర్తి చేయాలి

- బొల్లారం మున్సిపల్ కమిషనర్ బి కిషన్



**జిన్నారం, నవంబర్ 13 (సమయం న్యూస్):** బొల్లారం మున్సిపాలిటీలో ఆస్తిపన్ను వసూళ్లను త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ శ్రీ బి. కిషన్ అన్నారు. గురువారం ఆయన రెవెన్యూ సెక్షన్, వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన ఆస్తి పన్ను వసూళ్లలో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ సూచనల మేరకు పన్ను చెల్లింపుల్లో పరిశ్రమల యజమానులు ముందుకు వస్తున్నారు. గురువారం అమరా ల్యాబ్స్ తరపున శ్రీ శ్యాంసుందరరావు రూ. 1,68,582 ,మీనాక్షి షెల్టర్ తరపున శ్రీ ఇమాం బక్షి రూ. 3,02,003 చెక్కుల రూపంలో ఆస్తి పన్ను మున్సిపాలిటీకి చెల్లించారు. ఆస్తి పన్ను బకాయిలు ఉన్న పరిశ్రమల యజమానులు మరియు గృహ యజమానులు త్వరితంగా పన్ను చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడాలని కమిషనర్ బి. కిషన్ గారు పిలుపునిచ్చారు. రెవెన్యూ ఆఫీసర్ శ్రీ టి. నర్సింహులు మాట్లాడుతూ, పన్ను చెల్లింపులు ఆన్లైన్లో గానీ, చెక్కుల ద్వారా గానీ, డీడీ ద్వారా గానీ, లేదా వార్డ్ ఆఫీసర్ల వద్ద ఉన్న హ్యాండ్ హెల్డ్ మిషన్ల ద్వారా గానీ సులభంగా చెల్లించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీ మల్లికార్జున స్వామి, రెవెన్యూ ఆఫీసర్ టి. నర్సింహులు, ఏఈ శ్రీ కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# జాగృతి నిజామాబాద్ జిల్లా అడ్ హక్ కమిటీ ఏర్పాటు.

- కమిటీని ప్రకటించిన తెలంగాణ జాగృతి
- వ్యవస్థాపకురాలు తెలంగాణ జాగృతి
- వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత.



**నిజామాబాద్ ప్రతినిధి నవంబర్ 13ు సమయం న్యూస్:** తెలంగాణ జాగృతి నిజామాబాద్ జిల్లా అడ్ హక్ కమిటీ జాగృతి అధ్యక్షులు కల్వకుంట్ల కవిత బుధవారం ప్రకటించారు. జాగృతి జిల్లా, నియోజకవర్గ స్థాయిలో ప్రస్తుతం అడ్ హక్ కమిటీలను ప్రకటిస్తున్నామని త్వరలోనే పూర్తిస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా అడ హక్ కమిటీలో సుదం రవిచందర్, అవంతి కుమార్, ఎం ఏ రజాక్, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మీనారాయణ భరద్వాజ్, మహమ్మద్ రహమాన్, విజయలక్ష్మి, పుట్టింటి నవీన్ పటేల్ లు ఉన్నారు. వీరితో పాటు అధికార ప్రతినిధులుగా తెలంగాణ శంకర్, ధ్యావాడే సంజీవ్, శేఖర్ రాజ్, కొర్ర సంతోష్ నాయక్, తిరుపతి రాములను నియమించారు. అదేవిధంగా బోధన్ నియోజకవర్గ అడహక్ కమిటీ లో దొంత ప్రవీణ్ కుమార్, రాఘవేందర్ యాదవ్, వై.సాయిలు. నూర్ ఫతేపూర్, భవానీపేట్ శ్రీనివాస్ ల ను నియమిస్తూ కవిత ప్రకటన విడుదల చేసింది. అదేవిధంగా నిజామాబాద్ అర్బన్ కమిటీలో కరిపె రాజు, మహమ్మద్ రెహన్ అహ్మద్, ఇరుమల శంకర్, పంచ రెడ్డి మురళి, యె%శీ%డల ప్రసాద్, అంబాటి శ్రీనివాస్ గౌడ్, సాయి కృష్ణ నేత, షానావాజ్ ఖాన్ ల ను నియమించారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం కమిటీలోకమిటీలో బానోత్ నరేష్ నాయక్, బానోత్ ప్రేమ్ దాస్ లను నియమించారు. ఆర్మూర్ నియోజకవర్గ అడ్ హ క్ కమిటీ లో ఏలేటి నవీన్ రెడ్డి, మనోజ్ రావు, మహమ్మద్ అజామ్ లను నియమించారు. బాల్కొండ నియోజకవర్గానికి సుంకేట మహేందర్ రెడ్డి, కార్న ల ధీరజ్ లను నియమిస్తూ కవిత ప్రకటన విడుదల చేశారు.

# మధుమేహ నియంత్రణ తోనే శారీరిక మానసిక ఆరోగ్యం పదిలం

**( నవంబర్ 14 : ప్రపంచ మధుమేహ దినోత్సవ సందర్భంగా..... డాక్టర్ ప్రదీప్ కుమార్ వెలుగు కథనం.మధు-ుమేహ వ్యాధిమనదేశంలోఅధిక ప్రాబల్యం వహిస్తోంది . మన భారత దేశం మధుమేహ వ్యాధికి ఒక హబ్ గా నిలుస్తోంది. ప్రపంచవ్యాప్తంగా పరిశీలిస్తే మధుమేహ వ్యాధిగ్రస్తులు మన దేశంలోనే 17 శాతంగా ఉన్నారు. 2019 లోమధుమేహం మన దేశంలో 7.7 కోట్ల మందిని ప్రభావితం చేసింది. ఒక అధ్యాయానం ప్రకారం 2045 నాటికి ఈ సంఖ్య 13.4కోట్ల కుపెరుగుతుందని ఓ అంచనా. ప్రపంచ ఆరోగ్య సంస్థ ( డబ్ల్యుహెచ్ ఓ ), నాన్ ఐ కమ్యూని కేబుల్ డిసీజెస్ ( ఎన్ సి డి ల ) నివేదికల ప్రకారం2019 లోప్రపంచవ్యాప్తంగా మరణాలకు సంబంధించినటాప్ 10 కారణాల లోమేహం ( డయాబెటిస్ మెల్లి టస్ ) 9వ కారణంగా నిలిచింది. ఇదిలా ఉండగా నవంబర్ 14వ తేదీన ప్రపంచ మధుమేహం దినోత్సవ వేళ మధుమేహ రోగులకు , రోగులు కాని వారికి ...ఒక అవగాహన నిమిత్తం డాక్టర్ ప్రదీప్ కుమార్ వెలుగు ( ఎంబిబిఎస్ ,ఎండి ,డి ఎం . ఎండోక్రైనాలజీ )**

**అందించిన ప్రత్యేక కథనం. ఆయన మాటల్లోనే..**

**డాక్టర్ప్రదీప్ కుమార్ వెలుగు (ఎంబిబిఎస్ , ఎండి,డిఎం . ఎండోక్రైనాలజీ )**



**ఖమ్మం , నవంబర్ 13 :(సమయం న్యూస్ ) :** నేను ఒకఎండోక్రైనాలజిస్ట్ గా మధుమేహం గురించి పరిశోధన చేసి , రోగులకు చికిత్స అందించడం.. నా వృత్తి , మధ-ుమేహాన్ని నియంత్రించుకోవడం ద్వారా మన శారీరిక , మానసిక ఆరోగ్యాన్ని ఎలా పెరుగుపరుచుకోవాలో తెలుసుకుందాం.

## మధుమేహం అంటే ఏమిటి ?

మన శరీరంలో ఇన్సులిన్ అనే హార్మోన్ రక్తంలోని గ్లూకోజ్ ( షుగర్ ) ను కణాలకు చేర్చడంలో సహాయపడుతుంది. ఈ ఇన్సులిన్అనే హార్మోన్ సరిగ్గా పని చేయకపోవడం వల్ల గాని లేదా దాని ఉత్పత్తి తగ్గడం వల్ల గాని రక్తంలోని గ్లోకోజ్ స్థాయి పెరుగుతుంది. ఈ స్థితిని మధుమే హం(డయాబెటిస్) అంటారు. ఇది ప్రధానంగా నాలుగు రకాలు. టైప్ బి1 డయా బెటిస్ ( ఇన్సులిన్ హార్మోన్ లోపం వల్ల కలిగే రకం ) .టైప్ బి 2డయాబెటిస్ ( ఇన్సులిన్ హార్మోన్ సరిగ్గా పని చేయకపోవడం వల్ల కలిగే రకం ).టైప్ బి 3 డయాబెటిస్ ( క్లోమ గ్రంధి బిపాంక్రియాస్ పాడవటం వల్ల కలిగే రకం ). టైప్ బి 4 డయాబెటిస్ (గర్భిణీలలో వచ్చే మధుమేహం ). టైప్బి 2 మధుమేహం 90 శాతం మంది వ్యాధిగ్రస్తులలో ఉంటుంది. టైప్బి 2 మధుమేహం ప్రధాన కారణాలు ఏమిటి ? అధిక బరువు , ఊబకాయం , అధిక కేలరీల ఆహారం , వ్యాయామం లేకపోవడం , ఒత్తిడి , జన్యుపరమైన రిస్క్ .

## మధుమేహ లక్షణాలు ఎలా గుర్తించాలి ?

తరచుగా మూత్రం రావడం , తరచుగా దాహం , బరువు తగ్గటం, అలసట , తల తిరగటం , అరికాళ్ళలో మంటలు .... ఇలాంటి లక్షణాలు ఉన్నవాళ్లు తప్పనిసరిగా రక్తంలో గ్లూకోజ్ స్థాయిని చూసుకోవాలి. రక్తంలో గ్లూకోజ్ స్థాయి పరిగడుపున 126 లేదా దానిపై పడిన , తిన్న తర్వాత గ్లూకోస్థాయి 200 లేదా దాని పైబడిన , హెచ్ బీ ఏ 1 సి పరీక్షల్లో 6.5 లేదా దానికంటే ఎక్కువ ఉన్నట్లయితే మధుమేహం ఉన్నట్లు నిర్ధారించుకోవచ్చు.

## మధుమేహంవల్ల కలిగే అనార్థాలు ఏమిటి ?

రక్తంలో గ్లూకోజ్ స్థాయి ఎక్కువ ఉండటం వల్ల నరాలకు సంబంధించిన వ్యాధులు , కిడ్నీ సమస్యలు , కంటి సమస్యలు , రోగ నిరోధక శక్తి తగ్గటం , గుండె జబ్బులు , పక్షవాతం , అధిక రక్తపోటు , కాళ్లకు పుండ్లు వంటివి రావచ్చు.

## మధుమేహం నుండి కలిగే అనర్థాల నివారణ నియంత్రణ మార్గాలు ఏమిటి ?

(1)ఆహారం: తక్కువ చక్కెర , ఎక్కువ ఫైబర్ ఉండే పదార్థాలు తీసుకోవాలి. (ఉదాహరణకు బ్రౌన్ రైస్ , రాగులు, జొన్నలు ,కొర్రలు, ఓట్స్ ,కూరగాయల సలాడ్ ). తీపి పదార్థాలు , కూల్ డ్రింక్స్ , పళ్ళ రసాలు తీసుకోవద్దు. కొవ్వు ఎక్కువగా ఉండే పదార్థాలు కూడా తీసుకోవద్దు.

(2) వ్యాయామం : రోజుకు కనీసం 30 నిమిషాల నుండి 60 నిమిషాల వరకు నడక లేదా వ్యాయామం చేస్తూ బరువు నియంత్రణలో ఉంచుకోవాలి.

(3) తగిన చికిత్స బి రెగ్యులర్ చెకప్ .

( 4 ) ట్రీట్మెంట్ లక్ష్యాలు : గ్లూకోజ్ తినక ముందు 80 నుండి 130 లోపు, గ్లూకోజ్ భోజనం తర్వాత180 కంటే తక్కువఉండాలి .రక్త పోటు ( బిపి ) 80 నుండి 130దాటకుండా ఉండాలి. చెడు కొలెస్ట్రాల్ 100కంటే తక్కువ ఉండాలి.( 5 ) మానసిక ఆరోగ్యం : మెడిటేషన్ ( ధ్యానం ) , కుటుంబ మద్దతు .( 6) మద్యం , ధూమాపానం మానివేయడం.

## మధుమేహం నివారణకు సమాజ బాధ్యతలు ఏమిటి?

కుటుంబాల్లో 30 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ మధుమేహ పరీక్షలు చేయించుకోవాలి. మధుమేహ అవగాహన కోసం ఆరోగ్య శిక్షణ కార్యక్రమాలలో పాల్గొనడం. ఆరోగ్యకరమైన జీవనశైలి. పిల్లల లోను వ్యాయామం అలవాటు చేయాలి. మధుమేహం పూర్తిగా నయం కాకపోయినా పూర్తిగా నియంత్రించగల వ్యాధి. ఆరోగ్యకరమైన జీవనశైలి , తగిన చికిత్స, రెగ్యులర్ చెకప్ఈ మూడు మన ఆయుధాలు. ఈ ఆయుధాలతో అందరూ నియంత్రించుకోవాలి అని కోరుకుంటున్నాను.

# తాగునీటి పంపిణీలో ఇబ్బందులు తలెత్తితే ఉద్యమాలకు సిద్ధం

- రిజర్వాయర్లలో సరిపడా నీటి నిల్వలో ఉన్న పంపిణీలో జాతీయ ఎందుకు . అధికారులపై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం
- ప్రజలత హారతి తీసిన తర్వాతే పరిశ్రమలకు నీటి సరఫరా
- మూడు నెలలకు ఒకసారి కూడా మంచినీరు రావడం లేదు
- అధికారుల తీరు మార్చుకోకపోతే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదు
- గ్రామీణ నీటిపారుదల అధికారుల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే
- పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి హెచ్చరిక



**పటాన్ చెరు, నవంబర్ 13(సమయం న్యూస్):** మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి ప్రతిరోజూ స్వచ్ఛమైన తాగునీరు అందించాల్సిన గ్రామీణ నీటిపారుదల శాఖ అధికారులు తమ బాధ్యతలను నిర్వర్తించడంలో ఘోరంగా విఫలమయ్యారని పటాన్ చేరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. రిజర్వాయర్లలో సరిపడా నీటి నిల్వలు ఉన్నప్పటికీ పంపిణీలో జాప్యం ఎందుకని ఆయన అధికారులను ప్రశ్నించారు. ప్రజల దాహార్తి తీర్చిన తరువాతే పరిశ్రమలకు నీటిని సరఫరా చేయాలని హెచ్చరించారు. గురువారం సాయంత్రం పటాన్ చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మిషన్ భగీరథ మరియు గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇస్నాపూర్, ఇంద్రేశం, అమీన్పూర్, తెల్లాపూర్, పాశమైలారం పరిధిలోని పలు గ్రామాలకు మూడు నెలలకు ఒకసారి కూడా మంచినీరు సరఫరాలో ఇబ్బంది అవుతోందని మండిపడ్డారు. గతంలో కూడా ఇలాంటి సమస్యలపై సమీక్షలు నిర్వహించినా పరిస్థితిలో మార్పు రాకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. సింగూరు, కాలేశ్వరం రిజర్వాయర్లలో తగినంత నీటి నిల్వలు ఉన్నప్పటికీ ప్రజలకు సరఫరాలో జాప్యం జరుగుతుందనే విషయంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పాశమైలారం పారిశ్రామిక వాడకు నిరాటంకంగా నీరు సరఫరా జరుగుతుండగా ప్రజల ఇళ్లకు మాత్రం నిర్లక్ష్యం ఎందుకు అని ప్రశ్నించారు. ప్రజల అవసరాలకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, పరిశ్రమలకు తాగునీరు తరువాత మాత్రమే ఇవ్వాలని స్పష్టం చేశారు. మంచినీటి సరఫరా లోపాలపై రోజూ వందలాది ఫిర్యాదులు వస్తున్నాయని, అధికారులు తక్షణ చర్యలు తీసుకోకపోతే ప్రజా ఆగ్రహం తప్పదని హెచ్చరించారు. ఖాళీ బిందెలతో రహదారులపై నిరసనలు చెలరేగే పరిస్థితులు రాకుండా తక్షణమే చర్యలు చేపట్టాలని సూచించారు. నిధుల సమస్యలు తలెత్తితే తనను నేరుగా సంప్రదించవచ్చని, అవసరమైతే ప్రభుత్వంతో పాటు సిఎస్ఆర్ నిధులు సమీకరించేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. వచ్చే వారం రోజుల్లో పూర్తిస్థాయి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి ప్రతి గ్రామానికి నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం నీటిని సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఎస్ఈ రఘువీర్, ఈఈ విజయలక్ష్మి, డీఈలు హరీష్, శ్రీనివాస్, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# నేటినుంచి సౌతాఫ్రికాతో తొలిటెస్ట్


## జట్టులోకి తిరిగి వచ్చిన పంత్



న్యూఢిల్లీ : దాదాపు నాలుగు నెలల విరామం అనంతరం టీమ్ఇండియా వికెట్ కీపర్, బ్యాటర్ రిషబ్ పంత్ తిరిగి అంతర్జాతీయ క్రికెట్‌లోకి పునరాగమనం చేస్తున్నాడు. ఇంగ్లాండ్ సిరీస్‌లో భాగంగా మాంచెస్టర్ వేదికగా జరిగిన నాలుగో టెస్టులో పంత్ కాలికి గాయమైన విషయం తెలిసిందే. ఎముక విరగడంతో అతడు క్రికెట్‌కు దూరమయ్యాడు. ఇటీవలే పంత్ బెంగళూరు వేదికగా సౌతాఫ్రికా ఏ జట్టుతో భారత్ ఏ జట్టు తలపడిన మ్యాచ్ ద్వారా తిరిగి మైదానంలోకి అడుగుపెట్టాడు. అలాగే శుక్రవారం నుంచి దక్షిణాఫ్రికాతో జరగనున్న మొదటి టెస్ట్ మ్యాచ్‌లో ఆడనున్నాడు. ఈ నేపథ్యంలో గాయం తర్వాత తిరిగి మైదానంలోకి రావడం అనుకున్నంత తేలిక కాదని రిషబ్ పంత్ అన్నాడు. ఆ వీడియోను బీసీసీఐ పోస్ట్ చేసింది. 'గాయం తర్వాత పునరాగమనం చేయడం అంత తేలిక కాదు. కానీ దేవుడు చాలా దయగలవాడు. ఆయన చాలాసార్లు నన్ను ఆశీర్వదించాడు. అలాగే ఈసారి కూడా దేవుడు నన్ను కరుణించాడు. తిరిగి రావడం నాకు చాలా ఆనందంగా ఉంది. గాయం నుంచి కోలుకొనే సమయంలో నా తల్లిదండ్రులు, కుటుంబం, అందరూ నాకు మద్దతుగా నిలిచారు' అని పంత్ అన్నాడు. 'నేను నా నియంత్రణలో ఉన్న విషయాల మీదే దృష్టిపెట్టగలను. అదృష్టం అనేది మన చేతుల్లో ఉండదు. కాబట్టి నేను దాని గురించి ఆలోచించకుండా ఉండేందుకు ప్రయత్నిస్తాను. మనకు నచ్చే పనులనే చేస్తూ ఉండాలి. ఏ పని చేసినా ఆస్వాదిస్తూ చేయాలి. దానికోసం 100 శాతం ఎఫర్ట్స్ పెట్టాలి' అని రిషబ్ పంత్ పేర్కొన్నాడు.

## కోల్‌కతా వేదికగా దక్షిణాఫ్రికాతో తొలి టెస్ట్

### సత్తా చాటుతామన్న స్పిన్నర్ కేశవమహరాజ్




**న్యూఢిల్లీ:** ప్రస్తుతం దక్షిణాఫ్రికా జట్టు భారత్‌లో పర్యటిస్తోంది. ఇందులోభాగంగా రెండు టెస్టులు, మూడు వన్డేలు, అయిదు టీ20లు ఆడనుంది. కోల్‌కతా వేదికగా భారత్, దక్షిణాఫ్రికాల మధ్య తొలి టెస్ట్ నవంబర్ 14న, గువాహటి వేదికగా రెండో టెస్ట్ నవంబర్ 22న ప్రారంభం కానున్నాయి. దక్షిణాఫ్రికా గత 15 సంవత్సరాలుగా భారత గడ్డపై టెస్ట్ మ్యాచ్ గెలవలేదు. ఇటీవల ఆ జట్టు పాకిస్థాన్‌లో పర్యటించింది. టెస్ట్ సిరీస్‌ను 1-1తో డ్రా చేసుకుంది. ఈనేపథ్యంలో భారత్‌లో ఎలాగైనా సత్తా చాటాలని సౌతాఫ్రికా ఉవ్విళ్లూరుతోందని, ఆ జట్టు కీలక స్పిన్నర్ కేశవ్ మహరాజ్ అంటున్నాడు. 'భారత్‌లో భారత్‌ను ఓడించాలని మేమంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం. మాకు తెలుసు.. ఈ టూర్ చాలా కఠినమైనదని. భారత్‌లో ఆడటం మాకు పెద్ద పరీక్షే. అయినా మమ్మల్ని మేం నిరూపించుకోవడానికి ఇదో అద్భుత అవకాశం. పాకిస్థాన్‌లో ఉన్నట్లుగా ఇక్కడ పూర్తి స్పిన్ ఫ్రెండ్లీ పిచ్ ఉంటుందని నేను అనుకోవడం లేదు. భారత్‌లో మంచి పిచ్‌లుంటాయి. ఆట సాగుతున్నకొద్దీ వాటి స్వభావాలు మారుతుండొచ్చు' అని కేశవ్ మహరాజ్ అన్నాడు. 'వెస్టిండీస్ సిరీస్‌లో కూడా మంచి పిచ్‌ల మీదే మ్యాచ్‌లు జరిగాయి. ఆట నాలుగు నుంచి అయిదు రోజుల వరకు సాగింది. అలాగే టీమ్ఇండియా అద్భుతమైన జట్టు. వారు క్రికెట్‌లో ఎంతో దూరం ప్రయాణించారు. వెస్టిండీస్ సిరీస్‌ను చూసి.. ఇప్పుడు కూడా మంచి పిచ్‌లే ఉంటాయనుకుంటున్నా' అని అతడు ఆశాభావం వ్యక్తంచేశాడు. 'అలాగే మేం పాకిస్థాన్‌తో జరిగిన రెండో టెస్ట్ స్ఫూర్తితో భారత్‌లో అడుగుపెట్టాం. టాస్‌తో సంబంధం లేకుండా మేం విజయం కోసం పోరాడాం. గత డబ్ల్యూటీసీ సైకిల్‌లో ఎలాంటి పోరాటపటిమ కనబరిచామో.. ఇప్పుడు కూడా అదే తోవలో ముందుకుసాగుతున్నాం' అని కేశవ్ మహరాజ్ పేర్కొన్నాడు.

## ఐపీఎల్ వేలంపై ఉత్కంఠకు తెర

### అబుదాబి వేదికగా డిసెంబర్ 16న వేలం




ఇండియన్ ప్రీమియర్ లీగ్ వేలంపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. రిటెన్షన్ గడువుకు ముందే వేలం తేదీ, వేదికలు ఖరారయ్యాయి. ఊహించినట్టుగానే ఈసారి కూడా గల్ఫ్ దేశంలోనే యాక్షన్‌కు ఐపీఎల్ పాలక మండలి ఆమోదం తెలిపింది. గత రెండు సీజన్లకు విదేశాల్లోనే వేలం పాట నిర్వహించారు. ఈసారి కూడా అదే ఆనవాయితీని కొనసాగించింది ఐపీఎల్ కార్యవర్గం. ఫ్రాంచైజీ యజమానులు సైతం ఓకే అనడంతో అబుదాబీలో డిసెంబర్ 16వ తేదిన క్రికెటర్లపై నోట్ల వర్షం కురువనుంది. పదిహేడో సీజన్ వేలం దుబాయ్‌లో, 18వ సీజన్ మెగా వేలం సౌదీ అరేబియాలోని జెడ్డా నగరంలో జరిగాయి. 19వ సీజన్ మినీ వేలం అబుధాబీలో నిర్వహిస్తారనే వార్తలు వినిపించాయి. ఇదే వేదికను ఖరారు చేసిన విషయాన్నిముందుగానే ఫ్రాంచైజీ యజమానులకు నిర్వాహకులు చెప్పారు. అయితే.. ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్ లేదా బీసీసీఐ అధికారికంగా ప్రకటన చేయడమే తరువాయి అనుకుంటుండా.. డేట్, వెన్యూ ఫిక్స్ అనే వార్త వచ్చేసింది. నవంబర్ 15 సాయంత్ర వరకూ రిటెన్షన్ జాబితాను ఫ్రాంచైజీలు ప్రకటించాల్సి ఉంది. ఐపీఎల్ వేలం తేదీ రావడంతో రికార్డు ధర పలికేదుఎవరు? ఏ జట్టు ఎవరిని కొటుంది? ఎవరిని వదిలేస్తుంది? అనే చర్చలు జోరందుకోనున్నాయి. ప్రతిభావంతులపై కోట్లు కుమ్మరించేందుకు ఫ్రాంచైజీలు కసరత్తు షురూ చేయనున్నాయి. గత సీజన్‌లో రిషభ్ పంత్ రూ.27 కోట్లతో అత్యధిక ధర పలుకగా.. శ్రేయాస్ అయ్యర్ రూ.26.75 కోట్లతో రెండో స్థానంలో నిలిచాడు. పంత్‌ను లక్నో సూపర్ జెయింట్స్, అయ్యర్‌ను పంజాబ్ కింగ్స్ కొనగా.. వెంకటేశ్ అయ్యర్‌ను రూ.23.75 కోట్లకు కోల్‌కతా నైట్ రైడర్స్ అట్టిపెట్టుకుంది. ఈసారి వెంకటేశ్‌ను కోల్‌కతా వదులుకోవడం ఖాయమని తెలుస్తోంది. అలానే.. పలువురు స్టార్ ఆటగాళ్లు కూడా వేలంలోకి వచ్చే అవకాశముంది.

## కేకేఆర్ అసిస్టెంట్ కోచ్‌గా షేన్ వాట్సన్

### జట్టుతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడి




**కోల్‌కతా:** ఐపీఎల్ 2026 మినీ వేలానికి ముందు కోల్‌కతా నైట్‌రైడర్స్ కీలక నిర్ణయం తీసుకుంది. ఆస్ట్రేలియా మాజీ ఆటగాడు షేన్ వాట్సన్‌ను కేకేఆర్ జట్టులోకి తీసుకుంది. మాజీ ఆల్‌రౌండర్ కేకేఆర్ జట్టుకు అసిస్టెంట్ కోచ్‌గా వ్యవహరిస్తాడని గురువారం వెల్లడించింది. ఆస్ట్రేలియా తరపున 59 టెస్టులు, 190 వన్డేలు, 58 టీ20 ఇంటర్నేషనల్ మ్యాచులు ఆడిన వాట్సన్.. ఇంటర్నేషనల్ కెరీర్‌లో 10వేలకుపైగా పరుగులు చేశాడు. మూడు ఫార్మాట్లలో కలిపి 280 కంటే ఎక్కువ వికెట్ల పడగొట్టాడు. వాట్సన్ 2007, 2015లో ప్రపంచకప్ గెలిచి ఆస్ట్రేలియా జట్టులో కీలకపాత్ర పోషించాడు. 2008 నుంచి 2020 వరకు ఐపీఎల్‌లో పలు జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. ఐపీఎల్‌లో 145 మ్యాచ్‌లు ఆడాడు. రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్ తరఫున బరిలోకి దిగాడు. క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాక వాట్సన్ ప్రపంచవ్యాప్తంగా టీ20 లీగ్‌లో కోచ్, మెటర్ పాత్రలు పోషించాడు. కేకేఆర్ అసిస్టెంట్ కోచ్‌గా అవతారమెత్తిన వాట్సన్.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేకేఆర్ కోచింగ్ గ్రూప్, ప్లేయర్స్‌తో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపాడు. కోల్‌కతాకు మరో టైటిల్‌ను తీసుకువచ్చేందుకు తాను ఎదురుచూస్తున్నానని చెప్పాడు. కేకేఆర్ సీఈవో వెంకీ మైసూర్ మాట్లాడుతూ వాట్సన్‌ను కేకేఆర్ ఫ్యామిలీలోకి స్వాగతించడానికి సంతోషిస్తున్నామన్నారు. ఆటగాడిగా, కోచ్‌గా అతనికున్న అనుభవం జట్టుకు ఎంతో దోహదపడుతుందని చెప్పాడు. అభిషేక్ నాయర్‌ను కేకేఆర్ ఇటీవల హెడ్‌కోచ్‌గా నియమించింది. ముంబయి మాజీ ఆల్ రౌండర్ అయిన నాయర్‌కు కేకేఆర్‌తో చాలా రోజులుగా అనుబంధం ఉన్నది. అయితే, ఐపీఎల్ 2025లో జట్టు ప్రదర్శన పేలవంగా ఉండగా.. కేకేఆర్ జట్టును బలోపేతం చేయాలని భావిస్తుంది. కేకేఆర్ గత సీజన్‌లో ఆడిన 14 లీగ్ మ్యాచుల్లో కేవలం ఐదింట్లో గెలిచింది. ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించలేకపోయింది.

## టెస్ట్ ఫార్మాట్ అంటేనూ ఇష్టం

### మహిళా క్రికెట్ కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్



**చెన్నై:** తొలిసారిగా.. మహిళల వన్డే ప్రపంచకప్‌ను టీమ్ఇండియా ఇటీవలే సొంతం చేసుకున్నది. విశ్వవిజేతగా నిలిచిన భారత జట్టుకు హర్మన్ ప్రీత్ కౌర్ సారథ్యం వహించింది. ఈ నేపథ్యంలో హర్మన్‌ప్రీత్ కౌర్‌ను చెన్నైలోని ఓ స్కూలు యాజమాన్యం సత్కరించింది. ఈ సందర్భంగా ఆ పాఠశాల విద్యార్థులు ఆమెతో కాసేపు ముచ్చటించారు. ఈ క్రమంలో వారు ఆమెను 'విరాట్ కోహ్లీ .. ఎంఎస్ ధోని .. వీరిలో మీ ఫేవరెట్ ఎవరు?' అని ప్రశ్నించారు. దానికి ఆమె 'ఎంఎస్ ధోని నా ఫేవరెట్ క్రికెటర్' అని బదులిచ్చింది. అలాగే తనకు టీమ్ఇండియా మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ స్ఫూర్తిదాయకమని వెల్లడించింది. 'ఏ ఫార్మాట్ క్రికెట్ అంటే ఇష్టం?' అని విద్యార్థులు మరో ప్రశ్న సంధించారు. 'నాకు టెస్ట్ ఫార్మాట్ అంటే ఇష్టం' అని హర్మన్ సమాధానమిచ్చింది. అనంతరం ఆమె మాట్లాడుతూ.. జీవితంలో ఎదగడానికి, బాలికలు కష్టపడాలని సూచించింది. ఉమెన్స్ క్రికెట్ పురోగతిపై ఆమె ఆనందం వ్యక్తంచేశారు. 'ప్రస్తుతం ప్రజలు క్రికెట్ గురించే మాట్లాడుతున్నారు. వారు మహిళల క్రికెట్, పురుషుల క్రికెట్ అంటూ.. లింగభేదం చూపించడం లేదు. ఇది ఎంతో ఆనందదాయకమైన పరిణామం. అలాగే క్రికెట్ చూస్తున్నవారి సంఖ్య కూడా పెరుగుతోంది. స్టేడియాలు కూడా జనాలతో నిండిపోతున్నాయి. ఇది గర్వించదగ్గ విషయం' అని హర్మన్ ప్రీత్‌కౌర్ ఆనందం వ్యక్తంచేశారు. మహిళల వన్డే వరల్డ్‌కప్ ఫైనల్‌లో దక్షిణాఫ్రికాపై టీమ్ఇండియా 52 పరుగులతో గెలిచిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌లో షెఫాలీవర్మ అటు బ్యాట్‌తోనూ, ఇటు బాల్‌తోనూ రాణించింది. బ్యాటింగ్‌లో 78 బంతుల్లో 87 పరుగులు చేసిన ఆమె, బౌలింగ్‌లో కీలకమైన సమయంలో 2 వికెట్లు తీసి టీమ్ఇండియా విజయంలో కీలకపాత్ర పోషించింది. అనూహ్యంగా షెఫాలీ వర్మను బౌలింగ్‌కు దింపిన హర్మన్ ప్రీత్ కౌర్.. కెప్టెన్సీలో తన అభిమాన క్రికెటర్ ఎంఎస్ ధోని బాటలోనే నడిచి ప్రత్యర్థులను విస్మయానికి గురి చేసింది. ఈ టోర్నీలో హర్మన్ అటు బ్యాటర్‌గానూ, ఇటు కెప్టెన్‌గానూ రాణించింది.


## సౌతాఫ్రికాతో అనధికార వన్డే

### భారత్ ముందు 286 పరుగుల లక్ష్యం

దక్షిణాఫ్రికా ఏ జట్టుతో రాజ్‌కోట్ వేదికగా జరుగుతున్న మొదటి అనధికార వన్డేలో భారత్ ఇన్నింగ్స్ కొనసాగుతోంది. 286 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన భారత్-ఏ 10 ఓవర్లు ముగిసే సరికి ఒక వికెట్ కోల్పోయి.. 64 పరుగులు చేసింది. ఫోర్టన్ బౌలింగ్‌లో షాట్‌కు ప్రయత్నించి అభిషేక్ శర్మ (33; 32 బంతుల్లో పెవిలియన్‌కు చేరాడు. రుతురాజ్ గైక్వాడ్ (31), రియాన్ పరాగ్ (0) ఇన్నింగ్స్ నిర్మిస్తున్నారు. భారత్-ఏ జట్టుతో రాజ్‌కోట్ వేదికగా జరుగుతున్న అనధికార వన్డేలో దక్షిణాఫ్రికా-ఏ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 285 పరుగులు చేసింది. డెలానో (90; 105 బంతుల్లో డియాన్ ఫారెస్టర్ (77; 83 బంతుల్లో ఫోర్టన్ (59; 56 బంతుల్లో అర్ధశతకాలు సాధించారు. మ్యాచ్ ప్రారంభంలో టాప్ ఆర్డర్‌ను భారత్ బౌలర్లు కుప్పకూల్చారు. కేవలం 11.2 ఓవర్లలోనే 5 వికెట్లు పడగొట్టారు. అప్పటికి దక్షిణాఫ్రికా స్కోరు 53 పరుగులు మాత్రమే. అయితే దయాన్, డెలానో, బ్జోర్న్ అద్భుత ఇన్నింగ్స్ ఆడారు. దీంతో ఆ జట్టు మంచి స్కోరే చేసింది. భారత్ బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా చెరో 2 వికెట్లు పడగొట్టగా.. ప్రసిద్ధ్ కృష్ణ, నిషాంత్, రియాన్ పరాగ్, నీతశ్ రెడ్డి తలో వికెట్ తీశారు.

## చెలరేగిపోతున్న లక్ష్యసేన్

### సింగపూర్ షట్లర్ జియా హెంగ్ జాసన్‌ను చిత్తు




టోక్యో : ఈ సీజన్‌లో చెలరేగిపోతున్న లక్ష్యసేన్ జపాన్‌లో తనఫామ్ చూపిస్తున్నాడు. కుమమెటో మాస్టర్స్ లో క్వార్టర్స్ ÷నైల్‌కు దూసుకెళ్లాడు. గురువారం జరిగిన ప్రీ క్వార్టర్స్‌లో అతడు సింగపూర్ షట్లర్ జియా హెంగ్ జాసన్‌ను చిత్తు చేశాడు. మరో భారత ఆటగాడు హెచ్ఎస్ ప్రణయ్ కథ రెండో రౌండ్‌లోనే ముగిసింది. వరుస సెట్లలో విఫలమైన అతడు చేతిలో కంగుతిన్నాడు. క్వార్టర్స్‌లో అడుగుపెట్టడం ద్వారా పురుషుల సింగిల్స్‌లో భారత పతకం ఆశలను లక్ష్యసేన్ సజీవంగా ఉంచాడు. ఏడోసీడ్ అయిన లక్ష్యసేన్ కుమమెటో మాస్టర్స్‌లో తన తడాఖా చూపించాడు. తొలి రౌండ్ నుంచి దుమ్మురేపుతున్న భారత షట్లర్ ప్రీ క్వార్టర్స్‌లో జియా హెంగ్ జాసన్( సింగపూర్)ను మట్టికరిపించాడు. 39 నిమిషాల పాటు సాగిన పోరులో ప్రత్యర్థికి ఏమాత్రం అవకాశం ఇవ్వలేదు సేన్. తొలి సెట్‌ను 21-13తో అలవోకగా గెలుచుకున్న అతడు.. రెండో సెట్‌ను సైతం 21-11తో సొంతం చేసుకున్నాడు. సెమీస్ బెర్తు కోసం 2021 వరల్డ్ ఛాంపియన్ లేహ్ కీన్ యెవ్‌తో లక్ష్యసేన్ తలపడనున్నాడు.



# ఆహ్వానితులకు మాత్రమే ప్రవేశం

## దర్శకుడు రాజమౌళి వీడియో ప్రకటన

ప్రిన్స్ మహేశ్ బాబు, దర్శక ధీరుడు రాజమౌళి కాంబినేషన్ లో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న ఎసెస్ఎంబి సినిమాకు సంబంధించిన ఈవెంట్ ఉంటుందా ఉండదా? అనే చర్చ రెండు రోజులుగా జరుగుతోంది. వరల్డ్ వైడ్ ఆడియెన్స్ ను దృష్టిలో పెట్టుకుని జియో హాట్ స్టార్ తో ఈ ఈవెంట్ ను రాజమౌళి బృందం ఎ÷–లాన్ చేసింది. నవంబర్ 15వ తేదీకి ఈ మూవీపై హైప్ పెంచుతూ ఒక్కో పాత్రను పరిచయం చేస్తూ వస్తోంది. ఇప్పటికే శ్రుతీహాసన్ పాడిన పాటను రివీల్ చేసిన టీమ్, తాజాగా ప్రియాంక చోప్రా లుక్ ను సైతం విడుదల చేసింది. ఇదిలా ఉంటే... ఢిల్లీలో జరిగిన బాంబ్ బ్లాస్ నేపథ్యంలో గ్లోబ్ ట్రాటర్ ఈవెంట్ ఉండకపోవచ్చుననే ప్రచారం రెండు రోజులుగా జరుగుతోంది. దీనికి రాజమౌళి తెర దించారు. ఖచ్చితంగా ఈ వేడుక ఉంటుందని హామీ ఇచ్చారు. కాకపోతే... ఇది పబ్లిక్ ఫంక్షన్ కాదని, కేవలం ఆహ్వానితులకు మాత్రమే అక్కడ ప్రవేశం ఉంటుందని, రామోజీ ఫిల్మ్ సిటీకి ఎవరు ఏ మార్గం గుండా రావాల్సి ఉంటుందనే విషయంలో రాజమౌళి ఓ వీడియో ద్వారా వివరించారు. పోలీసు శాఖ విధించిన ఆకాంక్షలను దృష్టిలో పెట్టుకుని తాము కూడా చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు రాజమౌళి తెలిపారు. 18 సంవత్సరాల లోపు పిల్లలకు, పెద్ద వారికి ఈ ఈవెంట్ లో పాల్గొనే అవకాశం లేదని స్పష్టం చేశారు. వారంతా జియో హాట్ స్టార్ లో చూసి ఆనందించవచ్చని చెప్పారు. రామోజీ ఫిల్మ్ సిటీ మెయిన్ గెట్ ను నవంబర్ 15వ తేదీ మూసి వేస్తున్నారని, దానికి ముందు, దాని తర్వాత ఉన్న మార్గాల ద్వారా ఈవెంట్ కు ఆహ్వానితులు రావాల్సి ఉంటుందని, వీలైనంత ముందుగా వస్తే మంచిదని సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే వారు క్రమశిక్షణతో మెలగకపోతే కార్యక్రమం రద్దు అయ్యే ఛాన్స్ కూడా ఉందని రాజమౌళి పరోక్షంగా హెచ్చరించారు. సో... మహేశ్ బాబు అభిమానులు, సినిమాను ప్రేమించే వారు ఏ రీతిన ఈ కార్యక్రమంలో పాల్గొని, ఏ స్థాయిలో దీనిని విజయవంతం చేస్తారో చూడాలి.



## ఫైట్స్ చేస్తున్న మన శంకర వర ప్రసాద్‌గారు

చిరంజీవి టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం మన శంకర వర ప్రసాద్‌గారు 'పండగకు వస్తున్నారు' అనే ట్యాగ్‌లైన్‌తో వస్తోన్న ఈ మూవీని అనిల్ రావిపూడి డైరెక్ట్ చేస్తున్నాడు. లేడీ సూపర్ స్టార్ నయనతార ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుంది. తాజాగా ఈ మూవీకి సంబంధించిన ఆసక్తిక వార్త ఒకటి బయటకు వచ్చింది. ప్రస్తుతం అనిల్ రావిపూడి టీం చిరంజీవిపై వచ్చే ఫైట్ సీక్వెన్స్‌ను చిత్రీకరిస్తున్నట్టు సమాచారం. ఈ సీక్వెన్స్ ఫిలింనగర్ గోల్ఫ్ కోర్ట్ వల్ల షురూ కాగా.. మరో రెండు రోజుల పాటు షూటింగ్ కొనసాగనుందట. ఈ షెడ్యూల్‌తో చిరంజీవికి సంబంధించిన టాకీ పార్ట్ పూర్తి కానుందని ఇన్‌సైడ్ టాక్. ఇప్పటికే విడుదల చేసిన మీసాల పిల్ల సాంగ్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. ఈ చిత్రాన్ని సాహు గారపాటి, సుస్మిత కొణిదెల-విష్ణు ప్రసాద్ హోం బ్యానర్ గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో ఈ చిత్రానికి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ మూవీని 2026 సంక్రాంతి కానుకగా విడుదల చేయనుండగా.. రిలీజ్ డేట్‌పై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.


## దేశంలో సగం మంది నన్ను చంపాలని చూశారు


### దకేరళ స్టోరీపై ఆదాశర్మ తాజా కామెంట్స్

వైవిధ్యమైన కథలను ఎంచుకుంటూ ప్రేక్షకులను అలరిస్తుంటారు నటి అదా శర్మ. ఆమె ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'ది కేరళ స్టోరీ 2023లో విడుదలైన ఈ సినిమా సినీ, రాజకీయ రంగాల్లో చర్చనీయాంశంగా మారింది. ఆ చిత్రం విడుదలైనప్పుడు దేశంలో సగం మంది తనను చంపాలని చూశారని అదా శర్మ తాజాగా వెల్లడించారు. రిస్క్ ఉన్న పాత్రలు చేసినప్పుడే కెరీర్‌కు మరింత విలువ పెరుగుతుంది. '1920' సినిమాతో నేను ఇండస్ట్రీలోకి అడుగుపెట్టాను. నా తొలి చిత్రమే పెద్ద సాహోసోపేతమని నేను భావిస్తాను. 'ది కేరళ స్టోరీ' విడుదలయ్యే వరకూ నాకు మంచి స్క్రిప్ట్ ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూసేదాన్ని. ఆ చిత్రం తర్వాత నా కెరీర్ మారిపోయింది. దాని తర్వాత 'బస్తర్: ది నక్సల్ స్టోరీ' చేశాను. ఈ రెండు చిత్రాలు విడుదలైనప్పుడు బెదిరింపులు ఎదుర్కొన్నాను. దేశంలో సగం మంది నన్ను చంపాలని కోరుకున్నారు. మిగతా సగం మంది నాపై ప్రశంసలు కురిపించారు. వారంతా నన్ను రక్షించారు' అని అదా తెలిపారు. స్క్రిప్ట్ ఎంపిక గురించి అదా మాట్లాడుతూ సవాలుతో కూడినవి మాత్రమే ఇష్టపడతానన్నారు. 'పాత్రలో భావోద్వేగం లేకపోతే నాకు నచ్చదు. యాక్షన్ సన్నివేశాలు ఉండాలి. నేను చేసే పాత్రలో ఎమోషన్ టచ్ ఉండాలి. అది చూసి నా కుటుంబం ఒకింత ఆందోళన చెందాలి. అవన్నీ లేకపోతే ఇక ఆ పాత్ర చేయడం ఎందుకు అని నాకు అనిపిస్తుందని అదా శర్మ చెప్పారు.









## నాని, రామ్‌చరణ్‌లతో దుల్కర్ పోటీ

### ముగ్గురు సినిమాలు వచ్చే ఏడాదికి విడుదల

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలోని వివిధ భాషల్లో తమకంటూ సెపరేటు ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న స్టార్ యాక్టర్లలో టాప్‌లో ఉంటారు టాలీవుడ్ యాక్టర్లు రాంచరణ్, నాని, మాలీవుడ్ యాక్టర్ దుల్కర్ సల్మాన్. యాక్టింగ్‌కు సంబంధించి ఈ ముగ్గురిలో ఎవరి స్టైల్ వారిదే.. ఈ స్టార్ హీరోల సినిమాలు ఒకేసారి బరిలోకి దిగితే ఎలా ఉంటుంది. అవును ఇప్పుడు ఆ వార్తే ఒకటి ఫిలింనగర్ సర్కిల్ లో రౌండప్ చేస్తోంది. దుల్కర్ సల్మాన్ నటించిన కాంత 14న ప్రేక్షకుల ముందుకు రానుందని తెలిసిందే. దుల్కర్ సల్మాన్ మరోవైపు పవన్ సాదినేని డైరెక్షన్‌లో ఆకాశంలో ఒక తార సినిమాలో నటిస్తున్నాడు. అయితే ఈ సినిమా రాంచరణ్, నాని ప్రాజెక్టులతో కలిసి 2026లో విడుదల కానుందంటూ వార్త మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచేస్తుంది. నాని నటిస్తోన్న చిత్రం ది ప్యారడైజ్. ఈ మూవీ శ్రీరామ నవమి కానుకగా 2026 మార్చి 26న థియేటర్లలోకి రానుంది. రాంచరణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం పెద్ది. ఈ మూవీ 2026 మార్చి 27న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. తాజా టాక్ ప్రకారం దుల్కర్ సల్మాన్ నటిస్తోన్న ఆకాశంలో ఒక తార కూడా ఇదే సీజన్‌లో విడుదలకు రెడీ అవుతుందట. ఒకవేళ ఇదే నిజమైతే రాంచరణ్, నాని నుంచి దుల్కర్ సల్మాన్‌కు గట్టి పోటీ ఉండబోతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆకాశంలో ఒక తార చిత్రంలో సాత్విక వీరవల్లి హీరోయిన్‌గా నటిస్తుండగా.. శృతిహాసన్ కీలక పాత్రలో నటిస్తోంది. లైట్ బాక్స్, స్వప్నా సినిమాస్, వైజయంతీ మూవీస్, గీతా ఆర్ట్స్ లాంటి లీడింగ్ బ్యానర్లపై తెరకెక్కిస్తున్న ఈ సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి.

## దర్శకత్వం చేస్తానంటున్న రానా

నటుడు రానా తన చిరకాల కోరికను తీర్చుకోబోతున్నాడు. చిన్న వయసు నుండే రానా దర్శకత్వం మీద దృష్టి పెట్టాడు. కొన్ని డాక్యుమెంటరీలనూ తీశాడు. దాంతో ఎప్పటికైనా రానా మంచి దర్శకుడు అవుతాడని రామానాయుడు భావించారు. కానీ చిత్రంగా 'లీడర్' మూవీతో రానా హీరో అయిపోయాడు. ఆ తర్వాత నిర్మాతగా మారాడు. తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ తనకు నచ్చిన పనిని చేస్తూ ముందుకు సాగుతున్నాడు. అలానే రానా తమ్ముడు అభిరామ్ 'అహింస' మూవీతో హీరో అయ్యాడు. తాజాగా దుల్కర్ సల్మాన్ తో కలిసి రానా 'కాంత' సినిమాలో నటించాడు. అంతే కాదు దుల్కర్ తో పాటు దీనిని నిర్మించాడు. ఇందులో రానా నటుడిగా కొన్ని సినిమాలను వదులు కున్నాడు కూడా. ఈ నెల 14న 'కాంత' తెలుగు, తమిళ భాషల్లో విడుదల అవుతోంది. ఈ సందర్భంగా రానా దర్శకుడు కావాలనే తన కోరిక గురించి అభిప్రాయాలు పంచుకున్నాడు. వచ్చే నెల 14న తాను దర్శకత్వం వహించే సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలను తెలియచేస్తానని చెప్పాడు. నటుడిగా, నిర్మాతగా, పంపిణీదారుడిగా సినిమా రంగం గురించి పూర్తి అవగాహన ఉన్న రానా మెగాఫోన్ పడితే చిరకాల కోరికను నెరవేర్చుకున్నవాడు అవుతాడు. రానా దర్శకత్వం వహించే సినిమాను ఓన్ బ్యానర్ లో చేస్తాడా? బయటి నిర్మాణ సంస్థలో చేస్తాడా అనేది తెలియాల్సి ఉంది. అలానే తాను డైరెక్ట్ చేసే సినిమాలో రానా నటిస్తాడా? లేకపోతే కేవలం దర్శకత్వానికే పరిమితం అవుతాడా? అన్నది చూడాలి.



Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**